సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+16 వెల: ₹ 5.00

సంపుటి: 12
సంచిక: 140

శనివారం 10-8-2019

'ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి శాశ్వత వనరులతో రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ నిర్మించాలన్నదే నా స్వప్నం'

BIG C THE BIGGEST FREEDOM SALE

బిగ్ సి (South India's Most Trusted Mobile Retail Chain)లో The Biggest Freedom సేల్ సందర్భంగా మొబైల్స్ కొనుగోలుపై 10కోట్ల విలువ గల బహుమతులు మరియు 5% హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిబి క్యాష్ బ్యాక్, 30% పేటియం క్యాష్ బ్యాక్, upto 51% డిస్కౌంట్, 1 Free EMI, upto ₹1100 క్యాష్ బ్యాక్ మరియు సులభ వాయిదాల పద్ధతిలో & 0 Down payment సౌకర్యంతో మొబైల్ కొనుగోలు చేసే అవకాశం కలదు.

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

BIG C

225+ STORES | TS | AP | TN

THE BIGGEST FREEDOM SALE*

SCRATCH & WIN* 10 CRORES WORTH OF GIFTS*

*T&C Apply

1 EMI FREE | FLAT 30% Paytm CASHBACK | 5% CASH BACK HDFC BANK | UP TO 51% DISCOUNT | FLAT 30% | UP TO 51% DISCOUNT | 1 EMI FREE | 5% CASH BACK HDB | 1 EMI FREE | FLAT 30% Paytm CASHBACK | UP TO 51% DISCOUNT | 1 EMI FREE

0% Down Payment Processing Fee No Cost EMI

BAJAJ FINSERV | HDFC BANK | HOME CREDIT | IDFC FIRST Bank | HDB FINANCIAL SERVICES | Pine Labs | TVS CONSUMER LOANS

UPTO 51% DISCOUNT | 1 EMI FREE | 5% CASH BACK HDFC BANK HDB | 3% Paytm CASH BACK

realme X Pop-up Generation
4GB + 128GB ₹17499
8GB + 128GB ₹19999

vivo
V15 Pro 6GB + 128GB 8GB + 128GB
V15 6GB + 64GB 4GB + 64GB
Y17 4GB + 128GB
1 EMI FREE BAJAJ FINSERV
S1 32MP AI Selfie Capture Your Style
7.5% CASH BACK HDFC BANK

Outperform every day
Redmi K20 Pro 6GB + 128GB 8GB + 256GB
Redmi K20 6GB + 64GB 6GB + 128GB
Xiaomi
₹1000 CASH BACK ICICI Bank OR 0% Down Payment

World's 1st Rotating Triple Camera with 48 Megapixels
SAMSUNG Galaxy A80
Own now at ₹3,554/-
₹3,000/- Exchange Bonus OR citi 5% Cashback on Citi Credit Cards

A9 4GB + 128GB
A5S 3GB + 32GB 4GB + 64GB
oppo
0% Down Payment
F11 4GB + 128GB 6GB + 128GB
F11 Pro 6GB + 64GB 6GB + 128GB
₹1100 CASH BACK IDFC FIRST Bank

SAMSUNG Ready, Action!
Galaxy A20 | A30 | A50 | A70
0% Down Payment Processing Fee No Cost EMI

₹5999 57% DISCOUNT micromax Hs2 Infinity
LOWEST 3GB ₹6499 3GB + 32GB NOKIA 3.1
~~₹9999~~ ₹6999 Lenovo K9
LOWEST 2GB ₹5499 2GB + 16GB LAVA Magnum X1 Tab
LOWEST 4GB ₹8999 4GB + 64GB XOLO ZX
JODI OFFER Karbonn K9 Mini 3 MOBILES ~~₹2970~~ ₹1947 Only

Helpline 1800 123 4578 www.bigcmobiles.com
for more offers visit your nearest Big C Store
BIG C

epaper.sakshi.com

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+16 వెల: ₹ 5.00

సంపుటి: 12
సంచిక: 140

శనివారం 10-8-2019

'జల ప్రాజెక్టులపై జనం ఎన్నెన్నో ఆశలు పెట్టుకున్నారు. వాళ్ల నమ్మకం వమ్ము కాకుండా పనిచేయాలి'

ఆర్థిక వ్యవస్థకు బూస్ట్..

సీఐఐ సదస్సులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ -బిజినెస్‌లో

బీసీసీఐ 'ఆటలు' ఇక చెల్లవు!

అధికారికంగా 'నాడా' పరిధిలోకి వచ్చిన భారత క్రికెట్ బోర్డు -స్పోర్ట్స్‌లో

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

జైట్లీకి తీవ్ర అస్వస్థత

- బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ శుక్రవారం తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది తలెత్తడంతో ఉదయం ఆయన ఎయిమ్స్‌లో చేరారు. వెంటనే ఐసీయూలో చేర్చుకున్న వైద్యులు చికిత్స ప్రారంభించారు. - 5లో

ఏ ప్రాణినీ చంపలేను: మోదీ

- 'మ్యాన్ వర్సెస్ వైల్డ్' కార్యక్రమంలో ప్రధాని మోదీ
- మరో టీజర్ విడుదల చేసిన డిస్కవరీ చానల్
- స్వచ్ఛ భారత్‌పై బేర్‌గ్రిల్స్‌తో చర్చ

- వివరాలు 5లో

'మహానటి'.. కీర్తి సురేష్

జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన.. సత్తా చాటిన తెలుగు సినిమా

66వ జాతీయ చలన చిత్ర అవార్డులను శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. తెలుగు సినిమాను భారీ పురస్కారాలు వరించాయి. సావిత్రి జీవితకథ ఆధారంగా తెరకెక్కిన 'మహానటి' సినిమాలో ప్రధాన పాత్ర పోషించిన కీర్తి సురేశ్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. ఉత్తమ తెలుగు సినిమాగా 'మహానటి' ఎంపికైంది. ఉతమ నటుడు అవార్డును ఆయుష్మాన్ ఖురానా(అంధాధూన్), విక్కీ కౌశల్(ఉడి)కు సంయుక్తంగా ప్రకటించారు. అలాగే ఉత్తమ దర్శకుడిగా ఆధిర్ ధర్ (ఉడి) ఎంపికయ్యారు. ఇక బెస్ట్ మేకప్, స్పెషల్ ఎఫెక్ట్స్ (ఆ!), ఒరిజినల్ స్క్రీన్‌ప్లే (బి.ల.సౌ.), ఉత్తమ ఆడియోగ్రఫీ (రంగస్థలం)తో పాటు కాస్ట్యూమ్స్ డిజైనింగ్, సౌండ్ మిక్సింగ్ విభాగాల్లో 'తెలుగు వెలిగింది'.

- పూర్తి వివరాలు ఫ్యామిలీలో

కశ్మీరం.. ప్రశాంతం..!

- శుక్రవారం ప్రార్థనల కోసం ఆంక్షలను ఎత్తివేసిన ప్రభుత్వం
- భారత్–పాక్‌లు సిమ్లా ఒప్పందాన్ని అనుసరించాలి: గ్యుటెరస్ -5లో

సాగర్‌కు కృష్ణమ్మ

శ్రీశైలం ఆరు గేట్లెత్తి దిగువకు నీటి విడుదల

- 1.50 లక్షల క్యూసెక్కులు దిగువకు విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మంత్రులు అనిల్, నిరంజన్‌రెడ్డి
- సాగర్‌కు పోటెత్తుతున్న వరద.. 148 టీఎంసీలకు చేరిన నిల్వ.. 1.77 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- నేడు 3 లక్షలు, రేపట్నుంచి 4 లక్షల క్యూసెక్కుల వరద
- ఇలాగే కొనసాగితే వారం రోజుల్లో సాగర్ నిండుకుండ..
- తుంగభద్ర జలశయానికీ పెరిగిన వరద ఉధృతి

6.30 లక్షల ఎకరాల ఆయకట్టుకు ఊపిరి

శుక్రవారం శ్రీశైలం గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడంతో సాగర్ వైపునకు పరుగెడుతున్న కృష్ణమ్మ..

సాక్షి, హైదరాబాద్: రెండు నెలలుగా నీటి రాకకై ఎదురుచూస్తున్న సాగర్ పరీవాహక రైతుల ఆశలను సజీవం చేస్తూ, ఖరీఫ్ ఆయకట్టు పంటలకు ధీమానిస్తూ నాగార్జున సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు పెడుతోంది. ఏడాదిపాటు తాగు, సాగు నీటి అవసరాలను తీర్చేలా వరద పోటెత్తుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండిన నేపథ్యంలో 6 గేట్లు పైకెత్తి నీటిని దిగువకు వదులుతుండటంతో ఆ నీరంతా సాగర్ వైపు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో శుక్రవారం సాయంత్రానికి ప్రాజెక్టులోకి 1.77 లక్షల క్యూసెక్కుల మేర ప్రవాహం నమోదు కాగా నిల్వ 312 టీఎంసీలకుగానూ 148 టీఎంసీలకు చేరుకుంది. ఈ ప్రవాహం శనివారానికి 3 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉంది. అటు ఎగువ కృష్ణా, ఇటు భీమానదికి వరద, మరోపక్క తుంగభద్ర నుంచి సైతం వరద కొనసాగే అవకాశాల నేపథ్యంలో సాగర్ వారం రోజుల్లోనే పూర్తిగా నిండిపోయే అవకాశం ఉంది. అదే జరిగితే ప్రాజెక్టు కింద 6.30 లక్షల ఎకరాల ఆయకట్టు సాగునీటికి ఎలాంటి ఢోకా ఉండదు.

గతేడాది కన్నా 10రోజుల ముందే

మహారాష్ట్ర, కర్ణాటకల్లోని పశ్చిమ కనుమల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో కృష్ణానదిలో వరద ఉధృతి రోజురోజుకూ పెరుగుతోంది. కృష్ణానదిపై ఎగువన నిర్మించిన ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలు మిగతా 2వ పేజీలో ▶

బీజేపీలో చేరిన వివేక్

- ఇంట్లో పనోళ్లను ఎంపీలు, ఎమ్మెల్సీలుగా చేస్తున్నారని కేసీఆర్‌పై విమర్శ
- కమీషన్ల కోసమే 'కాళేశ్వరం'
- టీఆర్ఎస్ ప్రైవేటు లిమిటెడ్ పార్టీ: కిషన్‌రెడ్డి
- కల్వకుంట్ల కుటుంబం నుంచి తెలంగాణ విముక్తికే చేరికలు: లక్ష్మణ్

2 లో

కేరళలో వరద విలయం

వర్ష బీభత్సానికి 35 మంది మృతి
కొండచరియలు విరిగిపడి 40 మంది గల్లంతు
కోచి విమానాశ్రయం మూసివేత
కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రలో 47కి చేరిన మృతులు

- వివరాలు 5లో

అయోధ్యలో రాముడి వారసులున్నారా?

రామ్‌లల్లా న్యాయవాదిని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

- త్వరలోనే తెలుసుకుని చెబుతామన్న లాయర్ పరాశరన్
- భూ వివాదం కేసులో రోజువారీ విచారణ కొనసాగుతుందని సుప్రీం స్పష్టీకరణ.. దీనిపై సున్నీ వక్ఫ్ బోర్డు, ఇతర ముస్లిం పిటిషనర్ల వాదనలు తిరస్కృతి - వివరాలు 5లో



కాళేశ్వరం బ్యారేజీలకు అమ్మవార్ల పేర్లు

సాక్షి, హైదరాబాద్, కాళేశ్వరం: కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధాన బ్యారేజీలకు అమ్మవార్ల పేర్లతో నామకరణం చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ప్రాజెక్టు మొదటి దశలోని మొదటిదైన మేడిగడ్డకు లక్ష్మి, అన్నారానికి సరస్వతి, సుందిళ్లకు పార్వతి పేర్లను పెట్టాలని నిశ్చయించారు. దీంతోపాటే రెండో దశలో ఉన్న నంది మేడారం పంప్‌హౌస్‌కు నంది పేరును సీఎం ప్రతిపాదించగా రామడుగులోని లక్ష్మీపూర్‌కు మంచి పేరు చెప్పాలని ఇంజనీర్లకు సీఎం సూచించినట్లు తెలిసింది. గురువారం జరిగిన పాలమూరు ప్రాజెక్టులపై సమీక్ష సందర్భంగానే ఇంజనీర్లను సీఎం ఈ మేరకు ఆదేశించినట్లు తెలిసింది. బ్యారేజీలకు అమ్మవార్ల పేర్లపై వచ్చే వారం ఉత్తర్వులు జారీ కానున్నాయి.

వచ్చే వారం ఉత్తర్వులు జారీ

తెలంగాణ 34 | ఆంధ్రప్రదేశ్ 66

పాత వాటాలే

- 34:66 నిష్పత్తిలో తెలంగాణ, ఏపీ మధ్య కృష్ణా జలాల పంపకం.. ఇరు రాష్ట్రాలు తాగు, సాగునీటి కోసం వినియోగించుకోవాలని నిర్ణయం
- సాగర్ కుడి కాల్వను తమ పరిధిలో ఉంచాలని కోరిన ఏపీ
- ఇది సీఎం స్థాయిలో జరగాల్సిన నిర్ణయమన్న తెలంగాణ

సాక్షి, హైదరాబాద్: కృష్ణా బేసిన్ ప్రాజెక్టుల్లో లభ్యతగా ఉండే జలాలను పాత పద్ధతి ప్రకారమే పంచుకోవాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నిర్ణయించాయి. ప్రస్తుత వాటర్ ఇయర్‌లో ప్రాజెక్టుల్లో చేరే నీటిని 34:66 నిష్పత్తిన పంచుకోవాలనే ఒప్పందానికి వచ్చాయి. ఇరు రాష్ట్రాల తక్షణ తాగు, సాగునీటి అవసరాలను తీర్చేందుకు వీలుగా ఎవరి అవసరాన్నిబట్టి వారు నీటి వినియోగం చేసుకోవచ్చని, ప్రాజెక్టుల్లోకి వరద ప్రవాహాలు తగ్గాక వినియోగ లెక్కలు చూసుకుందామనే అభిప్రాయానికి వచ్చాయి. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు శుక్రవారం హైదరాబాద్‌లోని జలసౌధలో సమావేశమైంది. ఇరు రాష్ట్రాల వాటా నిర్ణయం, నీటి పంపిణీ, కృష్ణా బోర్డు కార్యాలయాన్ని అమరావతికి తరలించడం, 2019-20 సంవత్సరానికి నీటి కేటాయింపులు, రెండో దశ టెలిమెట్రీ, బోర్డుల వర్కింగ్ మాన్యువల్

మిగతా 2వ పేజీలో ▶

epaper.sakshi.com

క్లుప్తంగా...

తాత్కాలిక సచివాలయంలో పనులు షురూ!

సాక్షి, హైదరాబాద్: బీఆర్‌కేఆర్ భవన్‌లో తాత్కాలిక సచివాలయం తరలి వెళ్లిన నేపథ్యంలో శుక్రవారం నుంచి అధికారులు తమ పనులు ప్రారంభించారు. పాత సచివాలయాన్ని ఖాళీ చేయాలన్న సీఎం ఆదేశాలతో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషితోపాటు 32 శాఖల అధికారులు బీఆర్‌కేఆర్ భవనంలో తమ పనులు మొదలుపెట్టారు. దాదాపుగా అన్ని శాఖలకు చెందిన సామగ్రి, ఫర్నిచర్ అంతా శనివారానికి పూర్తిస్థాయిలో చేరుకోనుంది. ఉన్నత స్థాయి అధికారులకు రవాణా సదుపాయాన్ని కల్పించే పనిని సాధారణ పరిపాలనా శాఖ (జీఏడీ) పర్యవేక్షిస్తోంది. ముఖ్యమైన ఆర్థిక, విద్య, వైద్యం, వ్యవసాయం, పంచాయతీరాజ్, హోం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, కమర్షియల్ ట్యాక్సెస్, రెవెన్యూ, సంక్షేమ శాఖల ఉద్యోగులకు వీలును బట్టి ఇంటి నుంచి పనిచేసే సదుపాయం కూడా కల్పించారు.

సిరిసిల్ల మొత్తం పచ్చదనం పరుచుకోవాలి: కేటీఆర్

సాక్షి, హైదరాబాద్: సిరిసిల్లలోని ప్రతీ గ్రామం పచ్చదనం పరుచుకుని కళకళలాడాలని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆకాంక్షించారు. హరితహారంలో భాగంగా సిరిసిల్లలోని ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో రోడ్డు పక్కన నాటిన మొక్కలు ఏపుగా పెరిగాయి. ఈ వీడియోను జిల్లా కలెక్టర్ తన ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేశారు. దీనిపై కేటీఆర్ స్పందిస్తూ.. జిల్లా మొత్తం ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు.

మైనార్టీ రాయితీ పథకాలకు దరఖాస్తులు షురూ

సాక్షి, హైదరాబాద్: నిరుద్యోగ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి పథకం కింద ఇచ్చే రాయితీ పథకాలకు మోక్షం కలిగింది. ఈ పథకాల కింద దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం ఉపక్రమించింది. ఇందులో భాగంగా నిరుద్యోగులైన క్రిస్టియన్ మైనార్టీల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీఎస్‌సీఎంఎఫ్‌సీ) శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేసింది. 2019-20 వార్షిక సంవత్సరానికి సంబంధించి ఈ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు టీఎస్‌సీఎంఎఫ్‌సీ మేనేజింగ్ డైరెక్టర్ ఏహెచ్ఎన్ కాంతివెస్లీ తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 10 నుంచి 24వ తేదీలోపు **www.tscmfc.in** వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. సెప్టెంబర్ నెలాఖరు కల్లా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి అక్టోబర్‌లో లబ్ధిదారుల జాబితాను ప్రకటించనున్నారు. మరిన్ని వివరాలకు 040-23391067 ఫోన్ నంబర్లో సంప్రదించవచ్చు.

ఐసెట్ ప్రవేశాల కౌన్సెలింగ్ గడువు పెంపు!

సాక్షి, హైదరాబాద్: ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం చేపట్టిన ఐసెట్ ప్రవేశాల గడువును పొడిగిస్తామని ఉన్నత విద్యా మండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి తెలిపారు. కొన్ని యూనివర్సిటీల పరిధిలో డిగ్రీ ఫలితాలు వెలువడకపోవడం, ఉస్మానియా వంటి కొన్ని వర్సిటీల్లో తృతీయ సంవత్సర ఫలితాలు వచ్చినా, అందులో ఉత్తీర్ణులైన విద్యార్థుల డిగ్రీ ద్వితీయ సంవత్సరంలో ఫెయిలైన (బ్యాక్‌లాగ్) విద్యార్థుల ఫలితాలు వెల్లడి కాలేదు. దీంతో వారంతా ఐసెట్‌లో కౌన్సెలింగ్‌లో పాల్గొనే వీలులేని పరిస్థితి నెలకొంది. వాస్తవానికి ఐసెట్ రిజిస్ట్రేషన్ల గడువు శుక్రవారంతో ముగిసింది. విద్యార్థులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ గడువు ఈనెల 11వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో 11వ తేదీలోగా ఆయా డిగ్రీ విద్యార్థుల ఫలితాలు వెలువడకపోతే వారికి అవకాశం ఇచ్చేందుకు గడువును పొడిగిస్తామని పాపిరెడ్డి పేర్కొన్నారు. అవసరమైతే షెడ్యూల్‌లోనూ మార్పులు చేయనున్నట్లు తెలిపారు.

రైస్‌మిల్లర్లకు ఉచితంగా ఖాళీ గోదాములు

సాక్షి, హైదరాబాద్: వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ ఆధ్వర్యంలోని ఖాళీ గోదాములను రైస్ మిల్లర్లకు అద్దె లేకుండా రెండు నెలల పాటు సరుకు నిల్వచేసుకునేందుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ మేరకు వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ ముఖ్యకార్యదర్శి సి.పార్థసారథి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాబోయే నాలుగు నెలల్లో ఎఫ్‌సీఐ నుంచి కానీ, ప్రభుత్వ ఏజెన్సీ నుంచి ఇండెంట్ ఇవ్వని ఖాళీ గిడ్డంగులను మాత్రమే రైస్ మిల్లర్లకు కేటాయించనున్నారు. రెండు నెలలకు మించి ఎట్టి పరిస్థితుల్లోను సరుకు నిల్వకు వారికి అనుమతివ్వకూడదని మార్కెటింగ్‌శాఖ నిర్ణయించింది.

గిరకతాళ్ల వనాల పెంపుపై ప్రభుత్వం దృష్టి

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో ప్రయోగాత్మకంగా గిరకతాళ్ల వనాలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈ గిరకతాళ్ల వనాలను పెంచనున్నారు. చల్లటి వాతావరణంతో పాటు నీళ్లు ఉండే ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తే మంచి ఫలితాలను సాధించవచ్చన్న నిపుణుల సూచన మేరకు ప్రస్తుతం వరంగల్ జిల్లాలోని పాకాల వద్ద ఈ చెట్లను ప్రయోగాత్మకంగా పెంచనున్నారు. నాటిన అయిదారేళ్లలోనే ఈ చెట్లు నీరా ఉత్పత్తికి సిద్ధమవుతాయని, దీని వల్ల మంచి ఉపాధితో, లాభసాటిగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

పుర'పోరు'కు సిద్ధం

- హైకోర్టులో మున్సిపల్ ముఖ్యకార్యదర్శి కౌంటర్ దాఖలు
- స్టేలు ఎత్తేయాలి.. పిల్ కొట్టేయాలి
- ఎన్నికల ప్రక్రియలో లోపాల్లేవు
- చట్టపరంగా అభ్యంతరాల పరిష్కారం.. 13న విచారణ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉందని, న్యాయపరమైన అడ్డంకుల్ని తొలగించాలని మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్‌కుమార్ హైకోర్టులో కౌంటర్ పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నాలుగు దశల ప్రక్రియ పూర్తి అయిందని, అంతా చట్టపరంగానే జరిగిందని, ఏవిధమైన ఉల్లంఘనలు లేవని స్పష్టం చేశారు. 'కోర్టులో దాఖలైన పలు కేసుల్లో స్టే ఉత్తర్వుల కారణంగా సమస్య వచ్చింది. హైకోర్టు స్పష్టమైన ఆదేశాలిస్తే అన్ని మున్సిపాల్టీలకు ఎన్నికలు నిర్వహించగలం. మున్సిపాల్టీల ఎన్నికల ప్రక్రియను సవాల్ చేసిన కేసుల్లో సింగిల్ జడ్జి ఇచ్చిన స్టే ఉత్తర్వుల్ని రద్దు చేయాలి. అదేవిధంగా ఎన్నికల ప్రక్రియ లోపభూయిష్టంగా ఉందని దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని కూడా కొట్టేయాలి'అని కౌంటర్‌లో కోరింది. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ చట్ట ప్రకారం జరగలేదని, అంతా లోపభూయిష్టంగా ఉందంటూ నిర్మల్ జిల్లాకు చెందిన కె.అంజుకుమార్ రెడ్డి దాఖలు చేసిన పిల్‌లో ప్రభుత్వం తరఫున ఆయన కౌంటర్ దాఖలు చేశారు. అయితే, 13న పిల్‌ను ధర్మాసనం విచారించనుంది.

78జీవో ద్వారా మార్గనిర్దేశకాలు

పంచాయతీల విలీన ప్రక్రియపూర్తి చేశాక జూన్ 21న ఎన్నికల ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. ఈలోగా రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్‌ఈసీ) హైకోర్టును ఆశ్రయించగా 109 రోజుల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని, ఆ తర్వాత 30 రోజుల్లో ఎస్‌ఈసీ ఎన్నికలు నిర్వహించాలని జూన్ 25న సింగిల్ జడ్జి తీర్పు చెప్పారని కౌంటర్‌లో పేర్కొన్నారు. 'ప్రభుత్వం 1995లో జీవో 31ని రద్దు చేసి తాజాగా 78 జీవో జారీ ద్వారా మార్గదర్శకాల్ని నిర్దేశించింది. దాంతో గడువు తగ్గించి చేశాం. 123 మున్సిపాల్టీల్లో జనాభా ప్రాతిపదిక వార్డుల విభజన జరిగితే మరో 9 చోట్ల ఎలాంటి మార్పులు లేవు. పలు మున్సిపాల్టీల్లో రిజర్వేషన్లు, వార్డుల విభజన తదితర ప్రక్రియను సవాల్ చేసిన కేసుల్లో సింగిల్ జడ్జి స్టే ఆదేశాల కారణంగా ఎన్నికల నిర్వహణకు అవరోధం ఏర్పడింది. రాష్ట్రంలో కొత్తగా 68 మున్సిపాల్టీలు ఏర్పాటు అయ్యాయి. 131 గ్రామ పంచాయతీలను సమీపంలోని 42 మున్సిపాల్టీల్లో విలీనమయ్యాయి. 123 మున్సిపాల్టీల్లో వార్డుల విభజన ముసాయిదాను గత నెల 2న ప్రచురిస్తే 1373 అభ్యంతరాలు వచ్చాయి. వాటిలో వివిధ దశల్లో చట్ట పరంగా 665 పరిష్కరించాం. మిగిలిన 708 అభ్యంతరాలు పరిష్కారానికి వీలు కానివి'అని తెలిపారు. అభ్యంతరాలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు మున్సిపల్ కమిషనర్లు అన్ని చర్యలు తీసుకున్నారు. అయితే తమ అభ్యంతరాలు పరిష్కరించలేదంటూ పలువురు హైకోర్టుకు వచ్చారు. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండానే చేశాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లు, తుది జాబితా ప్రకటనకు 60 రోజులు కావాలని నిర్ణయించినా ఆ ప్రక్రియను 28 రోజుల్లోనే పూర్తి అయింది'అని ఆయన పేర్కొన్నారు.

న్యాయపరమైన అడ్డంకులు తొలగించాలి..

పాలకవర్గాల గడువు గత నెల 2తో ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలనలోకి మున్సిపాల్టీలు వచ్చాయని, రాజ్యాంగంలోని 243-యు ప్రకారం పాలకవర్గ గడువు ముగిసేలోగా ఎన్నికలను విధిగా నిర్వహించాలి, ఈ దశలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. సింగిల్ జడ్జి పలు మున్సిపాల్టీపై ఇచ్చిన మధ్యంతర స్టే ఉత్తర్వుల్ని రద్దు చేయాలని, పిల్‌ను కూడా కొట్టేసి అడ్డంకులు లేకుండా చేయాలని కౌంటర్ పిటిషన్‌లో పేర్కొన్నారు.

ప్రతిభకు పట్టం.. సేవకు సలాం!

నేడు సాక్షి ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవం

సాక్షి, హైదరాబాద్: ఉత్తమ సేవ, అత్యుత్తమ ప్రతిభ, విశేష కృషి ద్వారా తమ రంగాల్లో సమాజాభివృద్ధికి దోహదపడుతున్న వారికి ప్రతి ఏటా అందించే 'సాక్షి ఎక్సలెన్స్ అవార్డు'ల ప్రదానోత్సవం శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో జరగనుంది. జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్లో జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. పలువురు ఇతర ముఖ్యులు అతిథులుగా పాల్గొనే ఈ వేడుకలో 2018 సంవత్సరం సాక్షి ఎక్సలెన్స్ అవార్డులను విజేతలకు ప్రదానం చేస్తారు. కొందరి అసాధారణ ప్రతిభ, ఇంకొందరి అవిరళ సేవ, మరికొందరి విశేష కృషి.. తగు రీతిన గుర్తింపు పొందడమే కాకుండా సమకాలికులకు, తర్వాతి తరాల వారికి స్ఫూర్తి కావాలనేదే 'సాక్షి' తలంపు. ఇదే యోచనతో, సమాజంలోని వేర్వేర రంగాల్లో విశేషంగా శ్రమిస్తున్న వారిని గుర్తించి, అభిమానించి, అభినందించి, అవార్డులతో సత్కరించే కార్యక్రమాన్ని సాక్షి మీడియా సంస్థ గత నాలుగేళ్లుగా నిర్వహిస్తోంది. వరుసగా ఇది ఐదో సంవత్సరం. విద్య, వైద్య, వాణిజ్య, వ్యవసాయ, సామాజిక సేవ తదితర రంగాలతో పాటు వివిధ విభాగాల్లో ఈ అవార్డులున్నాయి. సినిమా రంగానికి చెందిన పాపులర్ అవార్డులతో పాటు జ్యూరీ ప్రత్యేక అవార్డులను కూడా ఈ సందర్భంగా అందజేయనున్నారు. సమాజ ఉన్నతికి తోడ్పడే కృషి ఏదైనా, అది.. వినూత్నంగా చేయడం, ప్రభావవంతంగా ఉండటం, సుస్థిరమై నిలవడం అన్న మూడంశాల ప్రాతిపదికన ఈ విజేతల్ని ఎంపిక చేశారు. అసాధారణ సేవ, కృషి, ప్రతిభ కలిగిన వ్యక్తులు, సంస్థల గురించి పలువురి ద్వారా అందిన ఎంట్రీలను లోతుగా పరిశీలించి, ప్రత్యేకంగా ఏర్పాటైన న్యాయనిర్ణేతలు అంతిమంగా విజేతల్ని ఖరారు చేశారు. శనివారం జరిగే ఈ అవార్డు ప్రదానోత్స కార్యక్రమ విశేషాలను స్వాతంత్ర్య దినోత్సవమైన ఆగస్టు 15న సాక్షి టీవీ ప్రసారం చేయనుంది.

Bharathi CEMENT
VIT Vellore Institute of Technology (Deemed to be University under section 3 of UGC Act, 1956)

శుక్రవారం హైదరాబాద్‌లో ప్రచార రథాలను ప్రారంభిస్తున్న తెలంగాణ, ఏపీ ఇన్‌కం ట్యాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ శంకరన్, అధికారులు

'రిటర్న్స్'లపై ప్రచార రథాలు

- ప్రారంభించిన ఇన్‌కం ట్యాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ శంకరన్
- రిటర్న్‌ల ఇ-ఫైలింగ్ గడువు ఆగస్టు 31 వరకు పెంపు

హైదరాబాద్: ఆదాయపు పన్ను రిటర్న్‌ల చెల్లింపుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సమాచార ప్రచార రథాలను హైదరాబాద్ ఆదాయపు పన్ను విభాగం ప్రారంభించింది. శుక్రవారం ఏసీ గార్డ్స్‌లోని ఇన్‌కం ట్యాక్స్ భవన సముదాయంలో జరిగిన 'కర్‌దాతా ఇ-సహయోగ్'కార్యక్రమంలో ఇన్‌కం ట్యాక్స్ (ఏపీ అండ్ తెలంగాణ) ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఎన్.శంకరన్ ఈ ప్రచార రథాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రచార రథాల ద్వారా ప్రజలను జాగృతం చేయడంతోపాటు సందేహాలను నివృత్తి చేస్తామని తెలిపారు. జంట నగరాల్లో ఈ రథాలు ఆగస్ట్ 24 వరకు సంచరిస్తాయని పేర్కొన్నారు. ఇక ఆదాయపు పన్ను రిటర్న్‌ల ఇ-ఫైలింగ్ గడువును పొడిగించినట్లు ఆయన వెల్లడించారు. ఇ-ఫైలింగ్‌ను ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్నెట్ ద్వారా చేయాల్సి ఉంటుందన్నారు. గడువులోగా చేయకుంటే 234 ఎఫ్ యాక్ట్ ప్రకారం వడ్డీతో సహా మరో రూ.5 వేలు అదనంగా చెల్లించాలని తెలిపారు. ఈ విషయాలను అందరికీ తెలియజేయాలన్న ఉద్దేశంతోనే ప్రచార రథాలను తీసుకొచ్చామని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఇ-ఫైలింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇన్‌కం ట్యాక్స్ హైదరాబాద్ విభాగం డైరెక్టర్ జనరల్ ఆర్కే ఫలివాల్ మాట్లాడుతూ.. డిజిటలైజేషన్‌లో భాగంగా ఇ-ఫైలింగ్ తప్పనిసరి చేశామని తెలిపారు. ఇకపై అన్ని లావాదేవీలు ఆన్‌లైన్ ద్వారానే జరుగుతాయని స్పష్టం చేశారు. అయితే సీనియర్ సిటిజన్లకు మాత్రం ఎలక్ట్రానిక్ పద్ధతిలో మినహాయింపు ఉంటుందని చెప్పారు. ఇన్‌కం ట్యాక్స్ హైదరాబాద్ విభాగం చీఫ్ కమిషనర్ అతుల్ ప్రణయ్ మాట్లాడుతూ.. జూలై 31వ తేదీ వరకు ఉన్న రిటర్న్‌ల గడువును సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సీబీడీటీ) పొడిగించిందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కం ట్యాక్స్ సెంట్రల్ కె.కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన వివేక్

- ఇంట్లో పనోళ్లను ఎంపీలు, ఎమ్మెల్సీలుగా చేస్తున్నారని కేసీఆర్‌పై విమర్శ

అమిత్ షాతో వివేక్

సాక్షి, న్యూఢిల్లీ: మాజీ ఎంపీ డాక్టర్ జి.వివేక్ బీజేపీలో చేరారు. శుక్రవారం ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జి.కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్‌ల సమక్షంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ వివేక్‌కు పార్టీ కండువా కప్పి లాంఛనంగా పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ సభ్యత్వం అందజేశారు. ఆ తర్వాత బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు జేపీ నడ్డాను వివేక్ కలిశారు. ఆయన కూడా పార్టీ కండువా కప్పారు. అంతకుముందు ఉదయం 10.30 గంటలకు వివేక్.. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామాధవ్‌ను కలిశారు. రామాధవ్, కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌లతో కలిసి నార్త్‌బ్లాక్ వెళ్లి అక్కడ బీజేపీ జాతీయాధ్యక్షుడు, హోంమంత్రి అమిత్‌షాను కలిశారు. సాయంత్రం 4 గంటలకు అధికారికంగా ఆయన కేంద్ర పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరారు. బీజేపీలో చేరిక సందర్భంగా వివేక్ మాట్లాడారు. 'ఉదయం బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షాను కలిశాను. గతవారం వారిని కలిసినప్పుడు బీజేపీలో చేరితే బాగుంటుందని కోరారు. అందరం కలిసి తెలంగాణలో నియంతృత్వ పాలన కొనసాగిస్తున్న కేసీఆర్‌కు ఒక గుణపాఠం చెప్పాలన్నారు. దాని ప్రకారమే ఈరోజు బీజేపీలో చేరాను. పొద్దున అమిత్‌షాను కలిశాను. సాయంత్రం బీజేపీలో చేరాను. మంచి స్పందన ఉంది. మోదీ దేశాన్ని నడిపిస్తున్న తీరు అందరినీ ఆకర్షిస్తోంది. తెలంగాణ అప్పుల ఊబిలో కూరుకుపోయింది. 2014లో రూ.69 వేల కోట్ల అప్పు ఉండగా.. ఇప్పుడు రూ.1.82లక్షలకు పెరిగిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని కమీషన్ల కోసం భారీగా పెంచారు. కల్వకుంట్ల కుటుంబాన్ని ముందుకు తీసుకెళ్లడానికే ఇలా చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ఆయన వ్యవహరిస్తున్నారు. కోదండరాం, హరీశ్‌రావు, ఈటల రాజేందర్ వంటి సీనియర్లను పక్కనపెట్టారు. తాను తన కుటుంబం మాత్రమే ఉండాలని కేసీఆర్ చూస్తున్నారు. డిసెంబర్‌లో గెలిచాక 2నెలల పాటు కేబినెట్ ఏర్పాటు చేయలేదు. అవసరం లేదనుకున్నారు. నేనున్నాను కదా.. నేనే నడిపిస్తున్నానన్న అహంకారంతో వ్యవహరించారు. ప్రజలందరూ పార్లమెంటు ఎన్నికల్లో చెంపదెబ్బ కొట్టారు. ఏడు సీట్లలో ఓడించారు. ఇప్పుడు మా బాధ్యత ఏంటంటే ప్రజాస్వామ్య పాలన తేవడం. ప్రజలందరూ కూడా దీనికోసం ఎదురుచూస్తున్నారు. మేమంతా బీజేపీ ద్వారా కేసీఆర్‌కు గుణపాఠం చెప్పాలి. నియంతృత్వ పాలనను వ్యతిరేకిస్తూ కేసీఆర్‌ను గద్దె దించేందుకు కృషిచేస్తాం' అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పరిస్థితి బాగోలేదని బీజేపీలో చేరారా? అని మీడియా ప్రశ్నించగా 'తెలంగాణ ఉద్యమంలో నాపై చాలా కేసులు పెట్టి కాంగ్రెస్‌లో ఉండకుండా కిరణ్‌కుమార్‌రెడ్డి తరిమేసేలా చేశారు. కేసీఆర్ తాను పెద్దపల్లి టికెట్ ఇస్తానని హామీ ఇచ్చారు. కానీ మోసం చేశారు. వారింట్లో కప్పు-సాసర్లు తీసేరికి, పనిచేసేవారికి టికెట్లు ఇస్తున్నారు. ప్రజలు తప్పకుండా గుణపాఠం చెబుతారు'అని వివేక్ పేర్కొన్నారు. వివేక్ చేరిక సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. 'ప్రభుత్వం లేదు. టీఆర్ఎస్ పార్టీ ప్రయివేటు లిమిటెడ్ పార్టీగా పనిచేస్తోంది. అలాంటి పార్టీలో పనిచేయలేనని భావించే వివేక్ గులాబీ కండువా పక్కనపెట్టేశారు. ఇప్పుడు బీజేపీలో చేరారు. తెలంగాణలో 1,500 మంది బలిదానం చేశాక తెలంగాణ వచ్చింది. కానీ తానొక్కడి వల్లే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ ప్రచారం చేసుకున్నారు. ఆరేళ్లయ్యింది. సచివాలయానికి రాలేదు. ఫామ్ హౌజ్‌లో, ఇంట్లో ఉండి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. ఎమ్మెల్యేలను, ఎంపీలను కలవరు. ఎవరికీ అపాయింట్‌మెంట్ ఇవ్వరు. ప్రభుత్వ నిర్ణయాలను ఆయన ఇంట్లో డైనింగ్ టేబుల్‌పై కుటుంబ సభ్యులతో కలిసి నిర్ణయాలు తీసుకుంటారు. అందువల్ల తెలంగాణ ప్రజలు ఈరోజు ప్రతిగ్రామంలో బీజేపీ వైపు చూస్తున్నారు. మోదీ నాయకత్వాన్ని బలపరిచేందుకు చూస్తున్నారు. యువకులంతా బీజేపీ వైపు వస్తున్నారు' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ 'టీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై వివేక్ పోరాడుతున్నారు. జి.వెంకటస్వామి ఫౌండేషన్ పేరుతో ప్రజాహిత కార్యక్రమాలు చేపడుతున్నారు. రూ.5 వేల కోట్ల విలువైన సచివాలయం కూల్చి మరో సచివాలయం కడుతున్న టీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలపైనా పోరాటం చేస్తున్నారు. ప్రజాదరణ ఉన్న వెంకటస్వామి కుటుంబం నుంచి వచ్చిన వివేక్.. ఇప్పుడు బీజేపీలో చేరడం ఒక స్పష్టమైన సంకేతాన్ని ఇస్తోంది. కల్వకుంట్ల కుటుంబానికి పరిమితమైన రాష్ట్ర పాలన నుంచి తెలంగాణను విముక్తి చేసేందుకు మేధావులు, ప్రజలు, నేతలు బీజేపీలో చేరుతున్నారు. వివేక్ చేరిక వల్ల బీజేపీ బలోపేతమవుతుంది' అని పేర్కొన్నారు.

సాగర్‌కు కృష్ణమ్మ

▶ మొదటి పేజీ తరువాయి

నిండుకుండల్లా మారడం.. భీమానదిపై ఎగువన నిర్మించిన ఉజ్జయిని డ్యామ్ నిండిపోవడం.. ఎగువ నుంచి భారీ వరద వస్తోండటంతో ముందు జాగ్రత్తగా ఆ మూడు జలాశయాల్లో నీటి నిల్వలను తగ్గించుకుంటూ.. దిగువకు భారీఎత్తున వరద ప్రవాహాన్ని విడుదల చేస్తున్నారు. ఆ జలాలు జూరాల మీదుగా శ్రీశైలం జలాశయానికి చేరుతున్నాయి. దీంతో శ్రీశైలం జలాశయంలోకి 3,16,986 క్యూసెక్కులు రావడం వల్ల నీటి నిల్వ 192.97 టీఎంసీల గరిష్ట స్థాయికి చేరుకుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం 5 గంటలకు ఏపీ, తెలంగాణ మంత్రులు డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌లు శ్రీశైలం ప్రాజెక్టు 6 గేట్లు ఎత్తి 1.50 లక్షల క్యూసెక్కులు దిగువకు విడుదల చేశారు. వరద ఉధృతి పెరిగితే మరిన్ని గేట్లు ఎత్తి.. దిగువకు విడుదల చేసే వరద ప్రవాహాన్ని పెంచుతారు. 2017-18లో అక్టోబర్ 12న, గతేడాది ఆగస్టు 18న శ్రీశైలం గేట్లు ఎత్తి సాగర్‌కు వరద జలాలను విడుదల చేయగా, ఈసారి గతేడాది కంటే 10 రోజుల ముందే గేట్లు ఎత్తి దిగువగకు నీటిని వదలడం గమనార్హం.

ఖరీఫ్‌కి ఊపిరి

శ్రీశైలం ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన జలాల్లో శుక్రవారం సాయంత్రం 6 గంటలకు నాగార్జున సాగర్‌లోకి 1,77,911 క్యూసెక్కులు చేరుతున్నాయి. దాంతో నాగార్జునసాగర్‌లో నీటి మట్టం 517.10 అడుగులకు చేరుకుంది. ప్రస్తుతం సాగర్‌లో 148 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. సాగర్ నిండాలంటే మరో 164 టీఎంసీలు అవసరం. కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండం.. ఎగువన జలాశయాలన్నీ నిండుకుండలా మారిన నేపథ్యంలో వచ్చిన వరదను వచ్చినట్టుగా దిగువకు విడుదల చేయక తప్పని పరిస్థితి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వస్తున్న వరద కనీసం 10రోజులపాటు కొనసాగే అవకాశముంది. అదే జరిగితే వారం రోజుల్లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండడం ఖాయమని అధికాలుంటున్నారు. ఆయకట్టు నీటి విడుదలపై త్వరలోనే ప్రాజెక్టు ఇంజనీర్లు షెడ్యూల్ తయారు చేసే అవకాశం ఉంది 2016-17లో ఖరీఫ్‌లో 3.18 లక్షల ఎకరాల ఆయకట్టుకు 19.45 టీఎంసీల నీటి ని, 2017-18లో కేవలం 4.43 టీఎంసీల నీటిని విడుదల చేశారు. 2018-19లో ఖరీఫ్ అవసరాలకు 33.31 టీఎంసీల నీటిని విడుదల చేసి 5.96లక్షల ఎకరాలకు నీటిని అందించారు. గతేడాది ఆగస్టు 22 నుంచి నవంబర్ వరకు ఐదారు తడుల్లో నీటిని అందించారు. ఈ ఏడాది సైతం ఆగస్టు చివరి వారం నుంచి సాగర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేసే అవకాశాలున్నాయి.

కృష్ణా బేసిన్‌లో ప్రధాన ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు

ప్రాజెక్టు	పూర్తి సామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుత నీటినిల్వ (టీఎంసీల్లో)	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)
ఆల్మట్టి	129.72	88.68	3,49,526	3,84,052
నారాయణపూర్	37.64	20.84	4,70,000	4,74,240
ఉజ్జయిని	117.24	117.24	78,868	95,600
తుంగభద్ర	100.86	66.75	1,69,261	2,438
జూరాల	9.65	5.88	4,75,000	4,98,096
శ్రీశైలం	215.8	192.97	3,16,986	2,09,471
నాగార్జునసాగర్	312.04	144.04	1,77,911	4,673

పాత వాటాలే

▶ మొదటి పేజీ తరువాయి

తదితర అంశాలపై బోర్డు సమావేశం లో చర్చించారు. కృష్ణా బోర్డు చైర్మన్ ఆర్‌కే గుప్తా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బోర్డు సభ్య కార్యదర్శి పరమేశం, తెలంగాణ నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సోమేశ్ కుమార్, ఈఎన్‌సీ మురళీధర్, సీఈ నరసింహారావు, నర్సింహ, డీసీఈ నరహరిబాబు, ఏపీ తరఫున ఈఎన్‌సీ వెంకటేశ్వర్‌రావు, ఇతర అంతర్రాష్ట్ర అధికారులు హాజరయ్యారు. ఏపీ జలవనరులశాఖ ప్రిన్సిపల్ సెక

కాళేశ్వరానికి మరో రూ.4,075 కోట్ల రుణం

పీఎఫ్‌సీ నుంచి తీసుకునేలా ప్రభుత్వ ఉత్తర్వులు

సాక్షి, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధుల సమీకరణలో భాగంగా మరో రూ.4,075 కోట్లు రుణం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్(పీఎఫ్‌సీ) నుంచి ఈ రుణాలు తీసుకునేలా అనుమతినిస్తూ శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ రుణాలతో 6, 8, 9, 10, 11, 14 ప్యాకేజీల్లోని ఎలక్ట్రోమెకానికల్, పంప్‌హౌస్‌ల నిర్మాణ పనులకు ఈ నిధుల్ని వెచ్చించనున్నారు. రెండ్రోజుల కిందటే ప్రాజెక్టులోని ప్యాకేజీ-12 పనుల పూర్తికి రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్(ఆర్‌ఈసీ) నుంచి మరో రూ.1,500 కోట్లు రుణం తీసుకునేందుకు ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. కాళేశ్వరం కార్పొరేషన్ ద్వారా వివిధ రుణ సంస్థల నుంచి ఇప్పటివరకు రూ.40 వేల కోట్లకు పైగా సేకరించగా, అందులోంచి ప్రాజెక్టు నిర్మాణ పనులకు రూ.32వేల కోట్లను ఖర్చు చేశారు. ప్రస్తుత రుణాలతో కాళేశ్వరం రుణాలు రూ.45,500 కోట్లకు చేరనున్నాయి.

SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF T.S. LTD.

e-Procurement Tender Notice

TSSPDCL intends to float tenders for procurement of (a) 1C x 150 Sq.mm LT XLPE Cable, (b) 1C x 185 Sq.mm LT XLPE Cable, (c) 12V 42AH Maintenance free Batteries, (d) 3-PH 25KVA DTR with BIS EE Level-2 (e) 33KV Metering CT's 50/1A 0.2S Class and (f) LT CT Meters (CAT-C) 0.5S Class accuracy with DLMS protocol w/o CTs & boxes (g) Ribbon cartridges for spot billing machines on rate contract basis on e-procurement platform.

For further details, please visit **www.tssouthernpower.com** and **www.tender.telangana.gov.in** Ph: 040-2343 1035, 1360, 1034, 1448

ID. SPDCLCORP01164 **Sd/- (M. BALARAJU) Chief General Manager (P&MM)**

తెలంగాణ ప్రభుత్వం

ప్రజారోగ్య & మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

NIT No.34 to 36/TUFIDC/Unit-II/ Rallareddy & Andole Jogipet/2019-20 (Tender ID: 138574, 138583 & 138556), తేది : **08.08.2019.** పనిపేరు : ఎల్లారెడ్డి మున్సిపాలిటీ & ఆందోల్ జోగిపేట్ నగర పంచాయతీలో రోడ్లు మరియు జంక్షన్ల అభివృద్ధి, పార్కుల అభివృద్ధి, రోడ్ల సుందరీకరణ పనులు (03). మొత్తం ECV : రూ.29,580,587/- బిడ్ దాఖలు ముగింపు తేది : 19.08.2019. ఫోన్ నం. 9849905730. తదుపరి వివరాలను www.eprocurement.telangana.gov.in లో చూడవచ్చును.

సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్ (PH), TUFIDC, Unit-II (FAC)

DIPR Ro. No.864-DP/CL/ADVT/1/1/2019-20, తేది : 09/08/2019.

తెలంగాణ ప్రభుత్వం

రహదారులు & భవనముల శాఖ, నిజామాబాద్ డివిజన్,నిజామాబాద్

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

NITNo. 04/EE/DB/HD/2019-20/072 తేది: 05.08.2019.

పని పేరు: నిజామాబాద్ జిల్లాలోని నిజామాబాద్ వద్ద టన్ కోర్డ్ బిల్డింగ్‌లోని ప్రస్తుత ఫ్రీమ్స్ స్ట్రక్చర్ పైన UV రెసిస్టెంట్ పాలికార్బోనెట్ షీట్ ఏర్పాటు చేయుట. సుమారు అంచనా విలువ (ECV): రూ. 9.04 లక్షలు. మొత్తం పనులు ఒక (1) పని మాత్రమే. బిడ్ దాఖలు ముగింపు తేది: 21-08-2019న మ. 3.30గం॥. సంబంధిత EE పేరు & చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (R&B) డివిజన్, నిజామాబాద్. ఫోన్ నం.08462-220853. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ @ www.tender.telangana.gov.in లో చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (R&B) డివిజన్, నిజామాబాద్

DIPR RO. No.874-DP/CL/Advt/1/2019-20, dt. 09-08-2019

తెలంగాణ ప్రభుత్వం

రోడ్లు మరియు భవనాల శాఖ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

NIT No. 3215/NZB/DCE(R)/EE-1/DEE-1/AEE-1/2019-20 తేది: 08.08.2019

నిజామాబాద్ జిల్లాలో నాన్-ప్లాన్ గ్రాంట్స్ క్రింద రోడ్ పని కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరుదార్లు టెండర్ షెడ్యూళ్లను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా tender.telangana.gov.in నుండి 13.08.2019న మ. 3.00గం. నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది: 21.08.2019న సా. 4.00గం. వరకు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా tender.telangana.gov.in లో చూడవచ్చును.

సం/- ఇంజినీర్-ఇన్- చీఫ్ (R&B), స్టేట్ రోడ్స్ & CRN

DIPR RO. No.867-DP/CL/Advt/1/2019-20, Dt: 09.08.2019

తెలంగాణ ప్రభుత్వం

రహదారులు & భవనముల శాఖ, యాదాద్రి భువనగిరి

టెండరు ప్రకటన నం: DB/PA to EE/05/2019-20 టెండర్ ప్రకటన తేది: 08.08.2019

పని పేరు: యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు(మం) వద్ద R&B డివిజన్ కార్యాలయంలోని టాయిలెట్‌కు మరమ్మతులు, కోర్ట్ కాంప్లెక్స్‌లో ప్రస్తుతమున్న పాత భవనం కూలగొట్టుట & ప్రభుత్వ ITI కు గేట్ ఏర్పాటు చేయుట. మొత్తం ECV: రూ. 2.33 లక్షలు. టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తు స్వీకరణ & టెండరు షెడ్యూళ్ళ స్వీకరణ కోసం తేది: 08.08.2019 నుండి 20.08.2019 వరకు. టెండర్లు తెరుచు తేది: 20.08.2019 సా. 4 గం.తరువాత. తదుపరి వివరాలను దిగువ సంతకందారు నుండి పొందవచ్చును.

సం/- జిల్లా R&B ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, యాదాద్రి భువనగిరి

DIPR RO. No.876-DP/CL/Advt/1/2019-20, Dt: 09.08.2019

రానున్న మూడ్రోజులు తేలికపాటి వర్షాలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో రానున్న మూడు రోజులు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కొన్నిచోట్ల కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పశ్చిమ మధ్యప్రదేశ్, దాని పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న వాయుగుండం శుక్రవారం భోపాల్‌కి (మధ్యప్రదేశ్) ఉత్తర దిశగా కేంద్రీకృతమై ఉన్నందున రానున్న 24 గంటల్లో ఇది పశ్చిమ వాయవ్య దిశగా ప్రయాణించి క్రమంగా బలహీనపడి తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశముందని పేర్కొంది. అలాగే వాయవ్య బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో సుమారు ఈ నెల 12వ తేదీన అల్పపీడనం ఏర్పడే అవకాశముందని తెలిపింది. కాగా శుక్రవారం కామారెడ్డిలో 6 సెం.మీ., తాడ్వాయిలో 4, ఆదిలాబాద్‌లో 3, మాచరెడ్డిలో 3, ముస్తాబాద్‌లో 3, బెజ్జూరులో 3, కోటపల్లిలో 3, తంసీల్లో 3 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదైంది.

ఈ నెల 11న బ్రాహ్మణ ఏక్తా మహాసభ

హైదరాబాద్: బ్రాహ్మణ సంఘాల సంఘటితమే లక్ష్యంగా బ్రాహ్మణ ఏక్తా మహాసభ ఈ నెల 11న సికింద్రాబాద్ పద్మారావునగర్‌లో నిర్వహించనున్నట్లు బ్రాహ్మణ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్.పవన్‌కుమార్‌శర్మ తెలిపారు.

SREE DATTHA INSTITUTIONS
(Sheriguda, Ibrahimpatnam, Gr. Hyderabad)
NBA & NAAC Accredited College
Few seats are available in
B.Tech - CSE/ECE/EEE/MECH/CIVIL
100% PLACEMENT ASSISTANCE
SCHOLARSHIP AVAILABLE FOR CSE/ECE/EEE/MECH/CIVIL
▸Hostel & Transport facility available
✆ 8686888686/9397808011

క్లుప్తంగా...

'ఆర్టికల్ 370 రద్దుని వ్యతిరేకిస్తున్నాం'

సాక్షి, హైదరాబాద్: కేంద్రం కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తిని కలిగించే ఆర్టికల్ 370ని రద్దు చేయడం, కశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడాన్ని మావోయిస్టు పార్టీ వ్యతిరేకించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరిట శుక్రవారం ఓ లేఖ విడుదలైంది. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాన్ని ప్రజాస్వామ్య, దళిత, మైనార్టీలు వ్యతిరేకిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఆమోదం పొందిన ఈ బిల్లుకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

మోదీ అవాస్తవాలు చెప్పారు: సురవరం

సాక్షి, హైదరాబాద్: జమ్మూ కశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొనడం పూర్తిగా అవాస్తవాలతో కూడుకున్నదని సీపీఐ అగ్రనేత సురవరం సుధాకరరెడ్డి ధ్వజమెత్తారు. ఆర్టికల్ 370, 35ఏ రద్దు పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారనడం సరికాదన్నారు. ఇదే వాస్తవమైతే అక్కడి ప్రజలతో జాతీయ నాయకులను ఎందుకు కలవనీయకుండా అడ్డుకుంటున్నారని ఒక ప్రకటనలో ప్రశ్నించారు. శ్రీనగర్ ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేసిన లెఫ్ట్ నేతలు డి.రాజా, సీతారాం ఏచూరిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలి

సీఎం కేసీఆర్‌కు ఆర్.కృష్ణయ్య లేఖ

సాక్షి, హైదరాబాద్: కాళోజీ వైద్య విశ్వవిద్యాలయం తప్పిదాలతో నష్టపోయిన బీసీ వైద్య విద్యార్థులకు న్యాయం చేయాలని బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్.కృష్ణయ్య సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. వర్సిటీ అధికారుల నిర్లక్ష్యంతో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతోపాటు 212 మంది బీసీ వైద్య విద్యార్థులు నష్టపోయారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీఓ 550 నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ అగ్రవర్ణాలకు న్యాయం చేసేలా వర్సిటీ వ్యవహరించిందన్నారు. కోర్టు ఉత్తర్వులను సైతం పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించిన వర్సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ వర్గీకరణకు సహకరించండి

రాజ్‌నాథ్‌కు మందకృష్ణ మాదిగ వినతి

సాక్షి, న్యూఢిల్లీ: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విషయంలో సహకరించాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కోరారు. శుక్రవారం ఢిల్లీలో సౌత్ బ్లాక్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితోపాటు వెళ్లి మంత్రిని కలిశారు. వర్గీకరణ లేకపోవడం వల్ల మాదిగలకు జరిగిన అన్యాయాన్ని, కమిషన్ నివేదికలను ఆయనకు వివరించారు. వర్గీకరణపై తనకు అవగాహన ఉందని, ఈ అంశానికి తాను సానుకూలంగా ఉన్నానని రక్షణ మంత్రి చెప్పినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

గాంధీభవన్‌లో ఘనంగా క్విట్ ఇండియా వేడుకలు

సాక్షి, హైదరాబాద్: క్విట్ ఇండియా దినోత్సవ వేడుకలు గాంధీభవన్‌లో శుక్రవారం ఘనంగా జరిగాయి. టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, అంజన్‌కుమార్ యాదవ్, మల్లురవి, పొన్నం ప్రభాకర్, కుమార్‌రావు, వంశీచంద్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆదివాసుల కడుపు కొట్టొద్దు: పొన్నం

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వం ఆదివాసుల కడుపు కొట్టొద్దని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ గతంలో ఆదివాసుల భూములపై కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ ఇచ్చిందని, కానీ ప్రస్తుత సర్కార్ వారి పోడు భూములు లాక్కోవాలని చూస్తోందని ఆరోపించారు.

విద్యావాలంటీర్ల బకాయిలు చెల్లించండి: జీవన్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: విద్యావాలంటీర్లకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. బకాయిలు సకాలంలో రాకపోవడంతో కుటుంబ పోషణకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనిపై సీఎం దృష్టి సారించాలని, ప్రతీ నెల వేతనాలు అందేలా చూడాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఈహెచ్ఎస్‌లో ఉద్యోగుల భాగస్వామ్యం

- సీఎం వద్దకు ప్రతిపాదన ఫైలు
- వాటా చెల్లించేందుకు సుముఖంగా ఉన్న ఉద్యోగులు
- బకాయిల కోసం నేడు నెట్‌వర్క్ ఆసుపత్రుల ధర్నా
- విరమణకు సర్కారు యత్నాలు

సాక్షి, హైదరాబాద్: ఉద్యోగుల వైద్య పథకం (ఈహెచ్ఎస్)లో ఉద్యోగులకు భాగస్వామ్యం కల్పించే విషయంలో కీలక అడుగుపడింది. తమ వాటా కింద సొమ్ము చెల్లిస్తామని, రూ.500 నుంచి రూ.1,000 వరకు చెల్లించేందుకు కూడా సిద్ధమని ఉద్యోగ సంఘాలు సర్కారుకు హామీ ఇచ్చిన నేపథ్యంలో దీనిపై వైద్య ఆరోగ్య శాఖ ప్రతిపాదనలు తయారుచేసింది. సంబంధిత ఫైలును ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆమోదానికి తాజాగా పంపింది. సీఎం ఆమోదం తర్వాత మార్గదర్శకాలు విడుదలయ్యే అవకాశముంది. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ పథకం కింద నెట్‌వర్క్ ఆసుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.వెయ్యి కోట్ల వరకు పేరుకుపోయాయి. దీంతో నెట్‌వర్క్ ఆసుపత్రులు ఈ నెల 16 నుంచి సమ్మెకు వెళ్లాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నెల 10న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ధర్నాకు పిలుపునిచ్చాయి. అంబులెన్సులు, 2 వేల మంది రోగులు కూడా ఈ ధర్నాలో పాల్గొనేలా 220 నెట్‌వర్క్ ఆసుపత్రులు ఏర్పాట్లు చేస్తున్నాయి. దీంతో ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ రోగులు మరింత ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది. ఈ ధర్నాను విరమించేలా చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల నుంచి భాగస్వామ్యం కింద వారి నుంచి వాటా తీసుకోవడమే మేలన్న భావనలో సర్కారు ఉంది. త్వరలోనే దీనిపై మార్గదర్శకాలు రానున్నాయి. వాటా సొమ్ము చెల్లిస్తే బకాయిలు ఉండే అవకాశం ఉండదు.

ఉద్యోగుల్లో అసంతృప్తి..

ఈహెచ్ఎస్ పథకం కింద నగదు రహిత వైద్యం అందిస్తున్నా, ఉద్యోగులు ఏ మాత్రం సంతృప్తిగా లేరు. కొన్ని రకాల ఆపరేషన్లు తప్ప ఇతర వైద్య సేవలు అందించడంలో ఆసుపత్రులు ఘోరంగా విఫలమయ్యాయి. దీంతో ఉద్యోగులు, జర్నలిస్టులు ఆగ్రహంతో ఉన్నారు. దీనిపై సర్కారుకు ఫిర్యాదులు వెళ్లాయి. ఈ నేపథ్యంలో పథకంలో ఉద్యోగుల భాగస్వామ్యం అవసరమని సర్కారు నిర్ణయించింది. ఈ మేరకు టీఎన్‌జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కారెం రవీందర్‌రెడ్డి గతంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో సమావేశమయ్యారు. శుక్రవారం కూడా మంత్రి ఈటలతో చర్చించినట్లు సమాచారం.

5.5 లక్షల మందికి లబ్ధి

ఈజేహెచ్ఎస్ పథకం ప్రారంభమైన సమయంలో ఉద్యోగులు కూడా తమ వాటాగా కొంత చెల్లిస్తామని సర్కారు విన్నవించినా, ఉచిత సేవలే ప్రారంభించారు. ఆరోగ్యశ్రీ ట్రస్టులో కలపకుండా ప్రత్యేకంగా ఈజేహెచ్ఎస్ పథకాన్ని ఏర్పాటు చేశారు. ఆరోగ్యశ్రీలో లేనటువంటి అనేక జబ్బులకు కూడా ఈజేహెచ్ఎస్ పథకంలో అమలు చేస్తున్నారు. ఈ పథకం కింద దాదాపు 5.5 లక్షల మంది ఉద్యోగులు, పింఛన్‌దారులు లబ్ధి పొందుతున్నారు. రాష్ట్రంలో 236 ప్రైవేటు నెట్‌వర్క్ ఆసుపత్రులు, 96 ప్రభుత్వ నెట్‌వర్క్ ఆసుపత్రులు పనిచేస్తున్నాయి. వీటికి తోడు మరో 67 డెంటల్ నెట్‌వర్క్ ప్రైవేటు ఆసుపత్రులు కూడా ఉన్నాయి. ఆయా ఆసుపత్రుల్లో 800 రకాల వ్యాధులకు వైద్యం చేస్తారు. దాదాపు 300 నుంచి 400 రకాల వ్యాధులకు ఆపరేషన్లు కూడా చేస్తుంటారు.

నిర్లక్ష్యం వహిస్తున్న ఆసుపత్రులు!

ప్రభుత్వం నెట్‌వర్క్ ఆసుపత్రులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో ఆసుపత్రులు ప్రభుత్వ ఉద్యోగులకు సాధారణ వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. శస్త్రచికిత్సల వరకు మాత్రమే పరిమితమవుతున్నాయి. ఇటీవల డయాలసిస్ సేవలను నిలిపేశారు. దీంతో ఆసుపత్రుల తీరుపై ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి చెలరేగింది. నగదు రహిత సేవలకు వచ్చే వారిని గౌరవప్రదంగా చూడట్లేదన్న విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో చివరకు ఉద్యోగుల నుంచి వాటా వసూలు చేయాలన్న నిర్ణయానికి సర్కారు వచ్చింది. 5.5 లక్షల మంది ఉద్యోగుల నుంచి వసూలు చేస్తే ఏడాదికి రూ. 330 నుంచి రూ. 660 కోట్ల వరకు వసూలు కానుంది. అంటే ఉద్యోగులే తమ వైద్యానికి అయ్యే ఖర్చును భరిస్తారన్నమాట.

టీఆర్ఎస్ సభ్యత్వాలు 70 లక్షలకుపైనే..

- నేటితో ముగియనున్న గడువు
- గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు
- నెలాఖరులోగా జీహెచ్ఎంసీ, ఎన్నారై కమిటీలు
- కార్యకర్తల జీవితబీమా ప్రీమియం రూ.11.21 కోట్లు చెల్లింపు

సాక్షి, హైదరాబాద్: సభ్యత్వ నమోదులో గులాబీ గుబాళించింది. రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షలకుపైగా సభ్యత్వాలు నమోదైనట్లు టీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. సభ్యత్వనమోదుకు మంచి స్పందన లభించిందని పేర్కొన్నాయి. సభ్యత్వ నమోదు జిల్లాల్లో జూలై నెలాఖరుతోనే ముగిసినా, జీహెచ్ఎంసీ, ఎన్నారై శాఖల్లో శనివారం(నేడు) తెరపడనుంది. ఈ కార్యక్రమాన్ని జూన్ 27న పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా కనీసం కోటిమందిని సభ్యులుగా చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించారు. దీనికి అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా ఇన్‌చార్జీలను నియమించారు. జూలై 20లోగా సభ్యత్వ నమోదు పూర్తి చేసి గ్రామ, మండల స్థాయిలో సామాజిక సమతుల్యతను పాటిస్తూ పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని కేసీఆర్ ఆదేశించారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారకరామారావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ వస్తున్నారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి కనీసం 50 వేల మందిని సభ్యులుగా చేర్చుకోవాలని లక్ష్యం నిర్దేశించారు.

కేసీఆర్, ఎర్రబెల్లి నియోజకవర్గాలు టాప్

సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌తోపాటు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నియోజకవర్గం పాలకుర్తిలో అత్యధికంగా సభ్యత్వాలు నమోదయ్యాయి. వీటిల్లో 70 వేలకుపైగా సభ్యత్వాలు నమోదయ్యాయి. అయితే, జీహెచ్ఎంసీ పరిధిలోని జూబ్లీహిల్స్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, ఎల్‌బీనగర్ మినహా కొన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం మొక్కుబడిగా సాగింది. టీఆర్ఎస్ ఎన్నారై విభాగం కూడా 40కి పైగా దేశాల నుంచి ఆన్‌లైన్‌లో సభ్యత్వాలను సేకరించింది. జీహెచ్ఎంసీతోపాటు ఎన్నారైల సభ్యత్వ నమోదు గడువును ఆగస్టు పది వరకు పొడిగిస్తున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. కాగా, ప్రస్తుతం గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీల నిర్మాణం దాదాపు పూర్తయింది. మున్సిపల్ ఎన్నికల తర్వాత పట్టణ కమిటీలు, జీహెచ్ఎంసీ పరిధిలోని నియోజకవర్గాలు, కొత్త ఎన్నారై శాఖలను ఈ నెలాఖరులోగా ఏర్పాటు చేయనున్నారు.

70 శాతం డిజిటలైజ్..

సభ్యత్వం ప్రస్తుతం 70 లక్షలు దాటి ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. కార్యకర్తల వివరాలను 70 శాతం మేర డిజిటలైజ్ చేశారు. సభ్యత్వ నమోదు ద్వారా రూ.17 కోట్ల ఆదాయం సమకూరి ఉంటుందని అంచనా. 50 లక్షల మంది కార్యకర్తలకు రూ.2 లక్షల జీవిత బీమా సౌకర్యాన్ని కల్పిస్తూ యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీకి రూ.11.21 కోట్లు ప్రీమియంగా చెల్లించారు. సభ్యత్వ నమోదు తుదిలెక్కలు తేలిన తర్వాత మిగతా కార్యకర్తలకు కూడా బీమా సౌకర్యం కల్పిస్తూ ప్రీమియం చెల్లిస్తారు. ఆన్‌లైన్‌లో సభ్యత్వ నమోదుకు ప్రత్యేక యాప్‌ను రూపొందించడంతోపాటు ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేశారు.

తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడి నుంచైనా రేషన్

ఢిల్లీ నుంచి ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించిన కేంద్ర మంత్రి రాంవిలాస్ పాశ్వాన్

సాక్షి, హైదరాబాద్: ఇకపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలోకి వచ్చే రేషన్ కార్డుదారులు రెండు రాష్ట్రాల్లో ఎక్కడినుంచైనా రేషన్ తీసుకునే విధానం శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చింది. 'ఒకే దేశం-ఒకే కార్డు' పేరుతో ఈ కొత్త విధానాన్ని శుక్రవారం కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజాపంపిణీ శాఖ మంత్రి రాంవిలాస్ పాశ్వాన్ ఢిల్లీ నుంచి ఆన్‌లైన్ ద్వారా ఆదర్శనగర్ న్యూ ఎంఎల్ఏ క్వార్టర్స్‌లోని రేషన్ దుకాణంలో ప్రారంభించారు. పంజాగుట్టలోని ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన ఈశ్వరరావు జాతీయ పోర్టబిలిటీ విధానం ద్వారా పౌరసరఫరాల శాఖ కమిషనర్ అకున్ సబర్వాల్ సమక్షంలో 5 కిలోల బియ్యాన్ని తీసుకున్నాడు. ఈ సందర్భంగా బియ్యం నాణ్యతపై కేంద్ర మంత్రి పాశ్వాన్ ఆరా తీయగా దీనిపై కమిషనర్ స్పందిస్తూ 2018 ఏప్రిల్ 1 నుంచి తెలంగాణలో పోర్టబిలిటీ అమలులో ఉందన్నారు. తెలంగాణ లో ఉత్పత్తి అయిన బియ్యాన్ని ఇక్కడే సరఫరా చేస్తున్నామని, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు కూడా ఎఫ్‌సీఐ ద్వారా బాయిల్డ్ రైస్‌ను పంపిస్తున్నామన్నారు. బియ్యం నాణ్యత విషయంలో రాజీపడటం లేదని, దీనికోసం ప్రత్యేక నాణ్యతా విభాగం ఉందని తెలిపారు. అనంతరం కమిషనర్ మీడియాతో మాట్లాడుతూ.. ఇకపై జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలోని రేషన్ లబ్ధిదారులు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడనుంచైనా సరుకులు తీసుకోవచ్చని తెలిపారు. రెండు రాష్ట్రాల వారి వివరాలను ఈపాస్ యంత్రాలకు ఎన్ఐసీ సాయం తో అనుసంధానం చేశామని తెలిపారు. దీంతో ఆంధ్ర వారు ఇక్కడికి వచ్చి వివరాలు నమోదు చేయాల్సిన అవసరం లేకుండానే వేలిముద్ర వేసైనా, ఐరిస్ ద్వారా అయినా సరుకులు తీసుకోవచ్చన్నారు. ఆహార భద్రత చట్టం ఎన్ఎఫ్ఎస్ఏ పరిధిలో జారీచేసిన కార్డులకే జాతీయ పోర్టబిలిటీ విధానం వర్తిస్తుందని వెల్లడించారు.

ఏపీకి చెందిన లబ్ధిదారుడికి బియ్యం అందజేస్తున్న అకున్ సబర్వాల్

తలసీమియా, కిడ్నీ రోగులకూ పింఛన్లు!

- ఇచ్చేందుకు ప్రభుత్వం యోచన: మంత్రి ఈటల
- 10 వేల మంది తలసీమియా రోగులకు ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నాం
- తలసీమియా సికిల్ సెల్ సొసైటీ నూతన భవనం ప్రారంభోత్సవం

సాక్షి, హైదరాబాద్: తలసీమియా, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పింఛన్లు ఇవ్వాలన్న యోచనలో ప్రభుత్వం ఉందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని శివరాంపల్లిలో నాలుగు అంతస్తులు, 30 వేల చదరపు అడుగుల వైశాల్యంలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన తలసీమియా సికిల్ సెల్ సొసైటీ భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఈటల మాట్లాడుతూ తలసీమియా, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పింఛన్ సహా బస్సు చార్జీలు ఇవ్వాలని ఆలోచిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 10 వేల మంది తలసీమియా రోగులకు ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేస్తున్నామన్నారు. మొబైల్ లేబొరేటరీల ద్వారా గంటలో 200 పరీక్షలు చేసే పరిస్థితి తీసుకొచ్చామన్నారు. తలసీమియా రోగులకు ఆరోగ్యశ్రీలో ఇచ్చే ప్యాకేజీ ధరను పెంచే విషయాన్ని పరిశీలిస్తామన్నారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రిని తాను కలిసినప్పుడు కూడా ప్రభుత్వం మార్వాడీ కొట్టులాగా లాభనష్టాల పట్టికలా చూసుకోవద్దని పేర్కొన్నట్లు తెలిపారు. తలసీమియా వంటి వ్యాధిగ్రస్తులకు సేవ చేయడంలో తలసీమియా సికిల్ సెల్ సొసైటీ చేస్తున్న కృషిని అభినందించారు. ఇలాంటి వాటి విషయంలో ప్రజల భాగస్వామ్యం లేకుండా అన్నీ ప్రభుత్వమే చేసే పరిస్థితి ఉండదన్నారు. నల్లగొండ జిల్లాలో చాలా మంది ఫ్లోరైడ్ బారినపడి కిడ్నీ వ్యాధులకు గురైన నేపథ్యంలో అందరికీ సురక్షిత తాగునీరు అందించేందుకు ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. విద్యార్థిగా తాను సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో దొడ్డు బియ్యం తో కూడిన పురుగుల అన్నం, నీళ్లచారు తిని ఎన్నో కష్టాల మధ్య చదివానన్నారు. అందుకే తాను ఆర్థిక మంత్రి అయిన వెంటనే సీఎంతో చర్చించి సన్నబియ్యం హాస్టల్ విద్యార్థులకు అందేలా కృషి చేశానన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, శ్యామ్ సుందర్‌లోయా, వసుధా ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు, స్పిర్చు వల్ సైంటిస్ట్ వీఎస్ ఆర్ మూర్తి, శ్రీకృష్ణా జ్యువెలరీ ప్రొప్రయిటర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. సొసైటీ అధ్యక్షుడు చంద్రకాంత్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు కొత్తపల్లి రత్నావళి, కార్యదర్శి డాక్టర్ సుమన్ జైన్, జాయింట్ సెక్రటరులు అతిథులకు స్వాగతం పలికారు.

2,500 మందికి వైద్యం అందించాం..

తలసీమియా సికిల్ సెల్ సొసైటీలో ఉచితంగా రక్తదానం, మందులు అందిస్తున్నామని సొసైటీ అధ్యక్షుడు చంద్రకాంత్ అగర్వాల్ తెలిపారు. ఇప్పటికే 2,500 మంది చిన్నారులకు తలసీమియా చికిత్స అందించినట్లు చెప్పారు. ఇప్పటివరకూ హైదరాబాద్‌లోని ఛత్తాబజార్‌లో తలసీమియా రోగులకు సేవలందించామని, ఇక నుంచి కొత్త భవనంలో సేవలందిస్తామన్నారు. ఈ సభలో చేవేళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డితోపాటు రత్నావళి తదితరులు ప్రసంగించారు. ఈ భవనంలో సొసైటీ కార్పొరేట్ ఆఫీసు, కమలా హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్, బి.నారాయణ్‌దాస్ శ్యామ్ సుందర్ లోయా క్యూర్, తలసీమియా వెల్ఫేర్ ట్రస్ట్, వి.వెంకయ్య మెమోరియల్ బ్లడ్ బ్యాంక్, బి.కృష్ణారావు అండ్ చంద్రకళ డయాగ్నస్టిక్ సర్వీస్ అందుబాటులోకి రానున్నాయి.

దైవదర్శనానికి వెళుతూ..

- ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన కారు
- ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృతి
- ప్రకాశం జిల్లాలో ఘోర ప్రమాదం
- మృతులు తెలంగాణవాసులు

శుక్రవారం ఏపీలోని ప్రకాశం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

గుడ్లూరు/కరీంనగర్ క్రైం: ఆగి ఉన్న లారీని కారు ఢీకొనడంతో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు వ్యక్తులు దుర్మరణం చెందారు. పుణ్యక్షేత్రాలను దర్శించడానికి కారులో బయలుదేరిన వీరిని మార్గమధ్యలో మృత్యువు కబళించింది. శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా గుడ్లూరు మండలంలోని జాతీయ రహదారిపై ఈ ఘోర ప్రమాదం జరిగింది. మృతులంతా తెలంగాణవాసులు. అతివేగం, నిద్రమత్తు కారణంగా ఈ ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో వంగపల్లి వంశీ (38), అపర్ణ (35) దంపతులు ఐటీ ఉద్యోగులు. వీరికి ఇద్దరు కుమారులు అద్యత్ (8), క్రిషాన్ (6) ఉన్నారు. వంశీ తన కుటుంబ సభ్యులు అత్తమామలతో కలసి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లాలనుకున్నాడు. హైదరాబాద్ నుంచి తిరుపతికి రైలు రిజర్వేషన్ కూడా చేయించుకున్నాడు. కరీంనగర్‌లో ఉండే వంశీ అత్తమామలు కొంపల్లి మల్‌హల్ రావు (67), లీల (63) తిరుపతి వెళ్లేందుకు గురువారం రాత్రికే హైదరాబాద్ చేరుకున్నారు. వీరంతా కలసి శుక్రవారం వరలక్ష్మి వ్రతం కావడంతో దుర్గమ్మ దర్శనం చేసుకుంటే బాగుంటుందని చర్చించుకున్నారు. దీంతో రైలు ప్రయాణం విరమించుకొన్నారు. ముందుగా విజయవాడ వెళ్లి అక్కడ నుంచి తిరుమలకు వెళ్లాలని నిశ్చయించుకున్నారు. వంశీ దంపతులు, పిల్లలు అత్తమామలు ఆరుగురు కలసి తమ కారులో విజయవాడకు బయలుదేరారు. శుక్రవారం ఉదయం కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. తిరుమలకు వెళ్తూ మార్గం మధ్యలో శ్రీకాళహస్తి ఆలయాన్ని కూడా సందర్శించి వెళ్దామని భావించారు. శ్రీకాళహస్తికి వెళ్తుండగా శుక్రవారం మధ్యాహ్నం ప్రకాశం జిల్లా గుడ్లూరు మండలం మోచెర్ల వద్దకు వచ్చే సరికి వేగంగా వస్తున్న వీరి కారు జాతీయ రహదారిపై ముందు ఆగి ఉన్న పార్శిల్ సర్వీసు లారీని ఢీ కొట్టింది. తీవ్ర గాయాలైకొన ఊపిరితో ఉన్న వంశీ పెద్ద కుమారుడు అద్యత్‌ను రోడ్డు సేఫ్టీ సిబ్బంది వెంటనే నెల్లూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు కొద్దిసేపటికే మృతిచెందాడు. మృతుడు వంశీ హైదరాబాద్‌లోని కానాజీగూడలోని ఆర్ఆర్ కాంప్లెక్స్‌లోని ఫ్లాట్ నంబరు 103లో నివాసం ఉంటున్నారు. న్యాయశాఖ విశ్రాంత ఉద్యోగి మల్‌హల్‌రావు, లీల దంపతులు కరీంనగర్‌లోని భాగ్యనగర్‌లోని మంగమ్మతోటలో నివాసం ఉంటున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు.

నిద్రమత్తు.. అతివేగం వల్లే ప్రమాదం

గురువారం రాత్రి నుంచి వంశీ ఒక్కడే విశ్రాంతి లేకుండా కారు నడుపుతున్నాడు. అతివేగం, నిద్రమత్తు వలనే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన తరువాత స్పీడ్ మీటర్ 140 కి.మీ వద్ద ఆగిపోయింది. కారు ఎక్కడా బ్రేక్ కూడా వేసిన ఆనవాళ్లు లేవు. డ్రైవర్ నిద్రపోతున్న విధంగా సీట్‌లోనే ఉండటంతో నిద్రమత్తు, అతివేగం వలనే ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. సీట్ బెల్టు పెట్టుకుని, బెలూన్‌లు బయటకు వచ్చినా ఒక్కరూ ప్రాణాలతో మిగలని పరిస్థితి. ప్రమాదాన్ని చూసి స్థానికులు సైతం కంట తడి పెట్టుకున్నారు.

ఓయూ ఆధ్వర్యంలోనే పీజీ ప్రవేశాలు

- పీజీ ప్రవేశ పరీక్షల్లో 95.88 శాతం మంది అర్హత
- పరీక్షల ఫలితాలు వెల్లడించిన ఉన్నత విద్యా మండలి చైర్మన్
- 13 నుంచి ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రారంభం
- 16 నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్.. 18 నుంచి వెబ్ ఆప్షన్లు
- కన్వీనర్ కోటాలో 30,884 సీట్లు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల పరిధిలోని ప్రైవేటు పీజీ కాలేజీలు, యూనివర్సిటీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్టు (సీపీజీఈటీ) ఫలితాలు శుక్రవారం విడుదల అయ్యాయి. ఇందులో 95.88 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఫలితాలను శుక్రవారం ఉన్నత విద్యా మండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి విడుదల చేశారు. పీజీ, పీజీ డిప్లొమా కోర్సులు మొత్తం 60 ఉండగా, 53 కోర్సుల్లో ప్రవేశాలకు ఓయూ జూలై 8 నుంచి 20 వరకు నిర్వహ

కేరళలో వరద విలయం

శుక్రవారం వరద నీటితో నిండిపోయిన కొచ్చి విమానాశ్రయం రన్‌వేలు

- వర్ష బీభత్సానికి 35 మంది మృతి
- కొండచరియలు విరిగిపడి 40 మంది గల్లంతు
- కోచి విమానాశ్రయం మూసివేత
- కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రలో 47కి చేరిన మృతులు

చెన్నై/తిరువనంతపురం/బెంగళూరు/సాక్షి ముంబై: ఏకధాటిగా కురుస్తున్న వానలతో దక్షిణాది రాష్ట్రాలతోపాటు మహారాష్ట్ర విలవిల్లాడుతున్నాయి. కేరళలో వరదలతో గత మూడు రోజుల్లో 35 మంది చనిపోగా మలప్పురం, వయనాడ్ జిల్లాల్లో కొండ చరియలు విరిగిపడిన రెండు ఘటనల్లో సుమారు 40 మంది శిథిలాల్లో చిక్కుకుని ఉండవచ్చని భావిస్తున్నారు. రాష్ట్రంలో కొండచరియలు విరిగిపడిన ఘటనలు 25 వరకు నమోదయ్యాయి. అధికార యంత్రాంగం సుమారు 64 వేల మందిని 738 సహాయక శిబిరాలకు తరలించింది. వయనాడ్ జిల్లా మెప్పడి, మలప్పురం జిల్లా నిలాంబర్‌లో నష్టం తీవ్రత ఎక్కువగా ఉందని కేరళ సీఎం విజయన్ తెలిపారు. వరద తీవ్రతకు మెప్పడిలోని పుత్తుమల టీ ప్లాంటేషన్ నామ రూపాల్లేకుండా పోయిందని, అందులో చిక్కుకున్న 40 మందిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆర్మీ తెలిపింది. ఇప్పటి వరకు 9 మృతదేహాలు బయటపడగా మరో 9 మందిని రక్షించామని పేర్కొంది. ఈ ప్రాంతంలో సుమారు 70 ఇళ్లు ధ్వంసమయ్యాయని అంచనా. మలప్పురం జిల్లాలోని కొండప్రాంత కవలపర గ్రామంలోని 40 ఇళ్లు కొట్టుకుపోయాయి. ఈ ఘటనలో ఏడుగురు గల్లంతయ్యారు. ఇప్పటివరకు మూడు మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు తెలిపారు. అయితే, నష్టం ఎక్కువగానే ఉంటుందని భావిస్తున్నారు. పలక్కడ్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో 30 సెం.మీ. నుంచి 39 సెం.మీ. వరకు వర్షపాతం నమోదైంది. పెరియార్ నది పొంగుతుండటంతో కొచ్చి విమానాశ్రయం రన్‌వే పైకి భారీగా వరద చేరింది. దీంతో కొచ్చి విమానాశ్రయాన్ని శుక్రవారం రాత్రి నుంచి ఆదివారం మధ్యాహ్నం 3 గంటల వరకు మూసివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కొచ్చికి వచ్చే విమానాలను తిరువనంతపురం విమానాశ్రయానికి మళ్లిస్తున్నారు. కొండప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాల్సిందిగా యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసింది. రైల్వే శాఖ పలు సర్వీసులను రద్దు చేసింది. రాష్ట్రంలోని 14 జిల్లాలకు గాను వయనాడ్, మలప్పురం, కన్నూర్, ఇడుక్కి తదితర 9 కొండ ప్రాంత జిల్లాల్లో రెడ్ అలెర్ట్ జారీ చేశారు. గత ఏడాది సంభవించిన వరదల్లో కేరళలో 400 మంది కిపైగా మరణించడం తెలిసిందే.

వయనాడ్‌లో ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీరు

వరదలో చిక్కుకున్న హిమాచల్ సీఎం కుమార్తె

హిమాచల్ సీఎం ఠాకూర్ కుమార్తె అవంతిక వరదల్లో చిక్కుకున్నారు. ఉడిపి జిల్లా మణిపాల్ వర్సిటీలో ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ చదువుతున్న అవంతిక స్నేహితులతో కలిసి బాదామికి బయలుదేరారు. వీరి బస్సు మలప్రభ నది వరదలో చిక్కుకుంది. దీంతో అవంతిక, ఆమె స్నేహితులు బస్సు దిగి వరద నీటిలోనే ముందుకు వెళ్లారు. హొసూరులో గ్రామస్తులు వారికి ఆశ్రయం కల్పించారు.

కేరళను ఆదుకోండి: రాహుల్

వర్షాలు, వరదలతో అతలాకుతలం అవుతున్న కేరళను ఆదుకోవాల్సిందిగా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ, ప్రధానిని కోరారు. వర్షాలకు కేరళలో పలు ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడుతున్న విషయాన్ని ఆయన ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. కావలసిన సహాయాన్ని అందిస్తామని మోదీ హామీ ఇచ్చినట్లు వయనాడ్ ఎంపీ ఆఫీస్ ట్విటర్ ఖాతాలో రాహుల్ పోస్ట్ చేశారు.

కర్ణాటకలో 12 మంది మృతి

కర్ణాటకలో భారీ వర్షాల కారణంగా జరిగిన వివిధ ఘటనల్లో 12 మంది మృతి చెందారని సీఎం యడియూరప్ప తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లోని 1.24 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. శుక్రవారం కొడగు జిల్లా కొరంగాల గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఎన్‌డీఆర్ఎఫ్, నేవీ బృందాలు సహాయక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయి.

తమిళనాడులో ఐదుగురు మృతి

తమిళనాడులో నీలగిరి, కోయంబత్తూరు జిల్లాల్లో వానల ఉధృతి కొనసాగుతోంది. నీలగిరి జిల్లాలో ధారాపాతంగా కురిసిన వర్షాలకు ఐదుగురు చనిపోయారు. లోతట్టు ప్రాంతాల్లోని 1,704 మందిని 28 సహాయక శిబిరాలకు తరలించామని అధికారులు తెలిపారు. దక్షిణ భారతంలోనే మునుపెన్నడూ లేనంతగా వర్షపాతం ఇక్కడ నమోదయింది. పర్యాటక ప్రాంతం అవలాంచిలో గత 72 గంటల్లో 2,136 మి.మీ. వర్షం కురిసింది.

కనువిందు చేసే ప్లాంటేషన్ కనుమరుగైంది

వయనాడ్ జిల్లాలో మెప్పడి సమీపంలోని పుత్తుమల టీ ప్లాంటేషన్‌లకు పెట్టింది పేరు. ప్రముఖ పర్యాటక ప్రాంతం కూడా. గురువారం సాయంత్రం వరకు ఈ ప్రాంతం.. లోయలు..ఎత్తైన కొండలు, చెట్లు.. కనువిందు చేసే పచ్చదనంతో కళకళలాడింది. అయితే, ఎడతెగని వర్షాలు, భారీగా కొండచరియలు విరిగిపడటంతో ఆ ప్రాంతమంతా పచ్చదనం బదులు ఇప్పుడు మట్టి, బురదతో నిండిపోయింది. కొండ శిఖరాలు సైతం చదునుగా మారాయి. చెట్లు కూకటి వేళ్లతో సహా నేలకొరిగాయి. ఇళ్లు, భవనాలు, గుడి, మసీదు తుడిచిపెట్టుకుపోయాయి. అక్కడ అసలు జనం ఉన్న ఆనవాళ్లే కనిపించకుండాపోయాయి. రెండు కొండల మధ్య నున్న సుమారు 100 ఎకరాల భూమి, ప్లాంటేషన్లు, భవనాలు, జనంతో కళకళలాడిన ఆ లోయ బురదతో నిండిపోయింది.

4 రాష్ట్రాల్లో 83 ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు

మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లోని వరద బాధిత ప్రాంతాల్లో 83 ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సహాయక, పునరావాస కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు హోం శాఖ తెలిపింది. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, కోస్ట్‌గార్డ్‌కు చెందిన 173 బృందాలకు వీరు అదనమని తెలిపింది.

మహారాష్ట్రలో మొత్తం 30 మంది మృతి

మహారాష్ట్రలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు 30 మంది మృతి చెందారని అధికారులు తెలిపారు. సాంగ్లి జిల్లాలో పడవ బోల్తా ప్రమాదంలో గల్లంతైన ఐదుగురి జాడ తెలియలేదని పేర్కొన్నారు. కొల్హాపూర్, సాంగ్లీ జిల్లాల్లో ముంపుప్రాంతాల నుంచి 2.52 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కర్ణాటకలోని ఆల్మట్టి డ్యాం నుంచి 4.50 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో కొల్హాపూర్‌లో వరద పరిస్థితి మెరుగయింది.

శుక్రవారం నాగ్‌పూర్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రూపంలో ఉన్న కొత్త రకం రాఖీలను చూపిస్తున్న ఓ మహిళ

అరుణ్ జైట్లీకి తీవ్ర అస్వస్థత

- ఎయిమ్స్‌లో చికిత్స; ఆసుపత్రికి వెళ్లిన మోదీ, అమిత్ షా

న్యూఢిల్లీ: బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ శుక్రవారం తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది తలెత్తడంతో ఉదయం ఆయన ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)లో చేరారు. వెంటనే ఐసీయూలో చేర్చుకున్న వైద్యులు చికిత్స ప్రారంభించారు. హృదయం, మూత్రపిండాలు తదితర పలు విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు చికిత్స అందించారు. జైట్లీ అస్వస్థత వార్త తెలియగానే ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా ఎయిమ్స్‌కు వెళ్లి జైట్లీ ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుంచి తెలుసుకున్నారు. అనంతరం శుక్రవారం సాయంత్రం ఎయిమ్స్ మెడికల్ బులెటిన్ విడుదల చేసింది. 'ప్రస్తుతం జైట్లీ గుండె స్థిరంగా కొట్టుకుంటోంది. కీలక అవయవాలకు రక్త ప్రసరణ బావుంది. ఆయనను ఐసీయూలో వైద్యుల పర్యవేక్షణలో ఉంచాం' అని ఎయిమ్స్ ఆ ప్రకటనలో పేర్కొంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆరోగ్య శాఖ మంత్రి హర్షవర్ధన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, బీజేపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా తదితరులు ఆసుపత్రికి వచ్చి జైట్లీ ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. వృత్తిపరంగా న్యాయవాది అయిన జైట్లీ.. మోదీ తొలి ప్రభుత్వంలో రక్షణ, ఆర్థిక మంత్రిత్వ శాఖలు నిర్వహించారు. ప్రభుత్వానికి ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో, విమర్శలను తిప్పికొట్టడంలో జైట్లీ ఎంతో క్రియాశీలకంగా ఉండేవారు. గతేడాది మే నెలలో ఆయనకు మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్స జరిగింది. ఎంతోకాలంగా ఆయన షుగర్ వ్యాధితో బాధపడుతున్నారు. అనారోగ్యం కారణంగానే ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లోనూ జైట్లీ పోటీ చేయలేదు.

బీజేపీ కొత్త ఎన్నికల ఇన్‌చార్జులు

న్యూఢిల్లీ: హరియాణా, ఢిల్లీ, మహారాష్ట్రల్లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆ రాష్ట్రాలకు ఎన్నికల ఇన్‌చార్జులను బీజేపీ నియమించింది. ఢిల్లీ ఎన్నికల ఇన్‌చార్జిగా కేంద్ర మంత్రి ప్రకాశ్ జవడేకర్, హరియాణాకు కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, మహారాష్ట్రకు పార్టీ జనరల్ సెక్రటరీ భూపేంద్ర యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు, జార్ఖండ్ ఎన్నికల ఇన్‌చార్జిగా పార్టీ ఉపాధ్యక్షుడు ఓపీ మాథుర్‌ను నియమించినట్లు ప్రకటనలో పేర్కొంది. హరియాణా, మహారాష్ట్ర, జార్ఖండ్‌లలో ఈ ఏడాది చివరలో, ఢిల్లీలో 2020లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఢిల్లీ మినహా మూడు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉండగా, వాటిని నిలబెట్టుకోవడమే కాకుండా, ఢిల్లీలో పార్టీ జెండా ఎగురవేయాలనే సంకల్పంతో పార్టీ అధినాయకత్వం ఉంది. ఈ నేపథ్యంలో సీనియర్ నేతలను పార్టీ ఆయా రాష్ట్రాలకు ఇన్‌చార్జులుగా నియమించింది.

ఏ ప్రాణినీ చంపలేను: మోదీ

న్యూఢిల్లీ: డిస్కవరీ చానెల్‌లో సోమవారం ప్రసారమయ్యే 'మ్యాన్ వర్సెస్ వైల్డ్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ కనిపించనుండటం తెలిసిందే. ఆ కార్యక్రమానికి సంబంధించిన మరో టీజర్ శుక్రవారం విడుదలైంది. ఈ కార్యక్రమం షూటింగ్ ఉత్తరాఖండ్‌లోని జిమ్ కార్బెట్ జాతీయ పార్కులో జరిగింది. ఈ కార్యక్రమంలో తరచూ సాహసాలు చేస్తూ కనిపించే ఎడ్వర్డ్ మైఖేల్ గ్రిల్స్ (బేర్ గ్రిల్స్).. తాజా వీడియో టీజర్‌లో పులి నుంచి కాపాడుకునేందుకు ఓ బల్లెంను మోదీకి ఇస్తారు. దీనికి మోదీ స్పందిస్తూ 'నేను చిన్నప్పటి నుంచి పెరిగిన జీవన విధానం.. ఓ ప్రాణిని చంపడానికి నన్ను అనుమతించదు. కానీ మీరు బలవంతం చేస్తున్నందువల్ల నేను ఈ బల్లెంను పట్టుకుంటున్నాను' అని చెప్తారు. ఇంకా మోదీ మాట్లాడుతూ 'మనం ఈ ప్రదేశాన్ని ప్రమాదకరమైన ప్రాంతమని అనుకోకూడదు. మనం ప్రకృతికి విరుద్ధంగా వెళితే అంతా ప్రమాదకరంగానే మారుతుంది. మనుషులు కూడా ప్రమాదకారులుగా మారారు. అయితే మనం ప్రకృతికి సహకరిస్తే, ప్రకృతి కూడా మనకు సహకరిస్తుంది' అని అంటారు. ఇండియాను శుభ్రంగా మార్చడంపై జరుగుతున్న కృషి గురించి గ్రిల్స్ అడగ్గా, 'వేరెవరో బయటి నుంచి వచ్చి నా దేశాన్ని శుభ్రం చేయలేరు. భారతీయులే భారత దేశాన్ని శుభ్రం చేస్తారు. వ్యక్తిగత శుభ్రత భారతీయుల సంస్కృతిలోనే ఉంది. సామాజిక శుభ్రతను కూడా మేం అలవాటు చేసుకోవాల్సి ఉంది. దీనిపై మహాత్మా గాంధీ ఎంతో కృషి చేశారు. ఇప్పుడు మేం దీనిలో మంచి ఫలితాలను సాధిస్తున్నాం. సామాజిక శుభ్రత అంశంలో భారత్ త్వరలోనే విజయం సాధిస్తుందని నేను నమ్ముతున్నాను' అని మోదీ ఈ వీడియోలో చెప్తారు.

అక్టోబర్ 31 నుంచి కొత్త యూటీలు

న్యూఢిల్లీ: దేశ తొలి హోం మంత్రి సర్దార్ పటేల్ జయంతి రోజైన అక్టోబర్ 31 నుంచి జమ్మూ కశ్మీర్, లడాఖ్‌లు కేంద్రపాలిత ప్రాంతాలు(యూటీ)గా మారనున్నాయి. జమ్మూ కశ్మీర్‌ను రెండుగా విభజించి, కేంద్రపాలిత ప్రాంతాలుగా మార్చే 'జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లు-2019'కి రాష్ట్రపతి శుక్రవారం ఆమోదం తెలిపారు. దీంతో ఇప్పటికే పార్లమెంటులో పాసయిన ఈ బిల్లు ఇప్పుడు చట్టంగా మారింది. ఈ చట్టం అక్టోబర్ 31 నుంచి అమలవుతుందంటూ హోం శాఖ ఓ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

'ప్రేమ నేరం కాదు'

జైపూర్: ప్రేమించుకోవడం నేరం కాదు... ప్రేమలో ఉంటే భయపడకండి - ప్రభుత్వం మీకు తోడుంది... ఇవేవో సినిమాల్లోని డైలాగులు కాదు. పరువు హత్యలను నియంత్రించేందుకు రాజస్తాన్ ప్రభుత్వం చేస్తున్న అవగాహనా కార్యక్రమంలోని వాక్యాలు. పరువు హత్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఓ చట్టాన్ని తయారు చేసింది. దీనిపై అవగాహన కల్పించడానికి రాజస్తాన్ పోలీసులు వినూత్న ప్రయోగాన్ని చేపట్టారు. తమ అధికారిక ట్విట్టర్ ఖాతాలో బాలీవుడ్ సినిమాకు చెందిన ఓ పాటను జత చేస్తూ పోస్ట్ పెట్టారు. పరువు హత్యలకు పాల్పడే వారికి జీవిత ఖైదును విధించేలా రాజస్తాన్ ప్రభుత్వం కొత్త చట్టాన్ని, సోమవారం నుంచి అమల్లోకి తెచ్చిన సంగతి తెలిసిందే.

రాముడి వారసులున్నారా?

న్యూఢిల్లీ: అయోధ్య రామమందిరం-బాబ్రీమసీదు భూ వివాదం కేసు రోజువారీ విచారణలో భాగంగా శుక్రవారం సుప్రీంకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. శ్రీరాముడి సంతతికి చెందిన రఘువంశం వారు అయోధ్యలో ఎవరైనా ఉన్నారా? అని రామ్‌లల్లా విరాజ్‌మాన్ తరపు న్యాయవాది పరాశరన్‌ను ప్రశ్నించింది. శ్రీరాముడికి, ఆయన జన్మస్థలానికి చట్టబద్ధత ఉందనీ, కాబట్టి ఆయన పేరుపై ఆస్తులు ఉండొచ్చనీ, పిటిషన్లు దాఖలు చేయొచ్చని పరాశరన్ వాదించారు. ఈ నేపథ్యంలో సీజేఐ జస్టిస్ రంజన్ గొగోయ్, జస్టిస్ ఎస్ఏ బాబ్డే, జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ ఎస్ఏ నజీర్‌ల రాజ్యాంగ ధర్మాసనం శుక్రవారం స్పందిస్తూ..'మేం ఉత్సుకతతోనే అడుగుతున్నాం. రఘువంశానికి చెందినవారు ఎవరైనా ఇంకా అయోధ్యలోనే నివాసం ఉంటున్నారా?' అని అడిగింది. దీంతో పరాశరన్ స్పందిస్తూ..'దీనికి సంబంధించి నా దగ్గర ఎలాంటి సమాచారం లేదు. త్వరలోనే వివరాలను మీ ముందు ఉంచుతాం' అని జవాబిచ్చారు. జన్మస్థలాన్ని చట్టబద్ధత ఉన్నవ్యక్తిగా ఎలా పరిగణిస్తారని కోర్టు ప్రశ్నించడంతో..' కేదర్‌నాథ్ ఆలయాన్నే తీసుకుంటే, అక్కడ ఎలాంటి విగ్రహం లేకపోయినా ప్రజలు పూజలు నిర్వహిస్తారు. కాబట్టి ఈ కేసులో జన్మస్థలాన్ని చట్టబద్ధత ఉన్న వ్యక్తిగా పరిగణించవచ్చు' అని పరాశరన్ తెలిపారు.

రోజువారీ విచారణ సాగుతుంది

అయోధ్య భూ వివాదం కేసులో ప్రస్తుతం జరుగుతున్న రోజువారీ విచారణ కొనసాగుతుందని కోర్టు స్పష్టం చేసింది. కోర్టు రోజువారీ విచారణ చేపట్టడంపై సున్నీ వక్ఫ్ బోర్డు, ఇతర ముస్లిం పిటిషనర్ల తరపు న్యాయవాది రాజీవ్ ధావన్ వ్యతిరేకించారు. ఇంతవేగంగా విచారణ జరపడం వల్ల సంబంధిత పత్రాలను అధ్యయనం చేసి విచారణకు సిద్ధం కావడం కష్టంగా ఉందని కోర్టుకు విన్నవించారు.

నేడే సీడబ్ల్యూసీ భేటీ

- నూతన అధ్యక్షుడి రేసులో మల్లికార్జున ఖర్గే, ముకుల్ వాస్నిక్

మల్లికార్జున ఖర్గే

ముకుల్ వాస్నిక్

సాక్షి ప్రతినిధి, న్యూఢిల్లీ: నాయకత్వలేమితో కొట్టుమిట్టాడుతున్న కాంగ్రెస్ పార్టీకి నూతన అధ్యక్షుడు ఎవరో మరికొన్ని గంటల్లో తెలియనుంది. లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాజయం అనంతరం పార్టీ అధ్యక్ష పదవికి రాహుల్ రాజీనామా చేయడం, ఆ తర్వాత నుంచి ఆ స్థానం ఖాళీగా ఉండటం తెలిసిందే. కొత్త సారథిని ఎన్నుకునేందుకు పార్టీ అత్యున్నత నిర్ణాయక మండలి అయిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) శనివారం భేటీ కానుంది. కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయడంపై ఓ ఉన్నతస్థాయి సన్నాహక సమావేశాన్ని శుక్రవారమే కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా ఇంట్లో నిర్వహించారు. ఏకే ఆంటోనీ, అహ్మద్ పటేల్, కేసీ వేణుగోపాల్ తదితర కాంగ్రెస్ ప్రధాన నాయకులు ఈ సమావేశానికి హాజరయ్యారు. నూతన సారథి రేసులో ఇద్దరి పేర్లే వినబడుతున్నాయి. వారిలో ఒకరు కర్ణాటకకు చెందిన, లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేతగా పనిచేసిన ఖర్గే కాగా, మరొకరు ముకుల్ వాస్నిక్.

ఖర్గేకే ఎక్కువ అవకాశం..

మల్లికార్జున ఖర్గే తదుపరి అధ్యక్షుడిగా నియమితులయ్యే అవకాశాలు అత్యధికంగా ఉన్నాయని విశ్వసనీయ వర్గాలు చెప్పాయి. ఆయనకు వయస్సు ఎక్కువగా ఉండటం తప్ప మరో ప్రతికూలత ఏదీ లేదు. ప్రస్తుతం 78 ఏళ్ల వయసున్న ఖర్గే.. లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేతగా ఉన్నప్పుడు బీజేపీని చేతనైన మేరకు సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. ఇక ముకుల్ వాస్నిక్ కూడా కొత్త అధ్యక్షుడిగా నియమితులయ్యే అవకాశం ఉందని కొందరు అంటున్నప్పటికీ, ఆయనకు ప్రతికూలతలు ఎక్కువగా ఉన్నాయి. ముకుల్ వాస్నిక్ సమర్థుడు కాడనీ, వివాదాలకు కేంద్ర బిందువని పార్టీ నాయకులే చాలా మంది ఫిర్యాదు చేశారు.

మళ్లీ రాజ్యసభకు మన్మోహన్ సింగ్

మాజీ ప్రధాని మన్మోహన్‌ను మరోసారి రాజ్యసభకు పంపేందుకు కాగ్రెస్ సిద్ధమైంది. బీజేపీ రాజస్తాన్ అధ్యక్షుడిగా ఉంటూ రాజ్యసభ ఎంపీ అయిన మదన్ లాల్ సైనీ ఇటీవలే కన్నుమూయడంతో ఆయన స్థానం ప్రస్తుతం ఖాళీ అయ్యింది. ఇప్పుడు రాజస్తాన్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో ఆ సీటు కాంగ్రెస్‌కు దక్కనుంది. మన్మోహన్ 1991 నుంచి ఈ ఏడాది జూన్ వరకు అస్సాం నుంచి రాజ్యసభ ఎంపీగా ఉన్నారు.

విదేశీ నిపుణులకు బ్రిటన్ 'వీసా'!

లండన్: పరిశోధనలు, నూతన ఆవిష్కరణలకు బ్రిటన్‌ను కేంద్రంగా మార్చేందుకు అక్కడి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ శాస్త్రవేత్తలను తమ దేశానికి ఆహ్వానించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఇందులోభాగంగా సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ రంగాల్లో విదేశీ నిపుణులకు వీసాల జారీ కోసం ఫాస్ట్ ట్రాక్ పద్ధతిని తీసుకురావాలని నిర్ణయించింది.

ఫిట్‌నెస్‌లో అభినందన్ పాస్

న్యూఢిల్లీ: పాకిస్తాన్ చెర నుంచి విడుదలైన ఐఏఎఫ్ వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ మళ్లీ విధుల్లోకి చేరేందుకు మార్గం సుగమమైంది. రాబోయే రెండు వారాల్లోగా అభినందన్ విధుల్లో చేరుతారని వాయుసేన వర్గాలు తెలిపాయి. అభినందన్‌కు వైద్య పరీక్షలు నిర్వహించిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏరోస్పేస్ మెడిసిన్, ఆయన మళ్లీ విధుల్లోకి చేరేందుకు ఫిట్‌గా ఉన్నారని చెప్పిందని వాయుసేన వర్గాలు తెలిపాయి.

ప్రార్థనలు.. ప్రశాంతం!

- కశ్మీర్‌లో శుక్రవారం ఆంక్షలను ఎత్తివేసిన ప్రభుత్వం
- భారత్-పాక్‌లు సిమ్లా ఒప్పందాన్ని అనుసరించాలి: గ్యుటెరస్

శ్రీనగర్/న్యూఢిల్లీ/ఐరాస/వాషింగ్టన్: కశ్మీర్‌లో ప్రార్థనలు చేసుకునేందుకు ప్రభుత్వం శుక్రవారం ఆంక్షలను తాత్కాలికంగా ఎత్తివేసింది. దీంతో చాలా ప్రాంతాల్లో ప్రజలు శాంతియుతంగా మసీదుల్లో ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోపోర్‌సహా కొన్నిచోట్ల అల్లరిమూకలు భద్రతాబలగాలపై రాళ్లు విసరగా, వారిని బలగాలు చెదరగొట్టాయి. కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి, ప్రత్యేక హోదా కల్పిస్తున్న ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం ఇటీవల రద్దుచేసిన సంగతి తెలిసిందే.

ఏచూరి, రాజాల అడ్డగింత..

కశ్మీర్‌లో పర్యటించేందుకు వచ్చిన సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజాలను పోలీసులు అడ్డుకున్నారు. శ్రీనగర్ విమానాశ్రయంలో దిగిన వీరిద్దరినీ అధికారులు తిరిగి ఢిల్లీకి విమానంలో పంపించారు. ఈ విషయమై సీతారాం ఏచూరి మాట్లాడుతూ..'శ్రీనగర్‌లోకి ఎవ్వరినీ అనుమతించరాదని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను పోలీసులు మాకు చూపించారు. భద్రతా కారణాల రీత్యా ఎవ్వరినీ అక్కడకు తీసుకెళ్లలేమని చెప్పారు. ఎన్ఎస్ఏ అజిత్ దోవల్ శుక్రవారం కూడా శ్రీనగర్‌లోని సున్నితమైన ప్రాంతాల్లో తన సహాయకులతో కలిసి పర్యటించారు. పలుచోట్ల కశ్మీరీలతో ముచ్చటించారు. అనంతరం సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులతో ఆయన సమావేశమయ్యారు.

సంయమనం పాటించండి: గ్యుటెరస్

జమ్మూకశ్మీర్ విషయంలో భారత్-పాకిస్తాన్‌లు సంయమనం పాటించాలని ఐక్యరాజ్యసమితి(ఐరాస) ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గ్యుటెరస్ కోరారు. ఐరాస మార్గదర్శకాలకు లోబడి సిమ్లా ఒప్పందం మేరకు ఇరుదేశాలు తమ సమస్యల్ని పరిష్కరించుకోవాలని సూచించారు. కశ్మీర్ సమస్యను మరో పక్షం జోక్యంలేకుండా ద్వైపాక్షిక చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని 1972లో భారత ప్రధాని ఇందిర, పాక్ అధ్యక్షుడు జుల్ఫీకర్ అలీ భుట్టో ఒప్పందంపై సంతకాలు చేశారు.

మా పాలసీ మారలేదు: అమెరికా

కశ్మీర్ విషయంలో తమ విధానంలో ఎలాంటి మార్పులేదని అమెరికా తెలిపింది. ఈ సమస్య పరిష్కారానికి భారత్-పాకిస్తాన్‌లు ప్రత్యక్ష చర్చలు ప్రారంభించడమే మార్గమని పునరుద్ఘాటించింది. కాగా, అమెరికా విదేశాంగ సహాయ మంత్రి జాన్ ఆగస్టు 11-17 మధ్య భూటాన్, భారత్‌లో పర్యటించనున్నారు. భారత్, పాకిస్తాన్‌లు తమ సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని వైనా శుక్రవారం పిలుపునిచ్చింది.

పాక్ భయపడుతోంది: విదేశాంగ శాఖ

కశ్మీర్‌లో భారత చర్యలు చూసి పాక్ భయపడుతోందనీ, ఆ ప్రాంతం అభివృద్ధి చెందితే ఇకపై ప్రజలను తప్పుదోవ పట్టించలేమని పాక్ ఆందోళన చెందుతోందని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రవీశ్ అన్నారు. కుల్‌భూషణ్ జాధవ్‌ను భారత రాయబారులు కలిసే అంశంపై తాము పాక్‌తో మాట్లాడుతున్నామన్నారు. మరోవైపు, జమ్మూ కశ్మీర్‌లోని అన్ని పంచాయతీలు, వార్డులు, మొహల్లాల్లోనూ స్వాతంత్ర్య దినోత్సవాలను నిర్వహిస్తామని బీజేపీ ప్రకటించింది.

ఆగ్రా జైలుకు కశ్మీర్ వేర్పాటువాదులు

కశ్మీర్‌లోని హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మియన్ ఖయ్యూంను పోలీసులు కశ్మీర్ లోయలోని జైలు నుంచి యూపీలోని ఆగ్రాకు తరలించారు. కశ్మీర్‌లో సమస్యలు సృష్టించగల వ్యక్తులను కేంద్రం ఇతర ప్రాంతాలకు తరలిస్తోంది. ఖయ్యూంతో పాటు 25 మంది వేర్పాటువాదులనుఆగ్రాకు తరలించగా, శుక్రవారం మరో 20 మందిని కశ్మీర్ నుంచి ఆగ్రా సెంట్రల్ జైలుకు తీసుకొచ్చారు. ముందు జాగ్రత్త చర్యగా వారిని పోలీసులు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రముఖ న్యాయవాదిగా పేరున్న ఖయ్యూం, వేర్పాటువాదులకు సంబంధించిన అనేక కేసులను వాదించారు.

కశ్మీర్‌లో శుక్రవారం ప్రార్థనలు ముగిశాక వీధుల్లో నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్తున్న స్థానికులు

ఫిట్‌నెస్‌లో అభినందన్ పాస్

న్యూఢిల్లీ: పాకిస్తాన్ చెర నుంచి

సాక్షి
శనివారం, ఆగస్టు, 10

సత్వర ఆచరణే కీలకం

జమ్మూ-కశ్మీర్‌కి ఉన్న ప్రత్యేక హక్కులు, అధికారాలను రద్దు చేయాలని, ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించాలని నిర్ణయించిన మూడురోజుల తర్వాత ఆ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ జాతినుద్దేశించి ప్రసంగించారు. దాదాపు 40 నిమిషాలు సాగిన ఆ ప్రసంగంలో సాధ్యమైనంత త్వరగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ, పరిస్థితులు చక్కబడ్డాక మళ్లీ రాష్ట్ర ప్రతిపత్తి, స్థానిక యువతకు విద్య, ఉద్యోగావకాశాలు వగైరాలు ప్రస్తావనకొచ్చాయి. ప్రభుత్వాలు ప్రకటించే ఏ విధాన నిర్ణయంపైన అయినా అనుకూల, ప్రతికూలతలు వ్యక్తం కావడం సర్వసాధారణం. ప్రస్తుత నిర్ణయం కశ్మీర్‌కి సంబంధించింది కనుక వాటి తీవ్రత అధికంగానే ఉంది. అయితే జమ్మూ-కశ్మీర్‌లో వర్తమాన స్థితిగతులెలా ఉన్నాయో, కేంద్రం తీసుకున్న చర్యలపై అక్కడి పౌరుల మనోభావాలెలా ఉన్నాయో, వారి స్పందనేమిటో తెలియడానికి మరికొంతకాలం పడుతుంది. పరిస్థితులన్నీ కుదుటపడి, ఇప్పుడు విధించిన ఆంక్షలన్నీ రద్దయ్యాక మాత్రమే అవి తెలిసే అవకాశం ఉంది. జనం కదలికలపై ఆంక్షలు విధించాక గత అయిదురోజులుగా సాధారణ ప్రజానీకం అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చానెళ్లలో వస్తున్న కథనాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఉన్న ఆంక్షల్ని క్రమేపీ సడలిస్తామని ఈ ప్రసంగంలో మోదీ హామీ ఇచ్చారు గనుక పరిస్థితులు త్వరలోనే కుదుటపడతాయని ఆశించాలి. వచ్చే సోమవారం బక్రీద్ పర్వదినం. ఈలోగానే అంతా చక్కబడితే సాధారణ ప్రజానీకం ఉత్సాహంగా పండుగ చేసుకోగలుగుతారు.

దేశ విభజన నాటినుంచీ కశ్మీర్‌పై కన్నేసిన పాకిస్తాన్ అక్కడ ఏదో విధంగా చిచ్చు రేపాలని ప్రయత్నిస్తూనే ఉంది. 35 ఏళ్లక్రితం కాంగ్రెస్ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరించిన అపసవ్య విధానాలు ఉగ్రవాదం వేళ్లూనుకోవడానికి తోడ్పడ్డాయి. ఇదే అదునుగా పాకిస్తాన్ తన కోరలు చాచడం మొదలుపెట్టింది. తదనంతరకాలంలో వచ్చిన ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు కూడా ఫలించకపోగా పరిస్థితులు మరింత వికటించడానికి కారణమయ్యాయి. భద్రతాబలగాలపై దాడులు, నిరవధిక ఉద్యమాలు, ఆందోళనలు యథావిధిగా సాగుతూనే వచ్చాయి. అంతర్గతంగా కశ్మీర్‌లో అధికారం చలాయించడానికి సంబంధించి ప్రధాన రాజకీయ పార్టీల మధ్య పోటీ ఉన్నా అంతర్జాతీయంగా కశ్మీర్ సమస్యలో మూడో పక్షం జోక్యాన్ని అవి గట్టిగా వ్యతిరేకిస్తూనే ఉన్నాయి. ఇప్పుడు రద్దు చేసిన రాజ్యాంగ అధికరణలు 370, 35ఏ వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగకపోగా అవి ఉగ్రవాదాన్ని, వేర్పాటువాదాన్ని విస్తరింపజేసేందుకు పాకిస్తాన్‌కు తోడ్పడ్డాయన్నది మోదీ అభియోగం. కనుక కేంద్రం ఈ సమస్య మూలాల్ని కొత్త కోణం నుంచి చూస్తున్నదని అర్థమవుతుంది. ఈ రెండు అధికరణల తొలగింపుతో పరిస్థితులు చక్కబడి, అభివృద్ధికి బాటలు పడతాయని ఆయన ఆశిస్తున్నారు. అక్కడ నీటిపారుదల ప్రాజెక్టులు, విద్యుత్ ప్రాజెక్టులు, రోడ్డు రవాణా తదితర మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యమిస్తామని ఆయన ఇచ్చిన హామీ అయినా... ఐఐటీ, ఐఐఎం లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఏర్పాటు చేస్తామని, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చేసిన వాగ్దానమైనా ఆచరణలోకొస్తే యువతకు ఎంతో మేలు కలుగుతుంది. ఇటీవలికాలంలో సివిల్ సర్వీసులకు జమ్మూ-కశ్మీర్ నుంచి ఎంపికవుతున్న యువత సంఖ్య ఎక్కువగానే ఉంది. అయితే అక్కడివారికి దేశంలోని ఇతర ప్రాంతాల్లో చదువుకునేందుకు ఇప్పుడు కల్పిస్తున్న అవకాశాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది. ఉపాధి కల్పించడంలోనూ ఆ దృక్పథమే ఉండాలి. అలాంటి చర్యలు ఈ దేశంలో తామూ భాగమేనన్న విశ్వాసాన్ని వారికి కలిగిస్తాయి.

కశ్మీర్ లోయలో ఇటీవలికాలంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు అందరికీ ఆందోళన కలిగిస్తూనే ఉన్నాయి. ప్రధాన స్రవంతి పార్టీల నేతలంతా ఈపాటికే ఈ సంగతి గ్రహించారు. మధ్యేవాద హురియత్ కాన్ఫరెన్స్ వంటి సంస్థలకే దిక్కుతోచని స్థితి ఏర్పడితే నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ), పీడీపీ వంటి పార్టీల గురించి చెప్పనవసరం లేదు. ఎన్‌సీ, పీడీపీలది స్వయంకృతం. అవి రెండూ గతంలో కేంద్రంతో తాము పోరాడుతున్నామని, రాష్ట్రానికి అవసరమైనవి సాధిస్తున్నామని చెప్పేందుకు ప్రయత్నించేవి. కానీ ఇటీవలికాలంలో ఆ పార్టీలు కేంద్రంలో ఎవరుంటే వారితో పొత్తు కుదుర్చుకోవడానికి, రాజీ పడేందుకు సిద్ధపడ్డాయి. ఎన్నికల్లో ప్రత్యర్థులుగా హోరాహోరీ సంఘర్షించిన పీడీపీ, బీజేపీలు ఎన్నికలయ్యాక కూటమిగా ఏర్పడి ప్రభుత్వాన్ని ఏర్పర్చటం వీటన్నిటికీ పరాకాష్ఠ. ఇదే సమయంలో ఐఎస్ వంటి ఉగ్ర సంస్థల జాడలు నేరుగా కనబడకపోయినా సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభావితులైనవారు అనేకులు ఈమధ్యకాలంలో సాయుధ బాట పట్టారు. ఈ నేపథ్యంలో కేంద్రం కఠిన చర్యలు తీసుకోవడం అవసరమని భావించింది. ఒక రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడదీయడమన్నది స్వాతంత్ర్యం వచ్చాక మొట్టమొదటిసారి జమ్మూ-కశ్మీర్ విషయంలోనే జరిగింది. సాధారణంగా ఇంత పెద్ద నిర్ణయం తీసుకునేటపుడు ప్రభుత్వాలు ఆ దిశగా ప్రజాభిప్రాయాన్ని మలిచేందుకు అవసరమైన రాజకీయ ప్రచారాన్ని ముమ్మరం చేస్తాయి. కానీ జమ్మూ-కశ్మీర్ రక్షణపరంగా సున్నితమైన ప్రాంతం. దాని సరిహద్దుల్లో పాకిస్తాన్, చైనా ఉన్నాయి. కనుకనే ఆ తరహా చర్య సమస్యాత్మకంగా మారే అవకాశం ఉందన్న సందేహం కేంద్రానికి కలిగి ఉండొచ్చు. అయితే తీసుకునే చర్య ఎలాంటిదైనా స్థానికులను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే దానికి సార్థకత చేకూరుతుంది. మెరుగైన ఫలితాలు వస్తాయి. ఏదేమైనా జనానికి మేలు కలిగించే భిన్న చట్టాల అమలు, భారీయెత్తున ఉద్యోగాల భర్తీ, మౌలికసదుపాయాల కల్పన, ఉన్నత శ్రేణి విద్యాసంస్థలు, క్రీడల కోసం శిక్షణ కేంద్రాలు వంటివి ఏర్పాటు చేస్తామన్న మోదీ వాగ్దానాలు సాధ్యమైనంత త్వరగా ఆచరణరూపం దాలిస్తే నిజంగానే నయా కశ్మీర్‌కు ఆ చర్యలు దోహదపడతాయి.

గ్రహం అనుగ్రహం

శ్రీ వికారి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు
శ్రావణ మాసం, తిథి శు.దశమి ప.1.14 వరకు, తదుపరి ఏకాదశి, నక్షత్రం జ్యేష్ఠ రా.2.29 వరకు, తదుపరి మూల
వర్జ్యం ఉ.8.01 నుంచి 9.35 వరకు
దుర్ముహూర్తం ఉ.5.43 నుంచి 7.24 వరకు
అమృతఘడియలు... సా.5.36 నుంచి 7.12 వరకు.

సూర్యోదయం : 5.44
సూర్యాస్తమయం: 6.26
రాహుకాలం : ఉ.9.00 నుంచి 10.30 వరకు
యమగండం : ప.1.30 నుంచి 3.00 వరకు

ఇమ్రాన్‌పై మోదీ యార్కర్

శేఖర్ గుప్తా

ఒకే ఒక్క చర్య.. 70 ఏళ్ల చరిత్రను తిరగరాసింది. దెబ్బతీయడం పాక్ వంతు.. దెబ్బ కాచుకోవడం భారత్ వంతు అనేలా సాగిన యథాతథస్థితి కశ్మీర్‌లో తల్లకిందులైంది. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా, భారత ప్రధాని నరేంద్రమోదీ పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ని పదునైన యార్కర్‌తో దెబ్బతీసేశారు. కశ్మీర్ సమస్యను ద్వైపాక్షిక సమస్య నుంచి అంతర్జాతీయ సమస్యగా మార్చాలని దశాబ్దాలుగా పాక్ చేసిన ప్రయత్నం ఇప్పుడు మోదీ చర్యతో రెండు దేశాల మధ్య అంతర్గత సమస్యగా మారిపోయింది. యథాతథ స్థితి ఇప్పుడు స్థానం మార్చుకుంది.దాన్ని అంగీకరించినా లేక నిర్లక్ష్యపు దాడులకు దిగినా పాక్ సాధించేదేమీ ఉండదు. కశ్మీర్ లోయలో ఆంక్షలు తొలగించాక ప్రజలు మూకుమ్మడిగా తిరుగుబాటు చేసి భారత సైనికులు లోయపై తమ పట్టు కోల్పోయేలా చేస్తారనే ఆశ మాత్రమే ప్రస్తుతం పాకిస్తాన్‌కు మిగిలి ఉంది.

పాకిస్తాన్ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ భారత ప్రధాని నరేంద్రమోదీ యార్కర్‌కు చిత్తయ్యారా? క్రికెట్ భాషలో చెప్పాలంటే ఇది నిజమేననిపిస్తోంది. ఇంతవరకు కశ్మీర్ విషయంలో పాకిస్తానే మొట్టమొదటగా పావులు కదుపుతూ వచ్చేది. దానికి భారత్ ప్రతిస్పందించేది. కానీ ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా భారత ప్రధాని మోదీ ఇంతవరకు సాగిన చరిత్రకు మంగళం పాడేశారు. అది ఎంత బలంగా తగిలిందంటే తగిన ప్రతిస్పందనకు కూడా సిద్ధం కాలేకపోయిన పాకిస్తాన్ ఏం జవాబు చెప్పాలో తెలీని అయోమయంలో పడిపోయింది. భారత రాజ్యాంగంలోని తమకు అర్థంకాని చిక్కులు, తికమకల గురించి పాక్ జాతీయ అసెంబ్లీలో గత వారం సభ్యులు ప్రదర్శించిన భావోద్వేగాలను స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు.

ఆర్టికల్ 370, ఆర్టికల్ 35-ఏపై భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో పాక్ చేష్టలుడిగి పోవడానికి అనేక కారణాలున్నాయి మరి. రాజ్యాంగాన్ని తరచుగా చాపచుట్టి, తిరగరాసే అలవాటు ప్రబలంగా ఉన్న పాక్ పాలకుడు భారతదేశంలో అలాంటి ఘటన జరగడాన్ని చూసి తట్టుకోలేకపోయారు. రాజ్యాంగాన్ని ధిక్కరించడంలో సాటిలేదనిపించుకున్న పాకిస్తాన్ ప్రస్తుత స్పందనకు మంచిన అభాస మరొకటి ఉండదు. రెండోది.. కశ్మీరీయులకు తాను చేసిన హామీలకు భారత్ కట్టుబడాల్సి ఉందని పాక్ ప్రస్తుతం అరచి గీపెడుతోంది. కానీ బహుళ, ద్వైపాక్షిక సమావేశాల్లో తాను చేసిన వాగ్దానాలన్నింటినీ ఉల్లంఘించడం అలవాటుగా పెట్టుకున్న పాక్ మరోవైపు భారత్ స్పందనపై ఇంతగా ఉలిక్కిపడటమే అతిపెద్ద రసాభాస.

అన్నిటికన్నా ముఖ్యమైన అంశం ఏదంటే సిమ్లా ఒప్పందాన్ని భారత్ ఉల్లఘించిందంటూ ఇమ్రాన్ ఖాన్ స్వయంగా ఆరోపణలకు దిగడమే. పైగా, ఫాస్ట్ బౌలింగ్‌లో నిష్ణాతుడైన ఇమ్రాన్ కొద్దిరోజుల క్రితమే వైట్‌హౌస్ నుంచి ప్రకటన చేస్తూ, కశ్మీర్ సమస్యను పరిష్కరించుకోవడంలో భారత్, పాక్ దేశాలు 70 ఏళ్లుగా విఫలమవుతూనే వచ్చాయని, కాబట్టి ఈ విషయంలో ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతుడైన మిస్టర్ ట్రంప్ మధ్యవర్తిత్వం వహించాలని కోరారు.

దాదాపు 31 ఏళ్ల చరిత్ర క్రమంలో (1971లో సిమ్లా ఒప్పందం.. 1999లో లాహోర్ ఒప్పందం 2004లో ఇస్లామాబాద్ ఒప్పందం వరకు) ఇరుదేశాల మధ్య జరిగిన అతి ముఖ్యమైన మూడు ద్వైపాక్షిక ఒప్పందాలు కాగితపు ముక్కల్లాగా తేలిపోయాయి. చేసుకున్న ఒప్పందాలను పాక్ నేతలందరూ స్వేచ్ఛగా తోసిపుచ్చుతూ వచ్చారు. లాహోర్, ఇస్లామాబాద్ డిక్లరేషన్లు సిమ్లా ద్వైపాక్షిక నిబద్ధతను మరోసారి నొక్కి చెప్పాయి. అయితే కశ్మీరును ద్వైపాక్షికంగా ఇరుదేశాలూ పరిష్కరించుకోలేవు కాబట్టి ట్రంప్ జోక్యం చేసుకోవాలని చెబుతూ బయటి ప్రపంచానికి చెప్పిన ఇమ్రాన్ ఈ మొత్తం మూడు ఒప్పందాలను కూడా లాంఛనప్రాయంగానే తోసిపుచ్చేశారు. సిమ్లా ఒప్పంద సారాన్ని తుంగలో తొక్కిన ఇమ్రాన్ ఇప్పుడు మాత్రం భారత్‌పై ఆరోపణలకు లంకించుకున్నారు.

విశేషమైన అంశం ఏమిటంటే, కశ్మీర్‌పై ప్రాథమిక వ్యూహాత్మక, రాజకీయ సమీకరణం ఇప్పుడు పూర్తిగా తల్లకిందులైంది. 1947

జాతిహితం

నుంచి కశ్మీర్‌పై పాకిస్తానే మొదటిబాణం సంధిస్తూ వచ్చింది. ప్రతి ఘర్షణలోనూ పాక్‌దే ముందడుగుగా ఉండేది. 1947లో, 1965లో, చివరకు 1972లో సిమ్లా ఒప్పందం జరిగేవరకు ప్రతి దాడిలోనూ పాకిస్తానే ముందుండేది. ఆ తర్వాత 17 సంవత్సరాలు కాస్త శాంతి నెలకొన్నా, శాశ్వత శాంతి వైపు పాక్ ఎన్నడూ సిద్ధమయ్యేది కాదు. ఈ క్రమంలోనే పాక్ సొంతంగా అణుపరీక్షలు నిర్వహించగలిగింది. ఆఫ్ఘనిస్తాన్‌లో సోవియట్ రష్యాకు వ్యతిరేకంగా అమెరికా నేతృత్వంలోని సంకీర్ణ కూటమి విజయం సాధించడంలో పాకిస్తాన్ అప్రయత్నంగానే తనవంతు సహాయం అందించింది కూడా. పాశ్చాత్య దేశాలకోసం ఒక జిహాద్‌ను గెలిపించిన పాక్ తన వద్ద ఉన్న అణ్వాయుధదన్నుతో తూర్పువైపున మరొక జిహాద్‌కు రంగం సిద్ధం చేసుకుంది.

కార్గిల్, భారతీయ విమానం హైజాక్, భారత పార్లమెంటుపై దాడి, ముంబైపై ఉగ్రవాదుల దాడి, పఠాన్ కోట్, పుల్వామాలో భారత బలగాలపై దాడి ఇలా భారత భూభాగంపై జరుగుతూ వచ్చిన ప్రతి చిన్నా, పెద్ద దాడిలో పాక్‌దే ముందడుగు. ఆ తర్వాతే భారత్ ప్రతిస్పందించేది. గత 70 ఏళ్లుగా సైనికంగా ఎంత బలపడినప్పటికీ కశ్మీర్ విషయంలో భారత్ యథాతథ స్థితిని కొనసాగించడానికి ప్రయత్నించగా పాక్ దాన్ని మార్చడానికి పదే పదే ప్రయత్నించేది. గత వారం భారత్ ఒక్కసారిగా తన వైఖరిని మార్చుకుంది.

భారత్ మొట్టమొదటిసారిగా చేసిన ఏకపక్ష ప్రదర్శనకు పాక్ బిత్తరపోయింది. వాషింగ్టన్‌లో సిమ్లా, లాహోర్, ఇస్లామాబాద్ ఒప్పందాల గురించి ఇమ్రాన్ ప్రస్తావించిన వారం రోజుల తర్వాత, ప్రధాని మోదీ దానికి నిరసన తెలిపి ఊరుకోవడానికి బదులుగా ఒక్కసారిగా చరిత్రను తిరగరాశారు. కశ్మీర్ అంతిమ పరిస్థితిపై ఇప్పటికీ చర్చలు, సంప్రదింపులకు మార్గం ఉందని పాకిస్తాన్, అంతర్జాతీయ కమ్యూనిటీ భావిస్తున్నవేళ అలాంటి పరిస్థితే ఉత్పన్నం కాకుండా పాక్ ఆకాంక్షలను భారత్ సమాధి చేసిపడేసింది. ఇన్నేళ్ల తర్వాత.. రెచ్చగొట్టడం, తర్వాత తోసిపుచ్చడం, సహాయం చేస్తానని ప్రతిపాదించడం, చర్చలు జరపటం, కొన్నాళ్లు మౌనంగా ఉండిపోవడం.. ఇవీ పాక్ కశ్మీర్‌పై భారత్ పట్ల అనుసరిస్తూ వచ్చిన ప్రామాణిక చర్యల క్రమం. ఆ చరిత్ర ఇప్పుడు తిరగబడింది. గతంలో ప్రతిసారీ పాకిస్తాన్ దూకుడును తగ్గించాలంటూ భారత్ ఏదో ఒక అగ్రరాజ్యం సహాయాన్ని అర్థించేది. ఇప్పుడు ఆ పని పాక్ వంతయింది. ఇంకా ముఖ్యమైన విషయం ఏమిటంటే పాకిస్తాన్ తన పరిమితులను, క్షీణిస్తున్న తన స్థాయిని పాక్ అర్థం చేసుకున్నట్లే ఉంది. ఐఎమ్ఎఫ్ నుంచి తనకు రావలసిన 6 బిలియన్ డాలర్ల సహాయానికి పాక్ తన ఆర్థిక సార్వభౌమత్వాన్నే ఫణంగా పెట్టింది. పైగా, పాక్ రాజకీయాలు, సమాజం, వ్యవస్థలు కుప్పగూలిపోయాయి.

కశ్మీర్ సమస్యను ఎల్లప్పుడూ అంతర్జాతీయీకరణ చేయడమే పాకిస్తాన్ వ్యూహంగా ఉంటూ వచ్చిందని అదేసమయంలో ఈ సమస్యను ద్వైపాక్షిక స్థాయిలోనే ఉంచాలని భారత్ ప్రయత్నించేదని పాకిస్తాన్ మాజీ దౌత్యవేత్త హుసేన్ హక్కాని గతంలో రాశారు. కానీ ఇప్పుడు మోదీ ప్రభుత్వం భారత్, పాకిస్తాన్ రెండింటికీ కశ్మీర్‌ను ఒక ఆంతరంగిక సమస్యగా మార్చివేసింది. మోదీ మెజారిటీకి, రాజకీయ, బౌద్ధిక బలమున్న ప్రతిపక్ష మైనారిటీకి మధ్య చర్చలు, ఘర్షణల కేంద్రంగా మాత్రమే భారత్‌ను పాక్ ఇటీవలికాలంలో లెక్కిస్తూ వచ్చింది. కాని ఒకే ఒక్క చర్యతో పాక్‌లో సర్వత్రా ఒకే చర్చ. ఇదెలా జరిగింది? ప్రపంచంలోనే నంబర్‌వన్ గూఢచారి సంస్థగా తాము గర్వంగా చెప్పుకునే ఐఎస్ఐ మోదీ కఠిన నిర్ణయం గురించి అణుమాత్రం కూడా ఎందుకు పసిగట్టలేకపోయింది? ఇప్పుడేం చేయాలి? సరిగ్గా దీన్నే ఇమ్రాన్ పాక్ జాతీయ అసెంబ్లీలో స్పష్టం చేశారు. 'ఇప్పుడు భారత్‌పై దాడికి నన్ను ఏం చేయమంటారు చెప్పండి'.

ఇలా అంటున్నానంటే భారత్‌లో ప్రతి అంశం కూడా సవ్యంగా ఉందని చెప్పడం నా ఉద్దేశం కాదు. లేదా కశ్మీర్‌లో ఇప్పుడు భారత చర్యలు అన్నీ సవ్యంగా ఉన్నాయని చెప్పడం కూడా నా ఉద్దేశం కాదు. అలాగని చెప్పి, పాకిస్తాన్ ఆర్టికల్ 370 రద్దుపైనా (గతంలో దీన్ని చట్టవ్యతిరేకమని పాక్ చెప్పేది), జైళ్లపాలైన కశ్మీర్ నేతలపై సానుభూతి ప్రకటించినా (వీళ్లను గతంలో తొత్తులని పాక్ వర్ణించేది), కశ్మీర్‌లో పౌరహక్కుల గురించి గొంతు చించుకున్నా.. దానికి మించిన పరిహాసాస్పద విషయం మరొకటి లేదు. ఎందుకంటే ఇద్దరు మాజీ ప్రధానులు నవాజ్ షరీఫ్, షబీద్ కఖాన్ అబ్బాసీలను, ఒక మాజీ అధ్యక్షుడు అసిఫ్ జర్దారీని పాక్ జైలుపాలు చేసింది. మరొక మాజీ అధ్యక్షుడు ముషారఫ్‌పై దేశంలోకే అడుగుపెట్టకుండా నిషేధం విధించింది. నవాజ్ కుమార్తె మరియంను కూడా ఇప్పుడు జైల్లో పెట్టారు. పంజాబ్ మాజీ డిప్యూటీ సీఎంకి, నవాజ్ పార్టీ ఎంపీలకు, ఇతరులకు శిక్షపడేలా చేసి జైల్లో ఉంచారు. వీరిలో చాలామందిని కనీసం బెయిల్ కూడా ఇవ్వకుండా నెలలతరబడి నిర్బంధంలో ఉంచారు. కాబట్టి పౌరహక్కుల భాష పాకిస్తాన్‌కు నప్పదు. యథాతథ స్థితి ఇప్పుడు స్థానం మార్చుకుంది. పాకిస్తాన్ దాన్ని అంగీకరించినా సరే లేక వాస్తవ పరిస్థితికి విరుద్ధంగా నిర్లక్ష్యపు దాడులకు దిగినా ఇకపై అది సాధించేదేమీ ఉండదు. కశ్మీర్ లోయలో ఆంక్షలు తొలగించాక ప్రజలు మూకుమ్మడిగా తిరుగుబాటు చేసి లోయపై భారత సైనికుల పట్టు కోల్పోయేలా చేస్తారు అనే ఒక్క ఆశ మాత్రమే ప్రస్తుతం పాకిస్తాన్‌కు మిగిలి ఉంది.

వ్యాసకర్త ద ప్రింట్ చైర్మన్, ఎడిటర్-ఇన్-చీఫ్
Twitter@ShekarGupta

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

ఉన్మాదం

"కొంతమంది ఉద్యమకారులు కశ్మీర్‌లోని ప్రజలు చనిపోతే చూడాలనుకుంటున్నారు. అదే జరిగితే గొప్ప వార్తా కథనాలు, ఉద్రేకపరిచే రాజకీయ వార్తలు వండివార్చాలనుకుంటున్నారు. కశ్మీరీ యువత ప్రమాదకరమైన వీరి మాయలో పడకుండా తెలివిగా వ్యవహరిస్తుందని ఆశిస్తున్నా. వాళ్ల ఉన్మాద కోరికలను తిరస్కరించి, తమను తాము కాపాడుకోవాలి"

- ఆర్తి టికూ సింగ్, జర్నలిస్ట్

విశ్వాసం

"దేశంలోని అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ సహా అనేక బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే కశ్మీర్ ఆర్థికంగా ఎంతో ముందుంది. ఇప్పుడు కశ్మీరీలతో వారు ఏం చెప్పాలనుకుంటున్నారో నాకు అర్థంకావడం లేదు. చరిత్ర గురించీ, వాస్తవాల గురించీ ఎవరికీ పట్టింపు లేదు. అందరిదీ కేవలం వాట్సాప్ జ్ఞానమే. కశ్మీర్ గురించీ ఏమీ తెలియనివారు, కశ్మీర్‌ను ఎప్పుడూ చూడనివారు, ప్రేమించనివారు, అక్కడ స్నేహితులు లేనివారు కూడా ఆ రాష్ట్రానికి ఏది మంచో మాట్లాడుతున్నారు. కనీసం అక్కడి ప్రజలు ఫోన్లను కూడా వినియోగించుకోలేని స్థితిని కల్పించారు"

- సిద్ధార్థ, నటుడు

సవరణలు

"ఎమర్జెన్సీ సందర్భంలో గొప్ప దేశభక్తుడైన 90ఏళ్ల వయసున్న ఆచార్య కృపలానీ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. ఆరోగ్యం ఎలా ఉందని ఆయనను అడిగితే.. 'నాకు రాజ్యాంగం లేదు, మిగిలినవన్నీ సవరణలే'అని సమాధానమిచ్చారు. ఆ మాటలను ఇప్పుడు 2019 సంత్సరంలో అన్వయించుకుంటే రాజ్యాంగం సవరణలకు సవరణలే మిగిలాయి"

- రామచంద్ర గుహ, చరిత్రకారుడు

ట్రెండ్

"కమ్మ రాజ్యంలో కడప రెడ్లు ట్రెండింగ్‌లో రెండో స్థానంలో ఉంది. పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన మహేష్ బాబు ఇంట్రో ట్రెండ్ కాలేదు. రెండూ ఒకేసారి విడుదలయ్యాయి. అంటే, జనాలు సూపర్ స్టార్‌లపైన కంటే క్యాస్ట్ ఫీలింగ్స్ పైనే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. అది మంచిది కాదు"

- రామ్‌గోపాల్ వర్మ, దర్శకుడు

కృతజ్ఞతలు

"ఉత్తమ గుజరాతీ చిత్రంగా రేవాకు జాతీయ అవార్డు ఇచ్చిన జ్యూరీ సభ్యులకు తల వంచి నమస్కరిస్తున్నా. అరుదైన చిత్రాన్ని ఎంపిక చేసిన వారి అభిరుచికి చాలా ఆనందంగా ఉంది. వారికి నా కృతజ్ఞతలు"

- పరేష్ రావెల్, నటుడు

ఆనందం

"సామాజిక అంశంపై ఉత్తమ చిత్రంగా ప్యాడ్ మాన్‌కు జాతీయ అవార్డు సాధించామా? లేదా? అని కొంత ఆతృత, మరికొంత ఆనందతో ధృవీకరించుకున్నా. నేను చెప్పేదేముంది 'ప్రపంచమంతా చెప్పండి' అని తప్ప"

- అక్షయ్ కుమార్, నటుడు

ఒడిసిపట్టడం ఒక మిథ్య!

శ్రీరమణ

ఎండలు తీవ్రంగా మండిపోతున్న తరుణంలోనే 'ప్రతి నీటిచుక్కని ఒడిసి పట్టండి. వదలద్దు' అంటూ రాజకీయ నాయకులు, పెద్దలు, సంస్కర్తలు తెగ ఘోషించారు. మొన్న వానల వేళ చూశాం. ఇంకా చూస్తూనే ఉన్నాం. గోదావరి, కృష్ణ, వంశధార, నాగావళి ఇంకా అనేక నదుల్లో పడి అనేక లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతోంది. ఎన్ని చుక్కలైతే ఒక క్యూసెక్ అవుతుందో కదా?! వీటిని ఒడిసిపట్టే సామర్థ్యం ప్రస్తుతం మనకి లేదు. నిలవచేసే జలాశయాలు మనకి లేవు. అరవై ఏళ్ల క్రితం సంకల్పించి కల్పించిన నాగార్జున సాగర్ తర్వాత అంతటి జలాశయం మనకి రానే లేదు. కొండల మధ్య చేసిన గొప్ప వ్యూహ రచన శ్రీశైలం డ్యామ్. 'జలమే బలం. బలమే జలం' అని జనం నమ్మేవాళ్లు. గ్రామ నిర్మాణం జరిగినప్పుడే ఊరికి నాలుగు పక్కలా నాలుగు చెరువులను తగిన పరిమాణంలో తీర్చిదిద్దేవారు. తాగునీటి కోసం అత్యంత పరిశుభ్రమైన చెరువు ఊరికి తూరుపు దిక్కున ఉండేది. తెల్లారుతూనే నిత్యం సూర్యోదయం ఆ చెరువులోనే విచ్చుకునేది. నీళ్ల కావిళ్ల బుడబుడలు, ఆవు మెడ గంటల చప్పుళ్లు, పక్షుల కిలకిలారావాలు ముప్పేటగా తూరుపు చెరువున ప్రతిధ్వనించేవి. అవి కరువు కాటకాలెరుగని మంచి రోజులు.

అనాది నించీ మనిషి ప్రతిభాశాలి. ప్రజ్ఞాశీలి.

అక్షర తూణీరం

ఉన్నంతలో అవసరానికి తగినట్టు తెలివిని ఉపయోగించి చాకచక్యంగా బతికేవాడు. వర్షానికి చెరువు పొంగితే నీరు వృథా కాకుండా చేప జెల్ల వెళ్లిపోకుండా ఏర్పాటుండేది. ప్రతి చెరువుకి, వాగుకి 'కోడు' ఉండేది. కోడంటే అదనపు నిల్వ సామర్థ్యం. ఆనాడు కేవలం రైతు అవసరాలకు అత్యంత ప్రాముఖ్యత ఉండేది. నీటి ప్రాధాన్యతని మన పురాణాలు కళ్లకు కట్టినట్టు చెబుతున్నాయ్. శివుడు గంగని తలమీద పెట్టుకున్నాడంటే దాని అంతరార్థం గ్రహించాలి. జీవించిన వారికి మాత్రమే కాదు. గతించిన వారికి కూడా దాహార్తి ఉంటుందని, పెద్దల దాహాన్ని పిన్నలు మంత్రోక్తంగా తీర్చాలని నిర్దేశిస్తున్నాయ్. పంచభూతాలూ సృష్టికి మూలం. వాటిలో నీరు అత్యంత ప్రాణప్రదమైంది. ప్రతి మానవ అంకురానికి అమ్మకడుపే మహా విశ్వం. అక్కడి నీళ్లమీద తేలియాడుతూ కొత్త మొలక సర్వశక్తులూ కూడ తీసుకుంటుంది. పుడుతూనే వర్ణ లింగ భేదాలతో నవజాత శిశువు నేలకు దిగుతుంది. భూమిని, ఆకాశాన్ని, సమాజాన్ని వీలైనంత మేర కైవసం చేసుకునే ప్రయత్నం చేయడమే తన జీవిత లక్ష్యంగా రోజులు గడుపుతుంది. సృష్టిలో భూమి ఎంతో ఆకాశం అంత. ఆకాశం నీళ్లని పైకి తీసుకుని మళ్లీ కిందికి వర్షిస్తుంది-పర్యావరణాన్ని పాడు చేయనంతవరకు.

అశోకుడు చెరువులు తవ్వించాడని, చెట్లు నాటించాడనీ చరిత్ర పుస్తకాల్లో చదువుకున్నాం. పూర్వం పెద్ద రైతులు తమవంతుగా కొన్ని ఎకరాల విస్తీర్ణంలో సొంత చెరువులు తవ్వించేవారు. నీళ్ల కరువు వస్తే అవి ఆదుకొనేవి. రాను రాను నేలకి రెక్కలొచ్చాయ్. ఊరి ఆలయంలో విధిగా ఉండే తటాకాలు కనుమరుగయ్యాయి. రైతుల భూముల్లో చెరువులు పోయి చదరంత కుంటలు మిగిలాయి. 'ఏదో శాస్త్రానికి...' అన్నట్టు చాలా సదాచారాలను మిగుల్చుకున్న దురదృష్టవంతులం మనం. తర్వాత పెద్ద రైతులు మాకేంపని, అదంతా రాజుగారి పని అన్నారు. రాజు తీయించిన చెరువులు ఇప్పుడిప్పుడు మాయమై, అక్కడ మహా భవనాలు వెలిశా

నువ్వెళ్లే రహదారికి జోహారు
– సినిమా పేజీలో

అందుకే చిన్నపాత్ర అయినా చేశా!
– సినిమా పేజీలో

వెబ్ ఫ్లిక్స్

కుంభవృష్టి

అంతా నలుపు తెలుపే కాదు.. ఏదీ అంతా క్లియర్‌గా అర్థం కాదు! పవిత్రంగా వచ్చే స్వచ్ఛమైన వాన చినుకు ఎక్కడ పుట్టింది? బూడిద రంగు మేఘంలో పుట్టింది! ఆ చినుకు నదిలో పడితే.. నది ఇంకొంచెం పవిత్రమవుతుంది. అదే చినుకు బూడిదలో పడితే వృథా పన్నీరవుతుంది! అంతా నలుపు తెలుపే కాదు.. ప్రేమ వర్షించడానికి ఆడా.. మగే కాదు! అలాంటి కథే ఇది..

ఆగి ఆగి పడే వర్షం కుంభవృష్టి అయ్యి గుండెలోని బాధను కడిగేస్తుంది!

వర్షం, రొమాన్స్ అద్భుతమైన జంట. ఈ రెండింటి మధ్య ఉన్న అనుబంధాన్ని సొంతం చేసుకోవాలని కోరుకొనేదెవరు? అలాంటి వానాకాలంలోని ఒక సాయంకాలం మలుపు తిప్పిన జీవితమే.. 'ఎ మాన్‌సూన్ డేట్'!

ముంబై... సాయంత్రం వేళ..

ఆకాశంలో మబ్బులు ముసురుకున్నాయి. కళ్లకు కాటుక.. పెదవులకు లిప్‌స్టిక్.. రింగురింగుల జుట్టును భుజాల మీద అలా వదిలేసి... క్రీమ్ కలర్ మీద లేత గులాబీ రంగు పూలను అద్దిన ఫ్రాక్.. హై హీల్స్... హ్యాండ్ బ్యాగ్‌తో ఒక అమ్మాయి .. పదే పదే చేతికున్న వాచ్ చూసుకుంటూ వెయిట్ చేస్తోంది క్యాబ్ కోసం. అందమైన ఆ అమ్మాయిని చూసిన ఆకాశానికీ ముచ్చటేసినట్టుంది.. మెరిసింది. ఆ మెరుపుకి తల పైకెత్తిన ఆ పిల్ల నుదురు మీద టప్‌మంటూ చినుకునూ జారవిడిచింది తన ముద్దులా! మేఘాలూ మురిసి కరిగాయి. ఆ వాన నుంచి తప్పించుకోవడానికి గొడుగును తెరిచింది ఆమె. ఈలోపు క్యాబ్ కూడా వచ్చేసింది. ఆమె ప్రయాణం మొదలైంది.

గతంలోకి..

తనకు ఊహ తెలిసినప్పటి నుంచీ ఇలాగే ఉండాలనుకుంది. కాటుక కళ్లంటే ఇష్టం. కాళ్ల పట్టీలంటే పిచ్చి. చెవులకు జూకాలు.. రంగురంగుల గౌన్లు అంటే చెప్పక్కర్లేదు. ప్రతి రోజూ రాత్రి అవే కలలు. అందంగా తయారై బీచ్‌లో ఆడుకుంటున్నట్టు. హఠాత్తుగా కారు ఆగేసరికి ఆమె జ్ఞాపకాలకూ బ్రేక్ పడింది. ''కారు ఆపావేం?'' అడిగింది డ్రైవర్‌ను. ''ఇక్కడ ఇంకో జంట ఎక్కుతారు మేడం'' జవాబిచ్చాడు డ్రైవర్.

''అదేంటి? ఇది షేరింగ్ క్యాబా..?'' అడిగింది అసహనంగా. ''యెస్ మేడమ్!'' డ్రైవర్. ''నేను షేరింగ్ క్యాబ్ బుక్ చేశానా?'' తనలో తానే సణుక్కుంది. నడివయసు దాటిన ఒక జంట ఎక్కారు. వెనక సీట్లో ఈ అమ్మాయి పక్కన ఆవిడ.. ముందు సీట్లో అతను. కారు కదిలింది. ఆవిడ వాక్ప్రవాహమూ స్టార్ట్ అయింది. ఆ జంట గమ్యం వచ్చేవరకు ఆవిడ మాట్లాడిన మాటల్లో.. వాళ్లమ్మాయికి పెళ్లి కుదిరినట్టు, అత్తిల్లు ఎలా ఉంటుందో.. భర్త ఎలా ఉంటాడో అన్న బెంగ బయటపడింది. ఆవిడ దిగుతుంటే చెప్పింది ఆమె.. ''టెన్షన్ పడకండి.. అంతా మంచే జరుగుతుంది'' అని. నవ్వుతూ బై చెప్పింది ఆవిడ. మళ్లీ కారు కదిలింది.

ఈసారి ఆమె టీనేజ్ కళ్లముందుకొచ్చింది..

ఆమె యవ్వనం అణువణువూ స్త్రీత్వంతో నిండిపోయింది. మెదడు ఆజ్ఞాపించినట్టుగానే మారింది. ఆగ్రహించిన తల్లిదండ్రులను వదులుకుంది. ఒంటరిగా ముంబైకి చేరింది. ఉద్యోగం వెదుక్కుంది. స్థిరత్వం వచ్చాక.. జీవితానికి ఓ తోడు కావాలన్న ఆశ పుట్టింది. తనకేం తక్కువ? తనూ అందరి అమ్మాయిల్లా ఓ మగతోడుతో జీవితాన్నెందుకు పంచుకోకూడదు? కళ్లల్లో ఊరిన నీళ్లు మెదడును ప్రశ్నించాయి. అది సమాధానం ఇచ్చేలోపే ఆమెను చూసి ఇష్టపడ్డ అబ్బాయిలు పలకరించారు.

ఈసారి ఓ గుంతలో పడి ఆగిన కారు ఆమెను ఈ లోకంలోకి తెచ్చింది. ''మళ్లీ ఏమైంది?'' ఆమె ప్రశ్న. ''వర్షానికి గుంత కనపడలేదు' డైవర్ ఇచ్చిన జవాబుతో అప్పుడు బయటకు చూసింది. బోరున వర్షం. ముందు దారి కనిపించట్లేదు. ట్రాఫిక్ కూడా జామ్ అయింది. టైమ్ చూసుకుంది. ''లేట్ అవుతుందేమో'' అనుకుంది మనసులో. మెల్లగా ట్రాఫిక్ క్లియర్ అయింది. ఫర్లాంగు సాగి మళ్లీ కారు ఆపాడు డ్రైవర్. ''ఇప్పుడు ఎందుకు ఆగింది కారు'' అని ఆమె అడిగే లోపలే ఇద్దరు అమ్మాయిలు కారు ఎక్కారు. అర్థమైన ఆమె.. ఆ ఇద్దరికీ చోటివ్వడానికి విండో వైపు ఇంకాస్త జరిగి సర్దుకుంది. కారు స్టార్ట్ అయింది.

ఆమె పక్కనున్న అమ్మాయి ఏడుస్తోంది. ఆ పక్కనున్న స్నేహితురాలు ఆ పిల్లను ఓదారుస్తోంది. '' ఊరుకో.. బ్రేకప్ అయినంత మాత్రాన లైఫ్ ఉండదా?'' అంటూ. ''నేనెంత సపోర్ట్ ఇచ్చా వాడికి? నాతో గేమ్ ఆడాలని ఎలా అనిపించింది?'' అంటూ కుమిలిపోతోంది హార్ట్ బ్రేక్ అయిన ఆ పిల్ల. ''అనవసరంగా కన్నీళ్లు వేస్ట్ చేసుకుంటున్నావ్. నువ్ బాధపడేంత డిజర్వ్ కాదు వాడు. అంత సీన్‌లేదు వాడికి'' అంటూ ఆ పిల్లను హత్తుకుంది. వాళ్లను చూస్తుంటే ఆమెకు తన పాస్ట్ గుర్తొచ్చింది. ఏడుస్తున్న అమ్మాయి భుజం నొక్కింది ఆమె.. ధైర్య మిస్తున్నట్టుగా. నిజానికి తను ధైర్యం కూడదీసుకుంటోంది ఆ పిల్ల ఆసరాతో. కర్చీఫ్‌తో ముక్కు తుడుచుకుంటున్న ఆ అమ్మాయి.. ఈమె వంక చూసి మళ్లీ బోరుమంది. ఈలోపు వాళ్ల స్టాప్ రానే వచ్చింది. వాళ్లు కారు దిగి డోర్ వేస్తుంటే విండోలోంచి వంగి చెప్పింది ఆమె ''డోంట్ వర్రీ.. ఎవ్రీ థింగ్ విల్ బీ ఓకే'' అని. ''థాంక్యూ'' చెప్పి వెళ్లిపోయారు.

కారు కదిలింది ఆమె గమ్యం వైపు..

నెల రోజులుగా డేటింగ్ చేస్తున్న అబ్బాయి తనంటే ఇష్టమని చెప్పాడు. అతనికి ఈ రోజు తన గురించి నిజాలు చెప్పబోతోంది. బయట వర్షం... తన మనసులో ఆలోచనల తుఫాను. జరగబోయే దానిమీద స్పష్టత ఉంది తనకు. అయినా ఒక ఆశ... ఈదురు గాలికి రెపరెపలాడుతున్న చిగురుటాకులా. గతం తిరిగి వర్తమానం తలుపు తట్టింది. తనతో సీరియస్‌గా డేటింగ్ చేసిన ఇద్దరు అబ్బాయిలతో ఎదురైన అనుభవాలు ఒకలాంటి నిరాశను.. నిస్పృహను కలిగించాయి. అలజడి పెరిగింది. ఆ ఇద్దరు తన గురించి చెప్పిన నిజం విని.. చీదరించుకున్నారు. ఆ తిరస్కార చూపులు మళ్లీ ఇప్పుడు ఎదురైతే తను తట్టుకోగలదా? వద్దంటాడని భయమా? తన అస్తిత్వం పట్ల తనకే భయమా? చిన్నప్పటి నుంచీ కనిపిస్తున్న నిజం కంటే మెదడు చెప్పిన సత్యాన్నే ఒంటబట్టించుకుంది. తను ప్రాక్టికల్‌గా ఉన్నట్టా? లేనట్టా? ఎవ్వరైనా మెదడు సూచనలనే కదా పాటిస్తారు! తనూ అంతే కదా! మరి తననెందుకు గుర్తించట్లేదు? తనకో మగతోడు కావాలనే తపనను ఎందుకు అర్థం చేసుకోవట్లేదు? తననెంతగానో ప్రేమించి, ప్రాణం పెట్టిన బాయ్ ఫ్రెండ్స్.... తన గురించిన నిజం చెప్పగానే ఎందుకు రిజెక్ట్ చేశారు? నిజం ఎప్పుడూ భయంకరంగానే ఉంటుందా?

తన బాల్యంలా? కానీ అబద్ధంతో సహజీవనం ఎంతకాలం సాగుతుంది? తనకు నిజమైన తోడు కావాలి.. జీవితాంతం ఉండే తోడు. తనను తననుగానే ఇష్టపడే.. ప్రేమించే తోడు కా...వా...లి...!

కారు ఆగింది. ఉలిక్కి పడింది ఆమె.

''మేడం.. బ్రేక్ డౌన్ అయింది'' చెప్పాడు డ్రైవర్. వాచీ చూసుకుంది. అతను వచ్చి ఉంటాడు. కారు దిగింది. ''మేడం.. ఇంకో క్యాబ్ అరేంజ్ చేస్తా'' అని డ్రైవర్ అంటూండగానే '' అక్కర్లేదు'' అంటూ అతనికి డబ్బులిచ్చేసి ఆటో మాట్లాడుకుని గమ్యం చేరుకుంది. ఒక నిర్ణయానికి వచ్చినదానిలా ఆటో దిగింది.

కాఫీ డే..

ప్రాంగణంలోకి అడుగుపెట్టిన ఆమెకు లోపలున్న అతను కనిపించాడు. ఆమెను చూసిన అతని కళ్లల్లో ఆత్రం. వడివడి అడుగుల రూపంలో ఆమె దగ్గరకు చేర్చింది అతణ్ణి. ''అయ్యో తడిసిపోయినట్టున్నవే'' అంటూ జేబులోంచి రుమాలు తీసి తల తుడిచాడు. ఇబ్బంది పడుతూనే టేబుల్ దగ్గరకు నడిచింది ఆమె. అనుసరించాడు అతను. ఎదురెదురుగా కూర్చున్నారిద్దరూ. కాఫీ ఆర్డర్ చేసి చిలిపిగా చూశాడు ఆమె కేసి. గొంతు సవరించుకుంది ఆమె. ''ఇప్పుడు నేను చెప్పబోయేది విని.. నీకు నచ్చకపోతే.. ఏమీ మాట్లాడకుండా సైలెంట్‌గా ఇక్కడి నుంచి వెళ్లిపో ప్లీజ్'' అంది ఆమె. ''ఏం చెప్పబోతున్నావ్'' అడిగాడు కొంటెగా. ''నా గురించి'' అంది ఆమె. ''కొత్తగా తెల్సుకోవాల్సిందేముంది?'' అన్నాడు అదే కొంటెతనాన్ని కంటిన్యూ చేస్తూ! జవాబుగా పెదవులు విడవడకుండానే నవ్వుతూ తన హ్యాండ్ బ్యాగ్ లోంచి అయిదేళ్ల బాలుడి ఫోటో తీసి చూపించింది అతనికి. ''వావ్! సో క్యూట్.. ఈ పిల్లాడెవరు?'' అడిగాడు ఆ ఫొటోని చేతుల్లోకి తీసుకుంటూ. ఏమీ మాట్లాడకుండానే ఆమె... పదకొండేళ్ల పిల్లాడి ఫొటో తీసి చూపించింది. ''హేయ్.. వీడూ భలే ఉన్నాడే! ఎవరు?'' అతను అదే ఉత్సాహంతో. అతని కళ్లల్లోకి చూస్తూ చెప్పింది ఆమె ''నేనే'' అని. అతని మొహంలో నవ్వు కంగారు పడింది.. ''ఏంటీ'' అన్న ప్రశ్నగా మారింది.

''అవును.. నేనే'' స్థిరంగా చెప్పింది ఆమె. ''అంటే నువ్వు.. నువ్వు'' ఆగిపోయాడు అతను. బదులుగా ఆమె కళ్లల్లో నీళ్లు. క్షణం స్థాణువయ్యాడు అతను. మరుక్షణానికే తేరుకొని మౌనంగా అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

ఆమె మనసులో చెలరేగిన తుఫాను ఆగిపోయింది. దుఃఖం పొంగకుండానే మనసు స్థిమితపడింది. మెదడు తన రెక్కల్ని రెపరెపలాడించింది. ఆమె... ఆమెకు అర్థమైంది సంపూర్ణంగా. ఆమె... ఆమెను ఇష్టపడింది మనస్ఫూర్తిగా! ఆమెకు తోడుగా ఆమె ఉంటానంది జీవితమంతా! స్త్రీగానే తన ఉనికి! ఎవరు ఆమోదించినా ఆమోదించకపోయినా తను గౌరవించుకుంటుంది. ఆ స్త్రీత్వాన్ని తను కోరుకుంటుంది.. ఏ పురుషుడు కోరుకున్నా.. కోరుకోకపోయినా! చిరునవ్వుతో బయటకు నడిచింది ఆమె!

ఇదీ..' ఎ మాన్‌సూన్ డేట్' అనే ట్రాన్స్ ఉమన్ స్టోరీ. ఇరోస్‌నౌలో స్ట్రీమ్ అవుతున్న ఈ షార్ట్ ఫిల్మ్‌కు తనూజా చంద్ర దర్శకత్వం వహించారు. గజల్ ధాలివాల్ కథనందించారు. నిజానికి ఇది రచయిత గజల్ ధాలివాల్ జీవితమే. ట్రాన్స్ ఉమన్ పాత్రలో కొంకణ్ సేన్ శర్మ నటించారు.

– సరస్వతి రమ

సినిమా

మహానటి సావిత్రి జీవితం ఆధారంగా కీర్తీ సురేశ్ టైటిల్ రోల్‌లో నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన 'మహానటి' చిత్రానికి మూడు జాతీయ అవార్డులు వచ్చాయి. ఈ సందర్భంగా కీర్తీ సురేశ్, నాగ్ అశ్విన్‌తో 'సాక్షి' స్పెషల్ టాక్.

ఈ అవార్డు మా అమ్మకు అంకితం

– కీర్తీ సురేశ్

- **హార్టీ కంగ్రాట్స్. 1990లో 'కర్తవ్యం' సినిమాకి విజయశాంతి జాతీయ ఉత్తమ నటి అవార్డు అందుకున్నారు. 28 ఏళ్ల తర్వాత తెలుగు నుంచి ఉత్తమ కథానాయిక అవార్డు గెలుచుకున్న నటి మీరే...**

కీర్తీ సురేశ్: చాలా సంతోషంగా, గర్వంగా ఉంది. ఈ అవార్డును మా అమ్మకు అంకితం చేస్తున్నాను. అమ్మ (మలయాళ నటి మేనక) నటించిన ఓ మలయాళం సినిమా నేషనల్ అవార్డుకి నామినేట్ అయింది. కానీ అవార్డు రాలేదు. అలా అమ్మ కల నెరవేరలేదు. అప్పుడే తనకోసం ఓ అవార్డు తీసుకురావాలని అనుకున్నాను. 'నీ కోసం జాతీయ అవార్డు తీసుకొస్తాను' అని అమ్మతో కూడా చెప్పాను. ఇప్పుడు అది నిజమైనందుకు చాలా సంతోషంగా ఉంది. నేను ఇండస్ట్రీకి వచ్చి ఆరేళ్లవుతోంది. ఇంత త్వరగా జాతీయ అవార్డు వస్తుందని ఊహించలేదు. అమ్మ కల మాత్రమే కాదు.. ప్రతిష్టాత్మక అవార్డు తీసుకోవాలనే నా కల నెరవేరినట్టుంది. ఇది కేవలం మొదలే.. నా జర్నీ ఇంకా చాలా ఉంది (నవ్వుతూ).

- **ఈ సందర్భంగా సావిత్రిగారి గురించి రెండు మాటలు...**

సావిత్రిగారి ఆశీస్సులు, సపోర్ట్ లేకపోతే ఇంత దూరం కచ్చితంగా వచ్చేవాళ్లం కాదు. సావిత్రి అమ్మ, ఆమె కుమార్తె విజయ చాముండేశ్వరి అమ్మకు చాలా చాలా థ్యాంక్స్. సినిమా చేస్తున్నప్పుడు వచ్చిన అడ్డంకులన్నీ సావిత్రమ్మ ఆశీస్సులతోనే ఎదుర్కొన్నాం. ఆవిడ ఎప్పుడూ మమ్మల్ని గైడ్ చేస్తూనే వచ్చారని నా ఫీలింగ్

- **'మాయాబజార్'లోని 'అహ నా పెళ్లంట' ఎపిసోడ్‌లో బాగా చేశారు. ఎన్ని టేక్స్ తీసుకున్నారు?**

ఆ సినిమాలో ఆ పాట అందరికి ఫేవరెట్ కూడా. ఆ సన్నివేశానికి 40– 50 టేకులు తీసుకున్నాను. షూట్ చేసే మూడు రోజుల ముందే ప్రిపరేషన్ మొదలుపెట్టాను. టేక్ చేసిన ప్రతిసారీ పర్ఫెక్ట్‌గా రావాలనుకునే చేశాను. ఫైనల్లీ చేయగలిగాను. చాలా బాగా చేశావని అందరూ అభినందించారు. అయితే ఇప్పుడు చూసుకుంటే నాకు చిన్నచిన్న తప్పులు కనిపిస్తాయి (నవ్వుతూ).

- **ఇంత బాధ్యత ఉన్న పాత్ర చేస్తున్నాం అని నిద్ర లేని రాత్రులు ఏమైనా?**

'మహానటి' కోసం చాలా నిద్రలేని రాత్రులు గడిపాను. పాత్రలోనుంచి బయటకు రావడం చాలా కష్టంగా ఉండేది. ఎమోషనల్ సీన్స్ చేసినా ఏం చేసినా షూటింగ్ పూర్తయిన తర్వాత చాలా కష్టంగా ఉండేది. రాత్రి సరిగ్గా నిద్రపోలేకపోయాను. నిద్రలేక పోతే ఆ ఎఫెక్ట్ మర్నాడు షూటింగ్ మీద పడుతుందని భయం. సావిత్ర అమ్మ పాత్ర నా మీద చాలా ప్రభావం చూపించింది.

- **కాస్ట్యూమ్స్‌కి కూడా అవార్డ్ వచ్చింది. అలనాటి సావిత్రిగారు వేసుకున్న కాస్ట్యూమ్స్ పోలినవి ఈనాటి కీర్తి వేసుకున్నప్పుడు ఏమనిపించింది?**

కాస్ట్యూమ్ డిజైనర్లు కూడా చాలా కష్టపడ్డారు. ఆవిడ ఫిట్టింగ్ డిఫరెంట్‌గా ఉంటుంది. ఇప్పుడు అలాంటి ఫిట్టింగ్ దొరకడం లేదు కూడా. ఆ ఫిట్టింగ్ ఉంటే తప్ప షాట్‌కి రాను అని చెప్పేదాన్ని. ఊపిరి తీసుకోవడానికి కూడా వీలు లేనంత 'టైట్ బ్లౌజులు' వేసుకునేవారు. కష్టం అనిపించినప్పటికీ నేనూ అదే ఫిటింగ్‌నే ప్రిఫర్ చేశాను. ఇక లావుగా కనపడాల్సిన సీన్స్‌లో ప్రొస్థెటిక్ మేకప్ కూడా ఉపయోగించాం. సమ్మర్‌లో చిత్రీకరించాం. ప్రొస్థెటిక్ మేకప్‌కి నాలుగు గంటలు పట్టేది.

- **ఈ సినిమాలో మిమ్మల్ని సావిత్రి పాత్రకు ప్రకటించినప్పుడు కొందరు 'మిస్ ఫిట్' అన్నారు. విమర్శలు కూడా వచ్చాయి..?**

సావిత్రిగారు మహానటి. ఆమె పాత్రకు న్యాయం చేయగలను అనే నమ్మకంతోనే ఒప్పుకున్నారు. అయితే ముందు క్రిటిసిజమ్ వచ్చిందని నాకు తెలియదు. తర్వాత చాలామంది చెప్పారు. అలాగే సినిమా ప్రమోట్ చేస్తున్నప్పుడు తెలిసింది. అప్పుడు కొంచెం టెన్షన్ అనిపించింది. పోస్టర్, టీజర్ వచ్చినప్పుడు అందరికీ నమ్మకం కలిగింది. అందరూ అభినందించారు. మంచి రెస్పాన్స్ రావడంతో హ్యాపీగా ఫీల్ అయ్యాను.

- **'మహానటి' సినిమా గుర్తుగా ఏదైనా మీతో దాచుకున్నారా?**

ఈ సినిమాకు నా మనసులో స్పెషల్ ప్లేస్ ఉంది. 'మహానటి' చివరి రోజు చిత్రీకరణలో నేను ధరించిన చీరను గిఫ్ట్‌గా ఇచ్చారు నిర్మాతలు స్వప్నా దత్, ప్రియాంకా దత్. అదే నా దగ్గరున్న మెమొరీ.

– గౌతమ్ మల్లాది

పేరు చెడగొట్టకూడదనుకున్నాను – నాగ్ అశ్విన్ 'మహానటి' దర్శకుడు

నేషనల్ లెవల్లో గుర్తింపు రావడం చాలా ఎగ్జైటింగ్‌గా ఉంది. 'మహానటి'కి మూడు అవార్డులు వచ్చాయి. నేషనల్ లెవల్లో గట్టి పోటీ ఇచ్చిన కీర్తీ సురేశ్ అవార్డు సాధించడం సంతోషంగా ఉంది. సావిత్రిగారి టైమ్‌లో ఆమెకు నేషనల్ అవార్డు రాలేదు. కానీ అవార్డ్‌కు తగినంత పెర్ఫార్మెన్స్‌లు చాలా ఇచ్చారు. ఆమె మీద తీసిన సినిమాతో నేషనల్ అవార్డు తీసుకురాగలిగాం. ఇది ఊహించలేదు. కానీ మంచి ప్రశంసలు, అభినందనలు వస్తాయని చాలా మంది చెప్పారు. సినిమా రిలీజ్ అయి కూడా చాలా రోజులైంది. మర్చిపోయాను కూడా. సినిమాలో చాలెంజ్‌లు, కష్టాలు అన్నీ ఉంటాయి. కానీ ఈ సినిమాతో మాకు బాధ్యత ఎక్కువ ఉండేది. సావిత్రి అమ్మ మీద సినిమా తీస్తున్నాం. అవకాశాన్ని వృథా చేసుకోకూడదు అని కష్టపడ్డాం. సావిత్రిగారికి చాలామంది అభిమానులు ఉన్నారు. వాళ్లు మా సినిమా చూస్తే సంతృప్తి చెందాలి అన్నదే నా ముఖ్య ఉద్దేశం. బాక్సాఫీస్ గురించి కూడా ఎక్కువగా ఆలోచించలేదు. రిలీజ్ అయిన తర్వాత 'న్యాయం చేశారు, చెడగొట్టలేదు' అంటే చాలు అనుకున్నాను. ఆమె లైఫ్ అంతా షూటింగ్ గ్యాప్‌లో జరిగిందే కదా. సమస్య అయినా ప్రేమ అయినా షూటింగ్స్ మధ్యలోనే జరిగాయి. సినిమా కూడా అలానే తీశాను. మనకు చాలా కథలున్నాయి. వాళ్లందరి గురించి కూడా సినిమాలు తీయాలి. తీసేవాళ్లు మాత్రం చాలా నిజాయితీగా వెతికి, నిజాయితీగా తీయాలి. నెక్స్ట్ కొత్త కథలు చెప్పాలనుంది. ప్రస్తుతం ఓ కథను రాస్తున్నాను. తొందర తొందరగా సినిమా తీసేయాలని లేదు. ఇప్పుడు చేయబోతున్న సినిమా మాత్రం నా గత సినిమాలకు భిన్నంగా ఉంటుంది.

సాక్షి సెలబ్రిషన్ ఆఫర్
చదవండి ... గెలవండి

ఈ విధంగా పాల్గొనండి

- కోటి రూపాయల విలువ చేసే బహుమతులు గెలిచి పెట్టే కూపన్ల ఫార్మాట్ ను కత్తిరించి మీ దగ్గర భద్రంగా దాచుకోండి
- జూలై 10 నుండి అక్టోబరు10 వరకు 60 స్టాండర్డ్ కూపన్లు మరియు 10 మాస్టర్ కూపన్లు సాక్షి పత్రికలో ప్రచురించబడును.
- ఇందులో నుండి పాఠకులు కేవలం 45 స్టాండర్డ్ కూపన్లను మరియు 5 మాస్టర్ కూపన్లను తీసి భద్రంగా దాచిన కూపన్ల ఫార్మాట్ లో అతికించాలి.
- అతికించడానికి నిబంధనలు ఏమి లేవు, ఉదా -: పేపర్లో ప్రచురితమయ్యే స్టాండర్డ్ కూపన్ కానీ మాస్టర్ కూపన్ కానీ, నంబరుతో నిమిత్తం లేకుండా కూపన్లను సాక్షి ప్రచురించిన కూపన్ల ఫార్మాట్ లో కానీ, బ్రోచర్లో ఉన్న కూపన్ల ఫార్మాట్ లో కానీ కూపన్లను కత్తిరించి ఎక్కడైనా అతికించవచ్చు. ఇంకెందుకు ఆలస్యం అందుకున్న కూపన్ ని వెంటనే అతికించేయండి.
- కూపన్ల ఫార్మాట్ లో మొత్తంగా 50 కూపన్లు అతికించాలి, అందులో ఏ ఒక్కటీ రిపీట్ అవ్వకూడదు మరియు కూపన్లను ఫొటో కాపీ చేసి అతికించరాదు.
- అన్ని కూపన్లు సాక్షి పత్రికలోనే ప్రచురించబడతాయి.
- అతికించిన కూపన్ల ఫార్మాట్ ను దగ్గరలోని సాక్షి కార్యాలయంలో కానీ, సాక్షి పేపర్ ఏజెంట్ కి గానీ సమర్పించాలి.
- కూపన్ల ఫార్మాట్ ను సమర్పించాల్సిన చివరి తేదీనీ సాక్షి పత్రికలోనే చూడగలరు.
- విజేతలను లక్కీడ్రా ద్వారా ఎంపిక చేయబడును.

బహుమతుల్ని గెలవడానికి – చదువుతూనే ఉండండి సాక్షి, కొత్తగా చందాదారులవ్వడానికి ఏజెంట్, హాకర్, పేపర్ బాయ్ ని సంప్రదించండి లేదా కాల్ చేయండి 1800-270-1083

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ ॥ శనివారం
10-8-2019

ఈ పాటకు ట్యూన్ తెలుసా?

పల్లవి:
కళకళలు కిలకిలలు కొత్తగ చేరెను
మా ఎదగూటికి
వెలుతురులు వెన్నెలలు
ఎదురుగా నిలిచెను మా కన్నులకి
రాముడికి జానకికి పెళ్లి కుదిరినది
ఈ సందడికి విందులకి ఇల్లు మురిసినది
గల గల కళకళలు కిలకిలలు
॥కళకళలు॥

చరణం : 1
నమ్మలేని లోకం నుంచి మహాలక్ష్మిలాగా
అమ్మలేని మా ఇంట్లోకి వదినమ్మ రాకా
ఎన్నడైన తన వెనకాలే ఉంటాను కనకా
అన్నగారు తననేమన్నా ఊరుకోను ఇంకా
నా చిన్ని అల్లర్లన్నీ భరించాలి అంతా ఓర్పుగా

చరణం : 2
మెట్టినింటి దీపం నీతో వెలగాలి మల్లీ
కూతురంటి రూపం నీదే నా చిట్టితల్లి
ఆశలన్నీ అక్షింతలుగా జరగాలి పెళ్లి
అందమైన జంటను చూసి
మురవాలి తాళి
విడిది నేను ఇస్తానంటూ
తపించాలి నింగిన జాబిలి
॥కళకళలు॥

చిత్రం : తమ్ముడు (1999)
రచన : చంద్రబోస్
సంగీతం : రమణగోగుల
గానం : ఎస్.పి.బాలు, బృందం

కాసుకో సుడోకు

3		5	7	4				6
				6	2	3		8
		2			8		4	
					3		6	
7	2		1		4		8	3
	3		8					
	5		3			8		
2		3	4	8				
1				2	9	7		5

నిబంధనలు:
ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా,నిలువుగా).
ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి.
ప్రతి 3X3 చదరంలోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

8	5	4	9	3	6	1	7	2
6	2	7	8	5	1	3	4	9
1	3	9	4	2	7	8	5	6
5	7	6	3	9	8	4	2	1
9	1	8	2	7	4	5	6	3
3	4	2	6	1	5	7	9	8
7	9	5	1	6	3	2	8	4
2	8	1	5	4	9	6	3	7
4	6	3	7	8	2	9	1	5

నిన్నటి జవాబు

రాశి ఫలాలు (సౌరమానం)

జన్మనక్షత్రం తెలియదా? నో ప్రాబ్లమ్! మీ పుట్టినరోజు తెలుసా? మీ పుట్టిన తేదీని బట్టి ఈవారం (ఆగస్ట్ 10 నుండి 16 వరకు) మీ రాశి ఫలితాలు

డా॥ మైలవరపు శ్రీనివాసరావు
జ్యోతిష్య పండితులు

అప్పడంగా తినండి

ఏదో అప్పడమనీ... సైడ్ డిష్ అనీ ఇన్నాళ్లు సైడ్ ప్లేటులో పెట్టిన వాళ్లు ఇప్పుడు మెయిన్ కోర్సులోకి దించి అప్పనంగా తినండి! ఇది అప్పడం భోజనం!

పాపడ్ పోహా

కావలసినవి: అప్పడాలు – 8; అటుకులు – ఒక కప్పు; నూనె – డీప్ ఫ్రైకి సరిపడా; ఉప్పు – తగినంత; మిరప కారం – ఒక టీ స్పూను; ఇంగువ – పావు టీ స్పూను.

తయారీ: ● స్టౌ మీద బాణలి వేడయ్యాక నూనె పోసి కాగాక, అప్పడాలు వేయించి, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి ● అప్పడాలను చేతితో పొడి చేయాలి ● ఒక పాత్రలో అప్పడాల పొడి, అటుకులు, ఉప్పు, మిరప కారం, ఇంగువ వేసి బాగా కలిపి, గాలి చొరని డబ్బాలో నిల్వ ఉంచుకోవాలి.

మేథీ పాపడ్ కర్రీ

కావలసినవి: మెంతులు – 3 టేబుల్ స్పూన్లు; పెరుగు – 3 టేబుల్ స్పూన్లు; మినప అప్పడాలు – 4; ధనియాల పొడి – 3 టీ స్పూన్లు; మిరప కారం – 2 టీ స్పూన్లు; పసుపు – ఒక టీ స్పూను; ఉప్పు – తగినంత.

తయారీ: ● స్టౌ మీద పెద్ద పాత్రలో రెండు కప్పుల నీళ్లు మరిగించి దింపేయాలి ● మెంతులు వేసి మూత పెట్టి అరగంట సేపు పక్కన ఉంచాలి ● స్టౌ మీద చిన్న బాణలిలో నూనె వేసి కాగాక అప్పడాలు వేసి వేయించి పక్కన పెట్టుకోవాలి ● మిక్సీలో... పెరుగు, ధనియాలు, మిరప కారం, పసుపు వేసి మెత్తగా చేసి, స్టౌ మీద బాణలిలో ఉన్న నూనెలో వేసి వేయించాలి ● మెంతులలోని నీళ్లు తీసేసి, ఉడుకుతున్న పెరుగు మిశ్రమంలో వేసి రెండుమూడు నిమిషాలు కలియబెట్టాలి ● ఒక కప్పు నీళ్లు జత చేసి మరిగించాలి ● అప్పడం ముక్కలను ఇందులో వేసి కలిపి దింపేయాలి. (పచ్చి అప్పడాలను కూడా ఉపయోగించుకోవచ్చు) ● అన్నంలోకి, చపాతీలలోకి రుచిగా ఉంటుంది. (మధుమేహ వ్యాధి ఉన్నవారికి ఇందులోని మెంతులు ఔషధంలా పనిచేస్తాయి.

దహీ పాపడ్ కీ సబ్జీ

కావలసినవి: నూనె – 4 టీ స్పూన్లు; ఆవాలు – అర టీ స్పూను; జీలకర్ర – అర టీ స్పూను; ఇంగువ – కొద్దిగా; కరివేపాకు – 2 రెమ్మలు; ఉల్లి తరుగు – పావు కప్పు; అల్లం వెల్లుల్లి ముద్ద – ఒక టీ స్పూను; పసుపు – అర టీ స్పూను; పచ్చి మిర్చి – 1 (పొడవుగా నిలువుగా కట్ చేయాలి); మిరప కారం – ఒక టీ స్పూను; ధనియాల పొడి – అర టీ స్పూను; నీళ్లు – ఒక కప్పు; పెరుగు – ఒక కప్పు; అప్పడాలు – 5; ఉప్పు – తగినంత; కసూరీ మేథీ – 2 టేబుల్ స్పూన్లు; గరం మసాలా – ఒక టీ స్పూను; కొత్తిమీర తరుగు – 2 టేబుల్ స్పూన్లు.

తయారీ: ● స్టౌ మీద బాణలిలో 4 టేబుల్ స్పూన్ల నూనె వేడయ్యాక ఆవాలు వేసి చిటపటలాడించాలి ● జీలకర్ర, ఇంగువ, కరివేపాకు వేసి మరోమారు వేయించాలి. ● ఉల్లి తరుగు జత చేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి ● అల్లం వెల్లుల్లి ముద్ద, పచ్చి మిర్చి వేసి మరోమారు వేయించాలి ● పసుపు, మిరప కారం, ధనియాల పొడి వేసి మరోమారు వేయించాలి ● కప్పు నీళ్లు, కప్పు చిలికిన పెరుగు వేసి కలపాలి ● సన్నని మంట మీద పదార్థాలన్నీ కలిసేవరకు కలుపుతుండాలి ● అప్పడం ముక్కలను ఇందులో వేసి, కొద్దిగా ఉప్పు జత చేసి రెండు నిమిషాలు ఉడికించాలి ● గరం మసాలా, కసూరీ మేథీ జత చేసి బాగా కలిపి దింపేయాలి.

స్టఫ్‌డ్ పాపడ్ రోల్స్

కావలసినవి: పసుపు – అర టీ స్పూను; మిరప కారం – అర టీ స్పూను; ధనియాల పొడి – ఒక టీ స్పూను; ఆమ్‌చూర్ – అర టీ స్పూను; జీలకర్ర – ఒక టీ స్పూను; సన్నగా తరిగిన పచ్చి మిర్చి – 1; అల్లం వెల్లుల్లి ముద్ద – 1 టేబుల్ స్పూను; మైదా పిండి – ఒక టేబుల్ స్పూను; కొత్తిమీర తరుగు – 3 టేబుల్ స్పూన్లు; పచ్చి బఠాణీ – పావు కప్పు; ఉడికించి, మెత్తగా మెదిపిన బంగాళ దుంప – రెండు కప్పులు; ఉప్పు – తగినంత; నూనె – డీప్ ఫ్రైకి సరిపడా; చిన్న సైజు అప్పడాలు – 10.

తయారీ: ● ఒక పాత్రలో మైదా పిండి, కొద్దిగా నీళ్లు పోసి దోసెల పిండి మాదిరిగా కలిపి పక్కనుంచాలి ● స్టౌ మీద బాణలిలో ఒక టేబుల్ స్పూను నూనె వేసి కాగాక, జీలకర్ర వేసి చిటపటలాడించాలి ● అల్లం వెల్లుల్లి ముద్ద వేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి ● పచ్చి బఠాణీ, ఉడికించి మెదిపిన బంగాళ దుంప, ఉప్పు, పసుపు, మిరప కారం, ధనియాల పొడి, ఆమ్ చూర్ పొడి వేసి కలపాలి ● ఒక్కో అప్పడాన్ని చల్ల నీళ్లలో 30 సెకన్ల పాటు ఉంచి తీసేయాలి ● అప్పడం మెత్తగా ఉన్నప్పుడే బంగాళ దుంప మిశ్రమం కొద్దిగా తీసుకుని అప్పడానికి ఒక చివర ఉంచి, జాగ్రత్తగా రోల్ చేసి, అంచులను మైదా పిండితో మూసేయాలి ● ఈ విధంగా అన్నీ చేసుకోవాలి ● స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, తయారుచేసి ఉంచుకున్న పాపడ్ రోల్స్‌ను అందులో వేసి కరకరలాడే వరకు వేయించాలి ● కిచెన్ టవల్ మీదకు తీసుకోవాలి ● గ్రీన్ చట్నీతో తింటే రుచిగా ఉంటాయి.

స్వీట్ అండ్ టాంగీ మసాలా పాపడ్ చాట్

కావలసినవి: ఉల్లి తరుగు – పావు కప్పు; ఉడికించిన బంగాళ దుంప – అర కప్పు; టొమాటో తరుగు – పావు కప్పు; గ్రీన్ చట్నీ – 2 టీ స్పూన్లు; స్వీట్ చట్నీ – 2 టీ స్పూన్లు; ఉప్పు – తగినంత; మిరప కారం – పావు టీ స్పూను; మిక్చర్ – రెండు కప్పులు; కొత్తిమీర తరుగు – 2 టేబుల్ స్పూన్లు; చాట్ మసాలా – అర టీ స్పూను; నిమ్మ రసం – అర టీ స్పూను; పచ్చి అప్పడాలు – 4 (మధ్యకు రెండు ముక్కలుగా కట్ చేయాలి)

తయారీ: ● స్టౌ మీద నాన్ స్టిక్ పాన్ ఉంచి, నూనె వేయకుండా, అప్పడాలను పేపర్ నాప్‌కిన్‌తో ఒత్తుతూ కాల్చి కోన్ ఆకారంలో చుట్టాలి (వేడిగా ఉన్నప్పుడే కోన్ ఆకారంలో చుట్టినప్పుడు అంచులు అవే అతుక్కుంటాయి ● ఈ విధంగా అన్నీ చేసుకుని పక్కన ఉంచుకోవాలి ● ఒకపాత్రలో ఉడికించిన బంగాళ దుంప ముక్కలు, ఉల్లి తరుగు, టొమాటో తరుగు, మిక్చర్, కొత్తిమీర తరుగు, ఉప్పు, మిరప కారం, చాట్ మసాలా, నిమ్మ రసం, స్వీట్ చట్నీ, గ్రీన్ చట్నీ అన్నీ వేసి బాగా కలపాలి ● తయారుచేసి ఉంచుకున్న కోన్‌లో ఈ మిశ్రమాన్ని ఉంచి, చాట్ మసాలా చల్లి అందించాలి ₹ స్నాక్‌లా చాలా రుచిగా ఉంటుంది.

నిర్వహణ:
డా. వైజయంతి పురాణపండ

మేషం
(మార్చి 21 - ఏప్రిల్ 19)

ARIES

ఏదో కారణంగా మన చేయి బెణికినట్లయితే ఆ బాధ తీరేంతవరకూ దానికి పనిని ఏమీ చెప్పం– చేయించం. దానిక్కారణం ఆ బాధ మరింత ఔతుందని. సరిగ్గా అలాగే ప్రస్తుతం మీకు గురువు (గురుగ్రహం) అనుకూలంగా లేదు. ఆ కారణంగా ఏదో ఓ ఆలోచనని చేసేసి పనుల్ని ముగించుకునేలా చేసేసుకుందామని భావించకండి. 'పనులు కాకపోవడం అనేదే మంచిది సుమా!' అనే తీరులో విషయం జటిలం అయిపోవచ్చు తొందరపడి చేసేస్తే. ప్రస్తుత దశలో శని నవమంలో ఉండి అకస్మాత్తుగా ఊహించని తీరులో కుటుంబ సభ్యులకి శారీరక అనారోగ్యాన్ని కలిగించవచ్చు. కాబట్టి ఈ సమాచారాన్ని చదువుతూ భయపడుతూ కూచోడం కాకుండా ఏ చిన్న అనారోగ్యం కనిపించినా, వెంటనే తగు జాగ్రత్తని పాటించాల్సిందే. తేలికపాటి ఆరోగ్య పరీక్షలని చేయించుకోవడం గానాఇ లేదా ఇటీవల వైద్యుడు చెప్పిన సూచనలని కచ్చితంగా పాటించడం గాని చేయాల్సిందే. ఎవరో ప్రోత్సహిస్తున్నారు కదా! అనీ, 'మేం అండగా ఉంటాం కదా!' అనీ గట్టి అండగా పలుకుతున్నారు కదా! అనీ ఇంటిని కట్టడం, మరమ్మతులు చేయడం అనే వాటిని వెంటనే ప్రారంభించెయ్యకండి. అయిన వారితో ఇలాంటి వ్యవహారాలు చేసుకోవడం, చూసుకోవడం కంటె నిక్కచ్చిగా మాట్లాడుకుంటూ బయటి వారితో పనుల్ని సాధింపజేసుకోవడం ఉత్తమం. అసూయతోగాని, శత్రుత్వంతోగాని ఎవరైనా ఓ చిన్నపాటి నిందని వేస్తే వెంటనే ప్రతిస్పందించెయ్యండి. ఎంత తేలికగా మీరు తీసుకోగలిగితే అంతా మీకు శుభమే ఔతుంది. ఎంత తీవ్రంగా దాన్ని పరిగణిస్తే ప్రస్తుత దశలో అంత ఇబ్బందీ కలిగే అవకాశముంది.

లౌకిక పరిహారం: నిందని పట్టించుకోకండి. ఆరోగ్య శ్రద్ధ అవసరం.
అలౌకిక పరిహారం: శ్రావణం కాబట్టి ఎనమండుగురు స్త్రీలకి పళ్లు పంచుకోండి అమ్మ పేరిట.

మిథునం
(మే 21 - జూన్ 20)

GEMINI

ఎక్కడైనా 'శత్రుభయం' ఉందనే మాట వినిపించగానే కిట్టని ఇరుగుపొరుగు వారినీ, పై అధికారుల్నీ, ఇంతకుముందు విరోధం ఎవరితో వచ్చిందో వారినీ ఊహించుకుంటారు మనసులో శత్రువులంటే వారేననుకుంటూ. అయితే కుటుంబ సభ్యులతోనే చిన్న వాగ్వివాదం వచ్చేలా ఉంది గురుగ్రహం 6వ ఇంట ఉన్న కారణంగా. జ్యోతిషం ఎంత గొప్ప శాస్త్రమంటే, రాబోయే వ్యతిరేక ఫలితం– వచ్చే కష్టాన్ని చెప్పి– దానికి పరిహారాన్ని కూడా చెప్పేంతటి ఉత్తమమైన శాస్త్రం. ఆ కారణంగా కుటుంబ సభ్యులకి– అది కొంటా– ఇదికొంటా– వంటి వాగ్దానాలనియ్యద్దు. ఇయ్యకూడదు. వాదం పెరుగుతోందనుకున్నప్పుడు తగ్గిపోవడం అవశ్యకర్తవ్యం. 'నేను నెగ్గగలిగా'నని మీ సంతానం అనుకున్నా మీరేం మనసుతో పట్టించుకుని భావించకండి ఆ సంఘటనని. చేతికి కదా దెబ్బ తగిలింది– నాక్కాదు కదా!– అని శరీరం ఎలా అనుకోలేదో అలాగే మీరూ మానసికంగా ఈ స్థితి కొద్దిగా ఇబ్బంది అనుకుంటూ ఉన్నా అది ముందునాటికి మీకు మంచిగానే పరిణమిస్తుందని గ్రహించుకోండి.

7వ ఇంట ఉన్న కేతువు ఏ అనారోగ్యాన్ని కల్గించాలా అని ఎదురు చూస్తూ ఉంటాడు కాబట్టి వీధి భోజనాలని పూర్తిగా మానుకోండి. ఇంట్లోనే చేయించుకుని వెంట తీసుకుపొండి. మన ఆరోగ్యం కంటె గొప్పది కాదు మన హోదాని చూపించుకోవడం!

సాధారణంగా నిదానంగా ఉంటూ వ్యవహరిస్తున్నా నోరు చేసుకోవలసిన పరిస్థితే గనక వస్తే– వెనకాడకండి. శ్రుతి మించకుండా ప్రయాణిస్తూ మాటకి సమాధానాన్ని గట్టిగా చెప్పండి.

లౌకిక పరిహారం: వాగ్దానాలనియ్యద్దు. ఆరోగ్య నియమాలని పాటించకండి.
అలౌకిక పరిహారం: శ్రావణం కాబట్టి ఎనమండుగురికి స్వయంగా పాదాలకి పసుపు పూయండి.

సింహం
(జూలై 23 - ఆగస్ట్ 22)

LEO

మళ్లీ పూర్వ జీవితపు చాయలు మీలో ప్రవేశిస్తూ అప్పులు చేయడం, అప్పటికేదో ఓ తీరుగా సమస్యా పరిష్కారం కోసం ఏదో ఓ మాటని అనేసి దానికి కట్టుబడలేక మరో మాటని మాట్లాడడం... వంటివి చేసే అవకాశముంది. శనిగ్రహం 5వ ఇంట ఉన్నందున పైకి ఆనందపడేలా సమస్యని నివారించుకునేలా చేసుకోగలిగానని మిమ్మల్ని మీరు అభినందించుకోగలిగేలా చేస్తాడు గాని ఆ మీదట ఇబ్బందికి గురి చెయ్యవచ్చు. రుజు మార్గంలోనే ఉండండి. ఏ సమస్యా లేదు– ఉండదు కదా!

విదేశాలనుండి కొంత ఎక్కువకాలం ఉండే అవకాశమిస్తామంటూ ఆహ్వానం రావచ్చు. వెంటనే నమ్మేసి ఖర్చు చేసేసుకోకండి రాకపోకల విషయంలో కచ్చితమైన పద్ధతిలో నియమ నిబంధనల్ని మాట్లాడుకుని మాత్రమే ఆ పనిలోకి దిగండి.'వచ్చిన అవకాశాన్ని వదిలేసుకుంటావా? అనుమానాలు వీడి వెళ్లిపో!' అని ప్రోత్సహించేవాళ్లు ఆ మీదట ఏది జరిగినా తప్పుకుంటారు సమాధానాన్ని దాటవేస్తూ. శుభకాలం– రాహువు అనుకూలిస్తూ ఉన్న కారణంగా– ఉంది కాబట్టి, తగు జాగ్రత్తలని తీసుకున్నందువల్ల పని చెడిపోదని గ్రహించండి. 5వ ఇంట కేతువున్న కారణంగా మీ వల్ల మీ చుట్టూ ఉన్న అందరికీ సుఖమూ శుభమూ ఆర్థిక లాభమూ సమస్యా పరిష్కారమూ వంటివి జరుగుతూ ఉంటాయి. కీర్తి లాభం మీకు కలుగుతూ ఉంటుంది గాని, ఈ వ్యవహారాల్లో తలమునకలౌతున్న కారణంగా మీకు సకాల నిద్రా సకాల భోజనం ఉండకపోవచ్చు. ఆ మధ్య శస్త్ర చికిత్స దాకా మీ ఆరోగ్య పరిస్థితి వెళ్లిన కారణంగా మరింత జాగ్రత్త తప్పనిసరి అని గ్రహించండి. వీధి భోజనాలు తప్పక మాని తీరాలని అర్థం చేసుకోండి.

లౌకిక పరిహారం: వ్యవహారంలో జాగ్రత్త– ఆరోగ్యంలో శ్రద్ధ అవసరం.
అలౌకిక పరిహారం: శ్రావణ లక్ష్మి పేరిట 8 మంది ముత్తైదువులకి పూలని తలలో ముడిచి రండి.

వృషభం
(ఏప్రిల్ 20 - మే 20)

TAURUS

ఎత్తు ప్రదేశానికి వెళ్తున్నప్పుడు ఎంతటి వాహనమైనా తనంత తానే ఎలా వేగాన్ని తగ్గించుకునే పరిస్థితికొస్తుందో, అదేవిధంగా శనిగ్రహం 8వ ఇంట ఉన్న కారణంగా ప్రతి పనీ నిదానంగా నడుస్తూ అనుకున్న సమయానికి పూర్తి చేయలేని– పూర్తి కాని విధంలో ఉంటుంది. దీన్ని వేగవంతం చేయాలని ప్రయత్నిస్తే అధిక వ్యయం మాత్రమే కావచ్చు కాని, ప్రయోజనం నెరవేరకపోవచ్చు. 'పెద్దలు' అనే మాటకి వయసులో, అధికారంలో పెద్దలనేది ఒక అర్థమయితే, మనకంటె అనుభవం కలవాళ్లనేది నిజమైన అర్థం. మీ విషయంలో. ఆ కారణంగా మీకంటె వయసులో చిన్నవాడనే అభిప్రాయంతో ఆయన్ని సలహా/ సూచనలని అడగడాన్ని అవమానంగానూ, తక్కువదనంగానూ భావించకండి. కార్యసాధకుడైన వ్యక్తి ఏ పరిస్థితికి ఏది అనుకూలమో అలా ప్రవర్తిస్తాడు. అదే సరైన మార్గం కూడా. ఎంత జాగ్రత్తగా ఉంటున్నా ఉండదలిచినా కూడా ఏదో ఒక దురదృష్టకాలంలో నోరు రగిలి పై అధికారులతో కఠినంగా మాట్లాడే సందర్భం కనిపిస్తోంది. మిమ్మల్ని మీరు ఎంతగా నియంత్రించుకోగలిగితే అంతగానూ 2వ ఇంట ఉన్న రాహువు– బలహీనుడై ఏ అపకారాన్నీ రాకుండా దూరం చేయగలుగుతాడు– తాను ఏమీ వ్యతిరేకతని కల్గింపజేయలేకపోతాడు కూడా. రాహువుతో పాటు కేతువు కూడా అననుకూలంగా ఉన్న కారణంగా సరైన ఆలోచనలు తట్టకపోవచ్చు. అలాంటి అననుకూల పరిస్థితుల్లో తాత్కాలిక మనశ్శాంతి కోసం తీర్థయాత్రలూ పుణ్యనదీస్నానాలూ.. ఇలా చేయవచ్చు. దూర దూర ప్రయాణాలు కూడా ఉండచ్చు. అయితే ఆరోగ్యభంగం ఉండని కారణంగా శారీరకంగా దృఢంగానే ఉండగలుగుతారు.

లౌకిక పరిహారం: పరిస్థితికి అనుగుణంగా సాగిపొండి తప్ప ఎదురు తిరగవద్దు.
అలౌకిక పరిహారం: శ్రావణం కాబట్టి అమ్మ పేరిట రోజూ ఒకరికి కుంకుమని పెట్టి రండి.

కర్కాటకం
(జూన్ 21 - జూలై 22)

CANCER

ప్రస్తుతం గురుగ్రహం 6వ ఇంట ఉన్న కారణంగా 'అన్నీ నాకే తెలుసు– నేను చెప్పినట్లు వినాల్సిందే!' మీ మాటకి విలువనియ్యను– మీరు చెప్పినట్లు చేయను, చేయనివ్వను'అన్న తీరుగా ఉండకండి. మీరు చేయలేకపోవచ్చు సరికదా మిగిలిన వారి సహాయ సహకారాలని తృణీకరించి మాట్లాడుతున్న కారణంగా అందరూ పనిని మీ మీదికి నెట్టేసి చోద్యం చూస్తూ కూచునే ప్రమాదముంది. భగవంతుడు చేతికి 5 వేళ్లనిచ్చింది అందరి సహకారమూ అవసరమని మనకి తెలియజేయడానికే. రాహుగ్రహం అననుకూలంగా ఉన్న కారణంగా ఏవైనా కంటి సమస్యలు ఇంతకుముందే ఉన్నా– లేక ప్రస్తుతం ఏదో ఉందేమో అనే అనుమానమున్నా– కళ్లజోడు ఉన్నా దాన్ని ధరించకుండా ఉంటున్నా వెంటనే శ్రద్ధ పెట్టండి. కంటికి శత్రువు రాహువు. అలాగే ఎముకల విషయంలో తగు జాగ్రత్త తప్పనిసరి. వయసు ఎక్కువ ఉన్న వారు ఎత్తు లెక్కి వస్తువుల్ని అందుకోవడం, అలాగే తడి నేలమీద అజాగ్రత్తగా నడవడం సరికాదు. ఇవన్నీ ముందుచూపు జాగ్రత్తలు తప్ప భయపెట్టడం కాదని గ్రహించండి. విదేశాలకి వెళ్లే అవకాశముంది. తగు ప్రయత్నం చేయడం మంచిదే. శరీరం బాగా సహకరిస్తునే ఉంది కదా అనే ఉద్దేశ్యంతో గాలిపటంలాగా ఎక్కడికి పడితే అక్కడికి తిరిగేస్తారు. గమనించుకోండి ఆరోగ్యాన్ని. ఒక్కసారంటూ వైద్యునికి దొరికి(పో)తే ఈ పనులన్నింటినీ దూరంగా జరిపేందుకు సిద్ధంగా ఉన్నాడు శని. కాబట్టి ముందూ వెనకా చూసుకుని మాత్రమే అవసరమనిపిస్తేనే ప్రయాణించడం అవసరం. విదేశాలకి వెళ్లే అవకాశం పుష్కలంగా ఉన్నందున తగినంతగా– దేనికోసం పిలుస్తున్నారో– ఆ విషయం గురించిన విజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది.

లౌకిక పరిహారం: కన్ను, ఎముకల గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
అలౌకిక పరిహారం: శ్రావణం కాబట్టి 8 తోరాలకి పూజ చేసి ఎనమండుగురికి ధరింపజేయండి.

కన్య
(ఆగస్ట్ 23 - సెప్టెంబర్ 22)

VIRGO

లోహ వ్యాపారులకి– బంగారం వెండి ఇత్తడి రాగి కంచు వర్తకులకి ఆర్థికలాభం బాగా ఉంది. వస్త్ర వ్యాపారులకి సరుకైతే అమ్ముడుపోవచ్చు కాని, రొఖ్ఖం రావడానికి సమయం పట్టచ్చు. ఈలోగా తాత్కాలికంగా మానసిక ఆందోళన తప్పక పోవచ్చు. ఆలోచించుకుని అప్పు వ్యాపారాన్ని చేయడం మంచిది. వ్యవసాయదారులకి మంచి అనుకూల కాలం. తప్పక పంట దిగుబడి గట్టిగా ఉంటుందనే నమ్మకంతో పాటు, ప్రస్తుతపు వ్యవసాయ పనులన్నీ తక్కువ పెట్టుబడితో సాగిపోతాయి. దాదాపు కౌలుకిచ్చేసుకుందామనే స్థాయి ఆలోచనకి వెళ్లిన మీరు, మళ్లీ సొంత వ్యవసాయమే చేసుకుందామనే ఊహకీ, సొంత వ్యవసాయాన్ని చేసుకోగలననే ఆత్మస్థైర్యానికీ వచ్చేస్తారు. ఇది మంచి పరిణామం. అవివాహితులకి వివాహ ప్రయత్నాలని ముమ్మరం చేస్తారు. కొద్ది అనుకూల దిశగా ప్రయత్నిస్తే శుభకార్యం జరిగే అవకాశముంది. ఒక ముఖ్యమైన విషయాన్ని పదిమంది మేధావుల మధ్యపెట్టవద్దనేది లోకం అనుభవం అనే రెండూ చెప్పే విషయం కాబట్టి తదనుగుణంగా ప్రవర్తించి మంగళ వాద్యాలని మోగించుకోండి ఇంట్లో. కాలం అనుకూలంగా ఉన్న కారణంగా చెప్తున్న విషయం ఇది. కేతువు 4వ ఇంట ఉన్న కారణంగా అయిన వాళ్లతో వాద వివాదాలూ మనఃస్పర్థలూ వచ్చే అవకాశముంది కాబట్టి శ్రుతిమించి పరిహాసాలూ ఒకరినొకరు దెప్పుకోవడాలూ పాత విషయాలని తవ్వుకోవడాలూ వద్దే వద్దు. ఇంకా జాగ్రత్తగా ఆలోచిస్తే సంతానం గాని కొద్దిగా ఆవేశానికి లోనౌతూ కనిపిస్తే ఆ ప్రదేశాన్ని వీడి వెళ్లిపొండి తప్ప అక్కడే నిలబడి దీటుగా సమాధానాన్ని చెప్పి నోరు మూయించాలని ప్రయత్నించకండి. సమస్య ఉత్పన్నం కాకుండా జాగ్రత్త పడడం విజ్ఞుల లక్షణం.

లౌకిక పరిహారం: శుభకాలం నడుస్తోంది వాద వివాదాలు వద్దు.
అలౌకిక పరిహారం: శ్రావణ లక్ష్మి పేరిట 8 మందికి గంధాన్ని పూసి రండి.

కేరళ స్టైల్ పాపడ్ కర్రీ

కావలసినవి: బంగాళ దుంప ముక్కలు - ఒక కప్పు; కేరళ అప్పడాలు - 10; ఉల్లి తరుగు - ఒక కప్పు; అల్లం ముద్ద - ఒక టీ స్పూను; తరిగిన పచ్చి మిర్చి - 2 ; పసుపు - అర టీ స్పూను; మిరప కారం - 2 టీ స్పూన్లు; ఇంగువ - కొద్దిగా; ధనియాల పొడి - ఒక టీ స్పూను; ఉప్పు - తగినంత; ఆవాలు - ఒక టీ స్పూను; నూనె - డీప్ ఫ్రైకి సరిపడా; కొబ్బరి నూనె - 3 టీ స్పూన్లు (పోపు కోసం).

తయారీ: ● స్టా మీద బాణలిలో నూనె కాగాక, అప్పడాలు వేయించి తీసి పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి ● అదే బాణలిలో బంగాళ దుంప ముక్కలు వేసి కరకరలాడేవరకు వేయించాలి ● స్టా మీద చిన్న బాణలిలో కొబ్బరి నూనె వేసి కాగాక ఆవాలు వేసి చిటపటలాడించాలి ● ఇంగువ, పచ్చి మిర్చి తరుగు, అల్లం ముద్ద వేసి బాగా కలపాలి ● ఉల్లి తరుగు జత చేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి ● మిరప కారం, పసుపు, ధనియాల పొడి జత చేసి మరో మారు కలియబెట్టాలి ● వేయించుకున్న బంగాళ దుంప ముక్కలు, అప్పడం ముక్కలు వేసి కలిపి దింపేయాలి ● ఈ కూర అన్నంలోకి రుచిగా ఉంటుంది ● స్నాక్‌లాగ కూడా తినొచ్చు.

పాపడ్ స్టఫ్‌డ్ పరాఠా

కావలసినవి: గోధుమ పిండి - ఒక కప్పు; ఉప్పు - తగినంత; నూనె - డీప్ ఫ్రైకి సరిపడా; అప్పడాలు - 4; గరం మసాలా - పావు టీ స్పూను; ఎండు మిర్చి - 4 (చిన్న చిన్న ముక్కలు చేయాలి).

తయారీ: ● ఒక పాత్రలో గోధుమ పిండి, ఉప్పు వేసి తగినన్ని నీళ్ల జత చేసి చపాతీ పిండిలా కలుపుకుని, అరగంట సేపు పక్కన ఉంచాలి ● అప్పడాలను నూనె లేకుండా పెనంమీద కాల్చి, చేతితో మెదుపుతూ మెత్తగా పొడి చేయాలి ● ఒక పాత్రలో అప్పడాల పొడి, గరం మసాలా, ఎండు మిర్చి ముక్కలు, ఉప్పు వేసి బాగా కలపాలి ● చపాతీ పిండిని చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి ● ఒక్కో ఉండను, చేతితో గుండ్రంగా చేయాలి ● అప్పడాల పొడి మిశ్రమం అందులో ఉంచి మధ్యలోకి మడిచి, అంచులు మూసేయాలి ● అప్పడాల కర్రతో జాగ్రత్తగా ఒత్తుకోవాలి ● స్టా మీద బాణలిలో నూనె కాగాక వీటిని ఒక్కొక్కటిగా వేసి ఎక్కువ సేపు వేయించి పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి ● టొమాటో సాస్, చిల్లీ సాస్‌లతో తింటే రుచిగా ఉంటాయి.

హెల్త్ టిప్ తాజాశ్వాస కోసం...

నోటి దుర్వాసన ఒక పెద్ద సమస్య. కొన్నిసార్లు ఇది శరీరంలో వివిధ రుగ్మతల వల్ల వచ్చినా, చాలావరకు అనారోగ్యకరమైన అలవాట్ల వల్లే ఈ సమస్య తలెత్తుతుంది. రసాయనాలతో కూడిన మౌత్ ఫ్రెష్‌నర్లకి బదులు కొన్ని చిన్న చిట్కాలు, ముందు జాగ్రత్తలతో దీన్ని నులువుగానే అరికట్టవచ్చు.

● ఆపిల్ లేదా క్యారట్‌ను రోజు తినడం వలన పళ్లపైన, నాలుకపైనా ఉండే మలినాలు తొలగి శ్వాస శుభ్రంగా, ఉంటుంది. ● నోటి దుర్వాసనకు కాఫీ కూడా ఒక కారణమేనని పరిశోధనలలో తేలింది. అయితే కాఫీ బదులు గ్రీన్ టీ తీసుకోవడం శ్వాసనే కాదు, ఆరోగ్యాన్నే కూడా మెరుగు పరుస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి.

● కొబ్బరి, కొబ్బరి నూనె ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నెన్నో అని తెలిసిందే. అయితే వీటిల్లో శ్వాసను మెరుగు పరచడం కూడా ఒకటి. కొద్దిపాటి కొబ్బరి నూనెను నోటిలోకి తీసుకుని నాలుగైదు సార్లు పుక్కిలించడం వలన నోట్లోని హానికారక బాక్టీరియా తొలగి పంటిచిగుళ్ల ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడు తుంది.ఫలితంగా నోటి దుర్వాసన దూరం అవుతుంది.

ఫుడ్ ప్రింట్స్

స్వాతంత్ర్యం తరవాత కూడా

స్వాతంత్ర్యానికి పూర్వం ఇవి చాలా ఫేమస్... దేశవ్యాప్తంగా కొన్ని ప్రదేశాలలో రకరకాల వంటకాలను ఆ తరంవారు ఆ రోజుల్లో కొత్తగా పరిచయం చేశారు. అవి నేటికీ అందరినీ ఆకర్షిస్తూనే ఉన్నాయి. ఓల్డ్ ఈజ్ గోల్డ్... గతం ఎన్నటికీ ఔట్‌డేటెడ్ కాదు. వంద సంవత్సరాల నాటి వంటకాలను నేటికీ ఆస్వాదిస్తున్నారు. నాటి నుంచి నేటి వరకు వాటికి ఉన్న క్రేజు కొద్దిగా కూడా తగ్గలేదు. భోజన ప్రియులను ఎన్నడూ నిరాశ పరచలేదు ఈ క్విజీన్లు. ఈ తరం వారిని కూడా అటు లాగుతున్నాయి. అటువంటి వాటిలో కొన్నింటిని ఈ సందర్భంగా గుర్తు చేసుకుందాం...

టుండే కబాబీ - లక్నో

1905లో లక్నోలో హాజీ మురాద్ అలీ 'టుండే కబాబీ'ని ప్రారంభించారు. ఇక్కడ రుచికరమైన మాంసాహార కబాబ్, కుర్మా, బిర్యానీలు లభ్యమవుతాయి. లక్నో నవాబు దగ్గర పనిచేసిన వంటవాడు ఈ క్విజీన్‌లో వంట చేసేవాడు. లక్నోలోని అతి పురాతన ఇరుకుసందుల్లో ఉంది ఈ క్విజీన్. ఇప్పటికీ పాత పద్ధతిలోనే మాంసాహార వంటకాలను తయారుచేస్తున్నారు. ఆ పురాతన వంటకాలను నేటికీ ఆస్వాదిస్తున్నారు.

2 ఇండియన్ కాఫీ హౌస్ - కలకత్తా

ప్రెసిడెన్సీ కాలేజీ విద్యార్థులంతా ఇండియన్ కాఫీ హౌస్‌కి వచ్చి, ఎన్నోరకాలుగా చర్చించుకునేవారు. కాలేజ్ స్ట్రీట్‌లో ఉన్న ఈ ఇండియన్ కాఫీహౌస్‌కి రవీంద్రనాథ్ ఠాగూర్, అమర్త్యసేన్, మన్నాడే, సత్యజిత్‌రే, రవిశంకర్ వంటివారు తరచుగా వెళ్తుండేవారట. మటన్ కట్‌లెట్, చికెన్ కబిరాజీలు నేటికీ తక్కువ ధరకు అక్కడ దొరుకుతున్నాయి.

3 బ్రిటానియా అండ్ కో - ముంబై

1923లో ముంబై ఫోర్ట్ ఏరియాలో బ్రిటిషు ఆఫీసర్లు మొట్టమొదటి బ్రిటానియా కంపెనీ ప్రారంభించారు. ఒక సంప్రదాయ పార్సీ ఫేర్ జరిగినప్పుడు బ్రిటానియా బిస్కెట్లు అక్కడి వారి ఆకలి తీర్చాయి. ఇప్పటికీ వారి ఘనతను ప్రతిబింబిస్తూ, నాటి ఫర్నిచర్‌ను అలాగే ఉంచి, కొన్ని కొత్త వస్తువులను జత చేశారు. మటన్, చికెన్ బెర్రీ పులావ్ వీరి ప్రత్యేకత.

4 మావల్లి టిఫిన్ రూమ్ - బెంగళూరు

మావల్లి టిఫిన్ రూమ్ అనే కంటే ఎంటిఆర్ అంటేనే అందరికీ పరిచితం. 1924లో యజ్ఞనారాయణ మయ్యా ఎంటిఆర్‌ను ప్రారంభించారు. 1975 - 76 ప్రాంతంలో దేశంలో ఎమర్జెన్సీ విధించిన సమయంలో ఎంటిఆర్ వారు అతి తక్కువ ధరలకు భోజనం సరఫరా చేయడంతో ఎంటిఆర్‌కి చాలా నష్టాలు వచ్చాయి. దానితో ఇన్‌స్టంట్ సరుకుల వ్యాపారం ప్రారంభించారు. రెడీ టు ఈట్ స్నాక్స్, చట్నీలు, రసం పొడులు అమ్మడం ప్రారంభించారు. వెండి వస్తువులను ఉపయోగించడం వీరి ప్రత్యేకత.

5 కరీమ్స్ - న్యూఢిల్లీ

1913లో హాజీ కరీముద్దీన్ 'కరీమ్'ను ఢిల్లీలో చాందినీచౌక్ నడిబొడ్డున ప్రారంభించారు. ఇక్కడ లభించే రుచికరమైన వంటకాలకుగాను అనేక అవార్డులు అందుకున్నారు కరీముద్దీన్. నోరూరించే మాంసాహార వంటకాలు ఇక్కడ ప్రత్యేకం. చుట్టూ అందమైన జామా మసీదుతో అందరినీ ఆ ప్రదేశం ఆకట్టుకుంటుంది. మొఘలుల కాలం నాటి నుంచి ఉన్న వంటకాలను కరీమ్ తయారుచేసి ఫుడ్ లవర్స్‌కి రుచి చూపించారు. మటన్ నిహారీ, చికెన్ జహాంగీరీ వంటకాల పేరు చెప్పగానే నోరూరని వారు ఉండరు.

6 జోషీ బుద్ధాకాకా మాహిమ్ హల్వావాలా - ముంబై

ముంబై మాహిమ్‌లో ఇదొక చిన్న హల్వా షాపు. ఈ షాపును సుమారు 200 సంవత్సరాల క్రితం... గిరిధర్ మావ్‌జీ ఒక ప్రత్యేకమైన హల్వా తయారుచేసి అమ్మడం ప్రారంభించాడు. అతి తక్కువ కాలంలోనే ఈ హల్వా ముంబై నగరమంతా వ్యాపించి, అందరి ఆదరణకు నోచుకుంది. దేశం నలుమూలల నుంచి ఎంతోమంది మిఠాయి ప్రేమికులు ఇక్కడకు వచ్చి, మాహిమ్ హల్వా కొని తింటుంటారు. ఇతర సంప్రదాయహల్వాలకు విరుద్ధంగా, ముంబై హల్వా విలక్షణంగా ఉంటుంది. గోధుమపిండి, పంచదార, నెయ్యి ఈ మూడింటినీ కలిపి, కర్రతో రోల్ చేసి, షీట్లుగా తయారుచేసి, చల్లారబెట్టి, చతురస్రాలుగా కట్ చేసి అమ్ముతారు.

7 రాయర్స్ మెస్ - చెన్నై

చెన్నై మైలాపూర్‌లోని ఒక మారుమూల ప్రదేశంలో రాయర్స్ మెస్‌ను 1940లో శ్రీనివాసరావు ప్రారంభించారు. ఆయనను అందరూ ప్రేమగా 'రాయర్' అని పిలుచుకుంటారు. 80 సంవత్సరాలుగా రుచికరమైన ఆహారం అందిస్తున్నారు. ఇక్కడ ఇడ్లీలు, కరకరలాడే వడలు (గట్టి చట్నీతో), ఘుమఘుమలాడే వేడి వేడి కాఫీ దొరుకుతాయి. ఎంతోమంది భోజన ప్రియులు ఇక్కడకు వచ్చి కొన్నిగంటలు గడిపి వెళ్తుంటారు. పరిశుభ్రతను పాటిస్తారు. రుచిలో ఏ రోజూ లోటు రాదు. అందుకే దూరమని కూడా ఆలోచించకుండా ఫుడ్ లవర్స్ ఇక్కడకు వస్తుంటారు.

8 షేక్ బ్రదర్స్ బేకరీ - పూణె

1800 సంవత్సరంలో షేక్ గులామ్ ఇబ్రహీం 'షేక్ బ్రదర్స్ బేకరీ'ని స్థాపించారు. గౌహతిలో అందరినీ ఆకట్టుకోవడమే కాకుండా, అక్కడకు వెళ్లి తినడం నిత్యకృత్యంగా మారింది. స్థానికులు మాత్రమే కాకుండా బ్రిటిషు అధికారులు కూడా ఇక్కడ తినేవారు. జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీలకు ఈ బేకరీ ఉత్పత్తులంటే మమకారం. నెహ్రూ గౌహతి వచ్చినప్పుడల్లా ఆయన టేబుల్ మీద చీజ్ సిప్పర్స్‌ని తప్పనిసరిగా అందించేవారు.

9 మిత్ర సమాజ్ - ఉడిపి

సుమారు వంద సంవత్సరాల క్రితం సంప్రదాయ ఉడిపి రెస్టారెంటును స్థాపించారు. అక్కడ రుచికరమైన దోసె, బులెట్ ఇడ్లీ, గోలీ బాజే (మంగళూరు బజ్జీ) ప్రత్యేకంగా లభిస్తాయి. ఆలయ సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. ఇక్కడి వంటకాల్లో ఉల్లి, వెల్లుల్లి నిషేధం. ఇక్కడకు కొత్తగా వచ్చేవారు తప్పనిసరిగా రుచి చూడవలసినవి... మంగళూరు బన్, మసాలా దోసె, దక్షిణ్ కన్నడ స్టైల్ ఖాస్తా కచోరీ, బాదం పాలు.

10 కేసర్ దా ధాబా - అమృత్‌సర్

పాకిస్థాన్ షేఖ్‌పురాలో 1916లో లాలా కేసర్ మాల్ తన భార్యతో కలిసి ధాబాను ప్రారంభించారు. 1947 లో భారత్ నుంచి పాక్ వేరుపడిన తరవాత ఇది అమృత్‌సర్‌కి మారడంతో, అమృత్‌సర్‌కి ఇదొక ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది. ఇక్కడకు లాలా లజపతిరాయ్, జవహర్‌లాల్ నెహ్రూ తరచుగా వస్తుండేవారట. ఈ ధాబాలో లభించే మృదువైన వెల్వెట్ లాంటి దాల్ మఖ్‌నీ రుచి చూడవలసిందే. సన్నని మంట మీద ఒకరోజు రాత్రంతా ఉడికిస్తారు, ప్లేటులో అందించడానికి ముందు క్రీమ్‌తో అలంకరిస్తారు. ఇక్కడ ప్రత్యేకంగా తయారయ్యే క్రీమీ పాలక్ పనీర్, స్టఫ్‌డ్ పరాఠా, ఫిర్నీలను తప్పనిసరిగా రుచి చూసి తీరవలసిందే.

సినిమా

● బేబీ సాయి తేజస్విని, వెంకటేశ్

వినోదాల ఎర్రచీర

శ్రీకాంత్ కీలక పాత్రలో, అలీ, బేబీ సాయి తేజస్విని, కారుణ్య చౌదరి, రఘుబాబు, కమల్ కామరాజు, అజయ్, శ్రీరాం ముఖ్య పాత్రల్లో తెరకెక్కుతోన్న చిత్రం 'ఎర్రచీర'. సత్యసుమన్ బాబు దర్శకత్వంలో బేబీ ఢమరి సమర్పణలో శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతోన్న ఈ సినిమా సెప్టెంబర్ 20న విడుదలవుతోంది. ఈ సినిమా మోషన్ పోస్టర్‌ను హీరో వెంకటేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సత్యసుమన్ బాబు మాట్లాడుతూ– ''హారర్, యాక్షన్, సస్పెన్స్ ప్రధానంగా రూపొందుతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. చేజింగ్ సీన్స్, హారర్, కామెడీ హైలైట్. షూటింగ్ ముగింపు దశలో ఉంది. మరోవైపు నిర్మాణానంతర పనులు పూర్తవుతున్నాయి. త్వరలో టీజర్‌ని విడుదల చేయనున్నాం'' అన్నారు. ''ఈ నెల చివరి నాటికి అన్ని పనులు పూర్తి చేస్తాం. ప్రియాంక అగస్టీన్–రఘుబాబు– ఫిష్ వెంకట్‌ల ప్రత్యేక గీతం మా సినిమాలో మరో హైలైట్'' అన్నారు ఎగ్జిక్యూటివ్ నిర్మాత తోట సతీష్. ఈ చిత్రానికి కెమెరా: చందు, సంగీతం: ప్రమోద్ పులిగిల్ల.

కోలీ కాలింగ్!

'కబీర్‌సింగ్' సక్సెస్ జోష్‌లో ఉన్నారు బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ. ఇప్పుడు ఆ జోష్ రెట్టింపు అయ్యిందట. విజయ్ హీరోగా లోకేష్ కనగరాజన్ దర్శకత్వంలో ఓ తమిళ సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా కియారా అద్వానీ కోసం సంప్రదింపులు జరుపుతున్నారట టీమ్. మరి.. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సరసన నటించే చాన్స్ వస్తే కియారా కాదనుకోరని ఊహించవచ్చు. మహేశ్‌బాబు 'భరత్ అనే నేను' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయం అయ్యారీ బ్యూటీ. ఆ తర్వాత రామ్ చరణ్ సరసన 'వినయ విధేయ రామ' సినిమాలో హీరోయిన్‌గా చేశారు. ఇప్పుడు విజయ్ ఆఫర్‌కి ఓకే చెబితే తమిళంలో కియారాకి ఇది తొలి సినిమా అవుతుంది.

● కియారా అద్వానీ

స్నేహితుడి కోసం...

● శైలజ, పవన్

పవన్, శైలజ జంటగా జి.మురళి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మేరాదోస్త్'. వి.ఆర్. ఇంటర్నేషనల్ పతాకంపై పి.వీరారెడ్డి నిర్మించారు. వి.సాయిరెడ్డి స్వరాలు సమకూర్చిన ఈ చిత్ర పాటలను తెంగాణ వాటర్ బోర్డ్ చైర్మన్ వి.ప్రకాశ్, డిజిక్వెస్ట్ బసిరెడ్డి, నిర్మాత బెక్కెం వేణుగోపాల్ విడుదల చేశారు. జి.మురళి మాట్లాడుతూ– ''డైనమిక్ లాంటి అమ్మాయి ఒక బలహీనుణ్ణి ప్రేమిస్తుంది. ఓ సందర్భంలో ఆ అమ్మాయిని ఒక రాక్షసుడు ఎత్తుకెళ్తాడు. ఆ బలహీనుడి మిత్రుడెన హీరో... ఆ రాక్షసుడ్ని సంహరించి ఆ అమ్మాయిని ఎలా రక్షించాడు? అనే కథాంశంతో రూపొందిన చిత్రం 'మేరాదోస్త్'. వీరారెడ్డిగారు ఇచ్చిన సహకారంతో ఎక్కడా రాజీ పడకుండా తెరకెక్కించాం'' అన్నారు. ''మురళి చెప్పిన కథ నచ్చడంతో సినిమా రంగంలోకి అడుగుపెట్టాం. 'మేరాదోస్త్' అందరికీ నచ్చే సినిమా అవుతుందన్న నమ్మకంతో ఉన్నాం'' అన్నారు పి.వీరారెడ్డి. ''సినిమా అంటే చిన్నప్పటి నుంచి చాలా ఆసక్తి. ఆరో తరగతి నుంచే సినిమాలు విపరీతంగా చూసేవాణ్ణి. అల్లాణి శ్రీధర్‌గారి వద్ద దర్శకత్వశాఖలో పని చేశాను. అనుకోనుకుండా రాజకీయాల్లోకి వెళ్లాను. ఆ తరుణంలోనే తెంగాణ ఉద్యమం ప్రారంభం కావడంతో సినిమాకు దూరమయ్యాను. ఎప్పటికైనా మంచి సినిమా తీయాలని ఉంది'' అన్నారు వి.ప్రకాశ్. నిర్మాత సాయి వెంకట్ మాట్లాడారు. ఈ చిత్రానికి సంగీతం: వి.సాయిరెడ్డి, కెమెరా: సుధీర్.

తుల
(సెప్టెంబర్ 23 - అక్టోబర్ 22)

రాహువు 9వ ఇంట ఉన్న కారణంగా ఎంతగా ప్రయత్నించినా పనులు కాకపోవడమంటూ ఉండదు గాని– అనుకున్న సమయానికి పూర్తి కాకపోవడం జరగచ్చు. కాబట్టి ముందుకి ముందే మానసికంగా సిద్ధపడి ఉండండి– పనుల్ని కొద్ది నిదానంగా జరుగుతూ సమయానికి పూర్తి కాకపోవచ్చు– నని. చేసిన ప్రయాణాన్నే మళ్లీ అదే పని పూర్తి కావడం కోసం కూడా చేయవలసి రావచ్చు. మీరు సాధించిన విజయం పట్ల అభినందన పరంపరం కొనసాగుతూ ఉంటుంది. ఆ కారణంగా గర్వించకండి. అలాగే మీ పరిస్థితిలోనే ఎవరైనా ఉండి తగు సూచనలు/ సలహాలు గాని అడిగినట్లయితే వివరించి చెప్పండి– ఆ ఇబ్బంది నుండి వారిని తొలగించగలిగిన సహాయాన్ని చేసిన వారవుతారు కాబట్టి. భార్యాభర్తల అన్యోన్యతని గురించి న్యాయస్థానంలో అభియోగం ఉంటే– దాంట్లో ఎవరో ఒకరు గెలిస్తే దాన్ని విజయంగా భావించవచ్చా? అలాగే ఆ ఇద్దరికీ గాని సంతానం ఉంటే ఆ సంతానాన్ని తల్లికో/ తండ్రికో కొంతకాలం పాటు చూపించకుండా ఉంటే దాన్ని కూడా విజయంగా భావించవచ్చా? బహుశః ఈ తీరు విజయమే మీకు లభించిందేమో ఆలోచించుకుని అదే జరిగి ఉంటే కొద్దిగా మనసుని మార్చుకోడానికి ప్రయత్నించండి. దానివల్ల మీకు కలిసొచ్చే అవకాశముంది. ఈ తీరుగా ఆలోచించుకోగలిగితే మీ జీవితం ఒంటరిగా ఉండబోదు. స్థానచలన ఆలోచనని ఎవరైనా మీకు చొప్పించి ఉంటే అది ఉద్యోగం కోసమే అయ్యుంటే అంగీకరించండి తప్ప మరే విధమైన ఇతర కారణాలకోసమూ ఆయ్యుంటే గనక స్థానచలన ఊహకి రాకండి. మీ వ్యతిరేక దృక్పథ ఆలోచన వల్ల మీకూ ఇబ్బంది మానసికంగా రావచ్చు.

లౌకిక పరిహారం: మీకు లభించిన విజయం ధర్మబద్ధమేనా? ఆలోచించుకోండి.
అలౌకిక పరిహారం: శ్రావణ లక్ష్మి పేరిట 8 మంది ముత్తైదువులకి మీకిష్టమైన పండుని అందించండి.

ధనుస్సు
(నవంబర్ 22 - డిసెంబర్ 21)

గురుగ్రహం 1వ ఇంట్లో ఉన్న కారణంగా ఉద్యోగానికి సకాలంలో వెళ్లడం, శ్రద్ధగా పనిచేయడంతో పాటు అనవసర విషయాల జోలికి వెళ్లడాన్ని కచ్చితంగా మానుకోవాలి. అధికారులు నాగుపాముల్లాటివాళ్లు. ఎప్పుడూ బుస్సుమంటారో, వారిపై అధికారుల ఒత్తిడి కారణంగా ఏ క్షణాన కాటువేస్తారో తెలియదు కాబట్టి తగినంత దూరంలో ఉంటూ అవసరమైతే మాట్లాడడం, వివాదాలకి దిగడం మంచిది కాదని గుర్తుంచుకోండి. ఇది భయపెట్టడం కాదు. ముందుచూపు జాగ్రతలని చెప్పడం మాత్రమే. ఇంట్లో ఏదో ఓ శుభకార్యానికి అవకాశముంది. బాగా ఆలోచన చేస్తూ ఓ ప్రణాళిక ప్రకారం వ్యయం చేసుకోని పక్షంలో, మొగమాటాన్ని వీడని పక్షంలో బంధువులతో తగాదాలు రావచ్చు కాబట్టి ముందుకు ముందే ఎవరెవరు ఏయే పనుల్ని ఎంత వ్యయంతో చేసుకోవాలో నిర్ణయించుకోండి. ఎవరో ఒకరితోనే ఆర్థిక వ్యవహారాలని చూసుకుంటూ ఉండండి తప్ప ప్రణాళిక ఒకరిదీ అమలు మరొకరిదీ కాకూడదని గ్రహించుకోండి. రాహుగ్రహం అనుకూలంగా ఉన్న కారణంగా తాత్కాలిక అనారోగ్యమున్నా అది పనులకి ఆటంకాన్ని కల్గించేది కానేకాదు కాబట్టి నోటిని అదుపు చేసుకుంటూ సక్రమంగా ఔషధసేవని చేసుకుంటూ ఉండండి. ఎవరికో తోడుగా కొంత దూర ప్రయాణాన్ని చేయవలసి రావచ్చు. వారితో మీకున్న పరిచయస్థాయిని బట్టి లౌక్యంగా గాని, ఖండితంగా గాని రా(లే)నని చెప్పేయండి. ప్రయాణం ప్రయోజనకరమైనదైతే చేయడంలో అర్థముంది తప్ప వృధా ప్రయాణమని తెలిసి చేయడం సమయ వ్యర్థం కదా! ఇంత ఉన్నా మానసికంగా ప్రశాంతతో ఉంటారు. అవకాశం చేసుకుని భర్త/భార్య ఒకచోటే ఉండేందుకు ఉద్యోగ ప్రయత్నాన్ని గనుక చేసుకుంటే అనుకూలిస్తుంది.

లౌకిక పరిహారం: దంపతులు ఒకచోట ఉండే ప్రయత్నం చేయండి. ఉద్యోగంలో శ్రద్ధని పాటించండి.
అలౌకిక పరిహారం: శ్రావణలక్ష్మి పేరిట 8 మంది ముత్తైదువులతో లక్ష్మీ అష్టోత్తరాన్ని చదువుకోండి.

కుంభం
(జనవరి 20 - ఫిబ్రవరి 18)

రాహుగ్రహం 5వ ఇంట ఉన్న కారణంగా బంధువులతో మాటా మాటా వచ్చే అవకాశమున్నందున ఆచితూచి బంధువులతో మాట్లాడడం మంచిది. బంధుత్వపు కొనసాగింపుకోసం – 'బంధువుల్లేకున్నా నష్టం లే'దని పలికే మీ మాట తాత్కాలిక ఆవేశంలో అన్నదే ఔతుంది. ఎప్పుడూ బంధువులతో కలిసి మెలిసి ఉండాల్సిందే– తెంపుకోకండి. మీకు సంబంధించిన రంగంలో మీ ప్రతిభకి మెచ్చి చిన్నపాటి సంమానభాగ్యం ఉంది మీకు. ఆనందించండి. 'ఎవరితోనూ తెగతెంపు'లనే మాటని ఎత్తనే ఎత్తకండి. సకాలంలో నిద్ర తప్పనిసరి అని భావించి ఇన్నవగంట తర్వాత వ్యాపారం సరికాదనే స్థిరనిశ్చయానికి రండి. వయసు పైబడిన పెద్దలతోనూ, వయసులో ఉన్నపిల్లలతోనూ అనవసర చర్చలవీ చేయకండి. వాళ్ల అభిప్రాయాలని వాళ్లు ప్రకటిస్తూంటే – మీదైన ఆలోచనని వాళ్ల సమక్షంలో పెట్టి, మీ ఆలోచనే ఎందుకు సరైనదో దాన్ని వివరించే ప్రయత్నాన్ని చేయకండి. ఎవరికి తోచిన ఆలోచనలు వాళ్లకుంటాయి. ఆ ఆలోచనల అమలులో వాళ్లకి ఏవైనా ఇబ్బందులుగాని వస్తే అప్పుడు ఆ సమస్యా పరిష్కారానికి సూచనలనడిగితే – అప్పుడు చెప్పండి తప్ప మీకు మీరుగా విషయాన్ని అడిగి మరీ ఆ అంశంలో జోక్యం చేసుకోకండి. ధనాన్ని ధనంగా పెంచే షేర్లూ చిట్‌ఫండ్లూ తాకట్టూ వడ్డీ వ్యాపారం.. వంటి వ్యాపారాల విషయంలో ఎక్కువ చురుకు చూపుతనంతో ఉండడం ఆమోదయోగ్యం కాదని గ్రహించండి. ఆరోగ్యంగానే ఉంటారు. స్థిరచిత్తంతో గడపగలుగుతారు కూడ. బంధువుల్ని ఆడిపోసుకోకండి.

లౌకిక పరిహారం: నోటి దురుసుతనం మహర్షులూ కొందరు వ్యాపారమిత్రులూ కూడ ఉండచ్చు.
అలౌకిక పరిహారం: శ్రావణలక్ష్మి పేరిట అమ్మవారికి 64 (8గీ8)ప్రదక్షిణలని చేయండి.

వృశ్చికం
(అక్టోబర్ 23 - నవంబర్ 21)

ఏలిన నాటి శని దోషం ఇంకా నడుస్తున్న కారణంగా అధర్మమార్గాలకి దూరంగా ఉండాలి. నిషిద్ధ వస్తువులని విక్రయించడం, తేలికగా సమస్య పరిష్కరింపబడుతుందనే ఆలోచనతో వంకర మార్గాల్ని ఆశ్రయించడం, వ్యసనానికి శరీరాన్ని గురి చేసుకోవడం, అన్య స్త్రీ పరిచయం.. వంటివి తీవ్రమైన మానసిక క్షోభకి గురి చేస్తాయి. పరిస్థితి కారాగార శిక్ష వరకూ వెళ్లచ్చు. జాగ్రత్తగా ఉండగలిగితే క్షేమంగా ఉండగలుగుతారు. ఏ కష్టమూ రాదు– ఉండదు. కేతుగ్రహం 2వ ఇంట ఉన్న కారణంగా ఏ మాటని మాట్లాడినా అది ఎదుటివారికి అపార్థం కల మాటలానే వినిపిస్తుంది– అనిపించవచ్చు కూడా. ఆ కారణంగా అవసరమైతేనే మాట్లాడడం– అవసరం ఎంతవరకో అంతే మాట్లాడడం– వీలు చేసుకుని ఏకాంతంగా కాకుండా మరొకరి సమక్షంలో మాత్రమే శత్రువులతో మాట్లాడడం, అనేది ఏ సమస్యనీ తేకుండా మిమ్మల్ని రక్షిస్తుంది. వర్షపాతం అధికమైన కారణంగా నదికి చెప్పలేని పోటు వచ్చిన పక్షంలో ఎలా నీళ్లు బరువుగా ఉండి కెరటాలు కూడా పెరుగుతాయో, అలాగే మీ అధికారి కూడా మిమ్మల్ని అదో తీరు దృష్టితో చూస్తూ ప్రతిదాన్నీ తప్పు పడుతూ ఉన్నట్లయితే సహించండి తప్ప వ్యతిరేకించకండి– ఎదురు తిరగకండి. అలా మీ పై అధికారి ప్రవర్తించడానికార్కారణం అతని పై అధికారి అతణ్ణి మందలిస్తూ ఉండడం, పరోక్షంగా మీకు కలిసిరాని కాలం కావడమున్నూ. అష్టమ రాహువు తీవ్ర నిరాశని కలిగించవచ్చు. సిద్ధంగా ఉండండి. మీకు వ్యతిరేకతంటూ జరిగేది ఏదీ ఉండకకపోవచ్చు గాని మానసిక అశాంతి తప్పక పోవచ్చు. ఏమైనా విజయం మాత్రం మీదే. శిక్ష పడదని గమనించండి.

లౌకిక పరిహారం: కోపం సాహసం వాగ్వివాదం.. వంటివి వద్దు. సహనం మ ంచిది.
అలౌకిక పరిహారం: శ్రీ మహాలక్ష్మి పేరిట ఎనిమిది మంది స్త్రీలకి తాంబూలాలనియ్యండి.

మకరం
(డిసెంబర్ 22 - జనవరి 19)

శనిగ్రహం 12వ ఇంట ఉన్న కారణంగా ఏదో తెలియని మానసిక ఆందోళన ఉండచ్చు. వ్యతిరేకతంటూ జరిగేది ఏమీ ఉండకపోవచ్చుగాని లోభయం మాత్రం తప్పదు. తేలికగా అయ్యేపని కాస్తా మరింత శ్రమ చేస్తే కాని పూర్తికాకపోవచ్చు. నష్టమేముంది? పని అవుతుందన్నప్పుడూ, పని అయినప్పుడూ కొంత శ్రమకి గురైతే నష్టమేముంది? శ్రమ పడినా కూడ పని కానప్పుడు కదా బాధపడాల్సింది! మీకున్న సహజమైన వాక్పటిమా ప్రజ్ఞాపాటవాలూ మీకు బాగా తోడ్పడుతూ వ్యాపారాభివృద్ధికి సహకరిస్తాయి. అయితే వ్యాపార విస్తరణ కోసం మీకు తగిన సహాయం చేయగల వ్యక్తి దొరకని కారణంగా వ్యాపారం మరింతగా పెంపుకి నోచుకోకపోవచ్చు. సంతృప్తి అనే గుణం ఉన్న మీకు వ్యాపారం నిలకడగా సాగుతూండడమనేది చెప్పుకోదగ్గ అంశంగా అన్పించదు. ఆరోగంగా మీరంటూ ఉండడానికార్కారణం కూడ ఈ తీరు మానసిక సంతృప్తి. బంధుమిత్రులూ ఆప్తులూ రాకపోకలు సాగించే అవకాశముంది కాబట్టి పెట్టుపోతలూ కానుకలూ బహుమతులూ నిమిత్తం కొంత వ్యయమయ్యే అవకాశముంది. దాంతోపాటు వాళ్లతో సమయాన్ని గడపవలసి ఉంటుంది కాబట్టి ముఖ్యమైన పనులకి సంబంధించి వాళ్ల రాకతో ఇబ్బందికి గురికాకుండా ఉండేలా ఓ ప్రణాళికని ఏర్పాటుచేసుకోవడం కూడ అవసరమని గమనించండి. కేతువు కొద్దిగా అననుకూలంగా ఉన్న కారణంగా కంటికి అలాగే మెడ, నడుము భాగాలకి తాత్కాలిక అనారోగ్య బాధ ఉండచ్చు. నిర్లక్ష్యం చేయకుండా ఉండడం మంచిది. ఏదైనా ఓ నిర్ణయాన్ని తీసుకునేప్పుడు పెద్దల్

తెలుగు వెలిగింది

తెలుగు సినిమా కొత్త దారిలో వెళ్తోంది. ఈ దారిలో మరింత విస్తృతంగా నడవడానికి కావాల్సింది అవార్డులు, రివార్డులు. తెలుగులో వస్తున్న కొత్తతరం సినిమాలకు ప్రేక్షకులు అభినందనలతో ప్రేమను అందిస్తుంటే, జాతీయ అవార్డులు ప్రోత్సాహం అందిస్తున్నాయి. 66వ జాతీయ అవార్డులను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఉత్తమ ప్రాంతీయ చిత్రం, ఉత్తమ నటి, మేకప్, స్పెషల్ ఎఫెక్ట్, కాస్ట్యూమ్ డిజైనింగ్, సౌండ్ మిక్సింగ్, ఒరిజినల్ స్క్రీన్ ప్లే విభాగాల్లో తెలుగు సినిమాలు సత్తా చాటాయి. ఈసారి జాతీయ అవార్డుల్లో మన తెలుగు వెలిగింది.

మా బాధ్యత పెరిగింది
– నాని

మేకప్, వీఎఫ్ఎక్స్ విభాగాల్లో ఉత్తమ చిత్రంగా 'అ' సినిమా జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. కాజల్ అగర్వాల్, నిత్యామీనన్, రెజీనా, ఈషా రెబ్బా, ప్రియదర్శి, అవసరాల శ్రీనివాస్, మురళీ శర్మ ప్రధాన తారాగణంగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కింది. నాని, ప్రశాంతి తిపిరనేని నిర్మించిన ఈ సినిమా గత ఏడాది ఫిబ్రవరిలో విడుదలైంది. ఈ సినిమాకి రెండు జాతీయ అవార్డులు రావడం పట్ల హీరో, నిర్మాత నాని మాట్లాడుతూ– "మా వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌లో నిర్మించిన తొలి చిత్రం 'అ' మంచి విజయాన్ని సాధించి, ప్రశంసలు అందుకుంది. జాతీయ అవార్డులు రావడం మాకెంతో ఉత్సాహాన్నిచ్చింది.. నిర్మాతగా మా బాధ్యతను మరింత పెంచింది. మా యూనిట్ తరపున జ్యూరీకి థ్యాంక్స్" అన్నారు.

నువ్వెళ్లే రహదారికి జోహారు

● మహేశ్‌బాబు

మేజర్ అజయ్‌కృష్ణ రిపోర్ట్ చేశాడు. పుట్టినరోజు నాడు ఇంట్రో టీజర్‌తో ఆడియన్స్‌కు మంచి కిక్ ఇచ్చాడు. మహేశ్‌బాబు హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'సరిలేరు నీకెవ్వరు'. ఇందులో రష్మికా మండన్నా కథానాయికగా నటించారు. ఈ చిత్రంలో మేజర్ అజయ్‌కృష్ణ పాత్రలో నటిస్తున్నారు మహేశ్. శుక్రవారం (ఆగస్టు 9) మహేశ్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఈ సినిమా ఇంట్రో టీజర్‌తో పాటు మహేశ్ లుక్‌ను విడుదల చేశారు. 'సరిలేరు నీకెవ్వరు.. నువ్వెళ్లే రహదారికి జోహారు... సరిలేరు నీకెవ్వరు.. ఎనలేని త్యాగానికి నువ్వే మారుపేరు' అనే లిరిక్స్‌తో ఇంట్రో టీజర్ అదరిపోయిందంటున్నారు ఫ్యాన్స్. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ హైదరాబాద్‌లో జరుగుతోంది. రాజేంద్ర ప్రసాద్, విజయశాంతి, ప్రకాష్ రాజ్ కీలక పాత్రలు చేస్తున్న ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. 'దిల్' రాజు, రామబ్రహ్మం సుంకర, మహేశ్‌బాబు నిర్మిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానుంది.

రివెంజ్ లీడర్

తన ప్లాన్‌ను మార్చుకుని ఆడియన్స్ కోసం కొత్త స్కెచ్ వేశాడు పార్థసారథి. గ్యాంగ్ సాహసాలను వచ్చే నెల చూపిస్తానంటున్నాడు. విక్రమ్ కె. కుమార్ దర్శకత్వంలో నాని హీరోగా నటించిన చిత్రం ''నాని'స్ గ్యాంగ్‌లీడర్''. ఈ చిత్రంలో రివెంజ్ రైటర్ పార్థసారథి పాత్రలో నటించారు నాని. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్, చెరుకూరి మోహన్ నిర్మించారు. ఈ సినిమా విడుదల తేదీని సెప్టెంబరు 13న నిర్ణయించినట్లు తాజాగా చిత్రబృందం ప్రకటించింది. ''ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్, ఫస్ట్ సాంగ్, టీజర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. ఓ ఆసక్తికరమైన పాయింట్‌తో విక్రమ్‌కుమార్ బాగా తెరకెక్కించారు'' అని చిత్రబృందం పేర్కొంది. ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు.

జాతీయ అవార్డుల వివరాల

ఉత్తమ చిత్రం: హెల్లారో (గుజరాతీ)
ఉత్తమ దర్శకుడు: ఆదిత్య ధర్ (ఉరి)
ఉత్తమ నటుడు: ఆయుష్మాన్ ఖురానా (అంధాధూన్), విక్కీ కౌశల్(ఉరి)
ఉత్తమ నటి: కీర్తి సురేశ్ (మహానటి)
ఉత్తమ సహాయ నటుడు: స్వానంద్ కిర్‌కిరే (చంబక్)
ఉత్తమ సహాయ నటి: సురేఖా సిక్రీ (బదాయి హో)
ఉత్తమ పర్యావరణ పరిరక్షణ నేపథ్య చిత్రం: పానీ (మరాఠీ)
ఉత్తమ సామాజిక చిత్రం: ప్యాడ్‌మ్యాన్
ఉత్తమ వినోదాత్మక చిత్రం: బదాయి హో
ఉత్తమ పరిచయ దర్శకుడు: సుధాకర్‌రెడ్డి యాకంటి
ఉత్తమ హిందీ చిత్రం: అంధాధూన్
ఉత్తమ తెలుగు చిత్రం: మహానటి
ఉత్తమ సినిమాటోగ్రఫీ: పద్మావత్
ఉత్తమ ఉర్దూ చిత్రం: హమీద్
ఉత్తమ సంగీత దర్శకుడు: సంజయ్ లీలా భన్సాలీ (పద్మావత్)
ఉత్తమ యాక్షన్ చలన చిత్రం: కేజీఎఫ్
ఉత్తమ ఆడియోగ్రఫీ: రంగస్థలం (రాజా కృష్ణన్)
ఉత్తమ స్క్రీన్ ప్లే చిత్రం: చి ల సౌ
ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్: 'అ!'(తెలుగు), కేజీఎఫ్(కన్నడ)
ఉత్తమ సాహిత్యం: నాతిచరామి (కన్నడ)
ఉత్తమ మేకప్: 'అ!'
ఉత్తమ కాస్ట్యూమ్స్ డిజైనర్: మహానటి
ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్: కమ్మార సంభవం (మలయాళం)
ఉత్తమ ఎడిటింగ్: నాతిచరామి (కన్నడ)
ఉత్తమ సౌండ్ డిజైనింగ్: ఉరి
ఉత్తమ అడాప్టెడ్ స్క్రీప్‌ప్లే: అంధాధూన్
ఉత్తమ సంభాషణలు: తారీఖ్(బెంగాలీ)
ఉత్తమ గాయని: బందుమాలిని (నాతి చరామి: మాయావి మానవే)
ఉత్తమ గాయకుడు: అర్జిత్‌సింగ్ (పద్మావత్: బంటో దిల్)
ఉత్తమ బాల నటుడు: పీవీ రోహిత్, సమీప్ సింగ్, తల్హా అర్షద్ రేషి, శ్రీనివాస్ పోకాలే
నర్గిస్ దత్ అవార్డు: వండల్లా ఎరడల్లా (కన్నడ)

చిన్నూ.. అవార్డ్ వచ్చిందని అరిచాను
- రాహుల్ రవీంద్రన్ ('చిలసౌ' దర్శకుడు)

పదేళ్ల క్రితం మా ఫ్రెండ్స్ లైఫ్‌లో జరిగిన సంఘటనల ఆధారంగా 'చిలసౌ' కథ తయారు చేసుకున్నాను. కెరీర్‌లో ఇలాంటి అవార్డ్ వస్తుందని ఊహించలేదు. ఇవాళ చాలా స్పెషల్ రోజు. నా మొదటి సినిమాకు నేషనల్ అవార్డ్ రావడం, రెండో సినిమా రిలీజ్ కావడం, డెబ్యూ డైరెక్టర్‌గా 'సాక్షి' నాకు అవార్డ్ ప్రకటించడం అన్నీ ఒకే రోజు జరిగాయి. తెలుగు ప్రేక్షకులు ఒక్కసారి మనల్ని మెచ్చుకున్నా, మన పని నచ్చినా సరే ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటారు. వాళ్ల ఆశీర్వాదం నాకు లభించడం చాలా ఆనందంగా ఉంది. 'మీకు నేషనల్ అవార్డ్ వచ్చింది' అని చాలా ఫోన్లు వచ్చాయి. నాకు అర్థం కాలేదు. వెంటనే చిన్ను (రాహుల్ భార్య చిన్మయి)కి ఫోన్ చేసి గట్టిగా 'చిన్నూ...నాకు నేషనల్ అవార్డ్ వచ్చింది..' అని అరిచాను. తను చాలా హ్యాపీగా ఫీల్ అయింది. అవార్డ్ కోసం 'చిలసౌ' ఎప్పుడో పంపించి మర్చిపోయాం. ప్రస్తుతం ఎంత సంతోషంగా ఉన్నానో చెప్పలేను. కథను నమ్మిన హీరో, నిర్మాతలకు, నాగార్జున సార్‌కి అందరికీ థ్యాంక్స్.

66వ జాతీయ చలనచిత్ర పురస్కారాలకు ఎంపికైన తెలుగు చలన చిత్రాల నటీనటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభినందనలు తెలిపారు. తెలుగు సినిమా మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అలాగే అవార్డులకు ఎంపికైన అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

క్రెడిట్ ముగ్గురికి దక్కుతుంది
- ప్రశాంత్ వర్మ, ('అ!' దర్శకుడు)

చాలా హ్యాపీగా ఉంది. మరీ ముఖ్యంగా మేకప్, విజువల్ ఎఫెక్ట్స్ ఈ రెండు కేటగిరీల్లో అవార్డులు వస్తాయని అస్సలు ఊహించలేదు. దర్శకుడిగా ఫస్ట్ సినిమాకే అవార్డ్స్ రావడం ప్రోత్సాహంలా ఉంటుంది. విభిన్నమైన సినిమాలు తీయాలనే ఆసక్తి ఇంకా పెరుగుతుంది. కమర్షియల్ సినిమాలా? డిఫరెంట్ సినిమాలా? అనే కన్‌ఫ్యూజన్‌లో ఉన్నప్పుడు ఈ అవార్డ్స్ ఇంట్రస్ట్ పెంచుతాయి. నేషనల్ అవార్డ్స్‌కు స్పెషల్ రెస్పెక్ట్ ఉంటుంది. మరో విశేషం ఏంటంటే 'అ!' రిలీజ్ అయిన తర్వాత నుంచి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా చూడలేదు. ఈరోజు ఎందుకో ఇంట్లో హోమ్ థియేటర్ సెట్ చేసుకొని చూస్తూ ఉన్నా. అర్ధగంట అవగానే నేషనల్ అవార్డ్ వచ్చిందంటూ కాల్ చేశారు. ఈ ప్రాజెక్ట్‌కు సపోర్ట్‌గా నిలబడినందుకు నానీగారికి స్పెషల్ థ్యాంక్స్. మేకప్ చీఫ్ రంజిత్‌తో పాటు కాస్ట్యూమ్ డిపార్ట్‌మెంట్ శాంతి, అదితీ కూడా చాలా కష్టపడ్డారు. వాళ్ల ముగ్గురికీ ఈ క్రెడిట్ వెళ్లాలనుకుంటున్నాను.

అస్సలు ఊహించలేదు - రాజాకృష్ణన్, ('రంగస్థలం' ఆడియోగ్రాఫర్)

బెస్ట్ సౌండ్ మిక్సింగ్ విభాగంలో తొలిసారి జాతీయ అవార్డు సాధించినందుకు సంతోషంగా ఉంది. అది కూడా నేను చేసిన తెలుగు సినిమాకు రావడం హ్యాపీ. జాతీయ అవార్డు వస్తుందని ఊహించలేదు. 'రంగస్థలం' చిత్రంలో హీరో రామ్‌చరణ్ సగం చెవుడు ఉన్న చిట్టిబాబు పాత్రలో బాగా నటించారు. హీరోకు వినికిడి సమస్య ఉండటంతో సౌండింగ్ ఎలిమెంట్స్‌ను ఎలివేట్ చేయడానికి మంచి అవకాశం దొరికినట్లయింది. సౌండింగ్‌కు మంచి స్కోప్ దొరికింది. చాలా కాన్ఫిడెంట్‌గా ఈ సినిమా చేశాను. సుకుమార్‌గారు బ్రిలియంట్ డైరెక్టర్. ఆయనకు ఈ అవార్డును అంకితం ఇస్తున్నా. డైరెక్టర్, హీరో, నిర్మాతలకు థ్యాంక్స్.

మంచువారింట ఆనందం

● భార్యాపిల్లలతో ఇటీవల విష్ణు దిగిన ఫొటో

శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వేళ మంచు కుటుంబంలో సంతోషాలు వెల్లివిరిశాయి. హీరో విష్ణు – విరానికా దంపతులకు అమ్మాయి పుట్టింది. ఇప్పటికే ఈ దంపతులకు వివియానా, అరియానా అనే కవల ఆడపిల్లలతో పాటు అబ్రామ్ అనే కొడుకు ఉన్నాడు. శుక్రవారం పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు విరానికా. ఈ విషయాన్ని మంచు విష్ణు అభిమానులతో పంచుకున్నారు. దీంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తూ విష్ణు–విరానికాలకు శుభాకాంక్షలు తెలిపారు.

"ఏ సినిమాకైనా చాలా కష్టపడి పనిచేస్తా. నా పాత్రకి 100శాతం న్యాయం చేస్తా. కానీ, ఫలితం అనేది మన చేతుల్లో ఉండదు. అది ప్రేక్షకులు నిర్ణయించాలి. ఇటీవల వచ్చిన 'సీత' సినిమా సరిగ్గా ఆడలేదంటే ఎన్నో కారణాలుండొచ్చు. అయితే ఆ సినిమా చేసినందుకు చాలా గర్వపడుతున్నా.. ఎటువంటి అసంతృప్తి లేదు" అన్నారు కాజల్ అగర్వాల్. శర్వానంద్ హీరోగా, కాజల్ అగర్వాల్, కళ్యాణీ ప్రియదర్శన్ హీరోయిన్లుగా సుధీర్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'రణరంగం'. పీడీవీ ప్రసాద్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 15న విడుదల కానుంది. ఈ సందర్భంగా కాజల్ అగర్వాల్ చెప్పిన విశేషాలు.

అందుకే చిన్న పాత్ర అయినా చేశా!

● కాజల్ అగర్వాల్

- 'రణరంగం' సినిమాలో డాక్టర్‌గా చేశా. ఈ చిత్రంలో నాది పెద్ద పాత్ర కాదు కానీ, చాలా ప్రాముఖ్యత ఉంటుంది. కథ గ్రిప్పింగ్‌గా, ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది. కథని ముందుకు తీసుకెళ్లే పాత్ర నాది.. అందుకే చిన్నదైనా చేశా. 'సీత' సినిమాకి మెంటల్‌గా, ఫిజికల్‌గా బాగా కష్టపడ్డా. 'రణరంగం' చాలా ఉపశమనం ఇచ్చింది. శర్వానంద్ మంచి సహనటుడు. సుధీర్ వర్మ చక్కని ప్రతిభ ఉన్న దర్శకుడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వంటి మంచి బ్యానర్‌లో 'రణరంగం' సినిమా చేసినందుకు హ్యాపీగా ఉంది.
- సాయంత్రం 6 గంటలకు షూటింగ్‌కి ప్యాకప్ చెప్పాక షూటింగ్స్, సినిమా విషయాల గురించి మాట్లాడను. పుస్తకాలు చదువుతాను.. యోగా, వ్యాయామాలు చేస్తా. 'అ' తర్వాత ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో నేను నటించనున్న సినిమాని నేను నిర్మించడం లేదు. నవంబర్‌లో ఈ సినిమా ప్రారంభం అవుతుంది. ఈ చిత్రంలో నా పాత్ర చాలెంజింగ్‌గా ఉంటుంది.
- హిందీ 'క్వీన్' సినిమాని దక్షిణాదిలో రీమేక్ చేశారు. తెలుగు, కన్నడ, మలయాళంలో ఎటువంటి సెన్సార్ కట్స్ లేవు. కానీ, తమిళ్‌లో మాత్రం అభ్యంతరాలు చెప్పారు. దీనిపై యూనిట్ సెన్సార్ రివైజింగ్ కమిటీకి వెళ్లింది.
- నేను ఇండస్ట్రీకి వచ్చి 12ఏళ్లయింది. ఇప్పటికి తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో 50కి పైగా సినిమాలు చేశా. ఈ మైలురాయిని త్వరగా చేరుకున్నాననిపిస్తోంది. హిట్, ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా బబ్లీగా ఉండే పాత్రలు చేశా. కానీ, ఇప్పుడు బాధ్యతగా భావిస్తున్నా. ఆ మధ్య మేకప్‌లేని ఫొటోలు పోస్ట్ చేశాను. అయితే గ్లామర్ ఇండస్ట్రీలో ఉన్నప్పుడు మేకప్ అవసరమే. కానీ, వ్యక్తిగత జీవితంలో మేకప్ అవసరం లేదు.. మహిళలందరూ ఈ విషయాన్ని అర్థం చేసుకొని, తాము ఎలా ఉన్నా కాన్ఫిడెంట్‌గా ఉండాలి.
- చిరంజీవి సార్‌తో కొరటాల శివ దర్శకత్వం వహించనున్న చిత్రం కోసం నన్నెవరూ సంప్రదించలేదు. మళ్లీ చాన్స్ వస్తే హ్యాపీగా చేస్తా. తేజగారి దర్శకత్వంలో 3 సినిమాలు చేశా. మళ్లీ అవకాశమొచ్చినా నటిస్తా. 'భారతీయుడు 2'లో నాది పవర్‌ఫుల్ పాత్ర.

ప్రతిష్టాత్మకమైన 66వ జాతీయ చలన చిత్ర అవార్డుల ఎంపికలో తెలుగు చిత్రాలు సత్తా చాటాయి. 'మహానటి, రంగస్థలం, అ!, చిలసౌ' చిత్రాలకు అవార్డులు దక్కాయి. అవార్డులు గెలుచుకున్నవారికి నటుడు చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇతర భాషల్లో అవార్డులు గెలుచుకున్నవారికి కూడా ఆయన అభినందనలు తెలిపారు. 'మహానటి', 'రంగస్థలం' చిత్రాలకు జాతీయ అవార్డులు వస్తాయని ఈ సినిమాల రిలీజ్‌కు ముందే చిరంజీవి ఊహించి చెప్పిన విషయం గుర్తుండే ఉంటుంది. 'మహానటి' సినిమా విడుదల తరవాత కూడా ఓ సందర్భంలో యూనిట్ సభ్యులను చిరంజీవి అభినందించిన సంగతి విదితమే.

మరాఠీలో మెరిసిన తెలుగు తేజం

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మరాఠీ చిత్రం 'సైరాట్'కు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేసిన సుధాకర్ రెడ్డి యక్కంటి ప్రతిష్టాత్మక జాతీయ అవార్డును కైవసం చేసుకున్నారు. మరాఠీ చిత్రం 'నాల్' (బొడ్డుతాడు) చిత్రానికి సుధాకర్ రెడ్డి 'ఇందిరా గాంధీ జాతీయ ఉత్తమ నూతన దర్శకుడు అవార్డు'కు ఎంపిక య్యారు. గుంటూరుకు చెందిన సుధాకర్ రెడ్డి జేఎన్టీయూలో డిగ్రీ పూర్తి చేసి, పుణేలోని ప్రఖ్యాత ఎఫ్టీఐఐలో పీజీ పట్టా పుచ్చుకున్నారు. 'మధుమాసం', 'పౌరుడు', 'దళం' వంటి టాలీవుడ్ చిత్రాలకు పనిచేశాక ముంబైలో స్థిరపడ్డారు. హిందీ, మరాఠీ చిత్రాల్లో బిజీగా ఉంటూనే 'నాల్' చిత్రాన్ని తెరకెక్కించారు. బాల్యంతో పెనవేసుకున్న అనుభవాలను, తల్లితో కొడుకుకు ఉండే అనుబంధాన్ని ఈ చిత్రంలో సుధాకర్ ఉద్వేగభరితంగా చూపారు. అదే విధంగా 'నాల్' చిత్రంలో ప్రధాన పాత్రలో నటించిన బాలనటుడు శ్రీనివాస్ పోకలేకు మరాఠీ విభాగంలో ఉత్తమ బాలనటుడు అవార్డును ప్రకటించడం విశేషం.

కేజీఎఫ్‌కు డబుల్ ధమాకా

యష్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన కన్నడ చిత్రం 'కేజీఎఫ్'. కైకాల సత్యనారాయణ సమర్పణలో హోంబలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరగందూర్ నిర్మించారు. గత ఏడాది డిసెంబర్ 21న విడుదలై ఘన విజయం అందుకున్న ఈ సినిమా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. బెస్ట్ స్పెషల్ ఎఫెక్ట్స్, బెస్ట్ ఫైట్స్ విభాగాల్లో అవార్డులు దక్కడంతో చిత్రబృందం ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జ్యూరీ సభ్యులకు యష్, ప్రశాంత్ నీల్, విజయ్ కిరంగదూర్ ధన్యవాదాలు తెలిపారు. ''కేజీఎఫ్ చాప్టర్2'ను త్వరలోనే విడుదల చేస్తాం'' అని చిత్రబృందం పేర్కొంది.

పాటకు తొలి అవార్డు

'పద్మావత్' సినిమాకు బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్, బెస్ట్ కొరియోగ్రఫీ, బెస్ట్ ప్లే బ్యాక్ సింగర్ విభాగాల్లో మూడు జాతీయ అవార్డులు వచ్చాయి. ఈ సినిమాకు సంజయ్‌లీలా భన్సాలీ దర్శకత్వం వహించారు. ఆయనే సంగీత దర్శకుడు కూడా. భన్సాలీ మాట్లాడుతూ– ''క్రియేటివ్ ఫీల్డ్‌లో ఆర్టిస్టులు కొన్ని ఇబ్బందులను ఎదుర్కొనకతప్పదు. కానీ 'పద్మావత్' సినిమా విషయంలో అవసరమైన దానికంటే ఎక్కువగానే సమస్యలను ఫేస్ చేశాను. నేను చేసిన సినిమాల్లో కల్లా 'పద్మావత్' చాలా కష్టతరమైనది. చిత్రీకరణ సమయంలో మాపై దాడులు జరిగాయి. ఈ సినిమాకు వ్యతిరేకంగా ధర్నాలు, మార్చ్‌లు చేశారు. బ్యాన్ చేయమన్నారు. ఇలా ఈ సినిమాకి ప్రతి విషయంలోనూ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్నాం. ఈ కారణాల చేత నేను ఫీలైన ప్రతిసారీ ఓ పాట తీసేవాడిని. కొంచెం రిలీఫ్‌గా అనిపించేది. అన్ని సమస్యల మధ్య కూడా నేను ఈ సినిమా గురించి పాజిటివ్‌గానే ఆలోచించా. ఈ సినిమా విజయం సాధించడానికి అదొక కారణం అనిపించింది. ఇప్పుడు మా సినిమాకు అవార్డులు రావడం హ్యాపీగా ఉంది. ఇదొక ఎమోషనల్ మూమెంట్ మాకు. నా ప్రతి సినిమాలో సంగీతం చాలా కీలకంగా ఉంటుంది. సంగీతమే నా ప్రపంచం'' అని అన్నారు. అయితే.. ఉత్తమ సంగీత దర్శకుడిగా సంజయ్‌కు అవార్డు రావడం ఇదే తొలిసారి. ఇంతకుముందు వివిధ విభాగాల్లో జాతీయ అవార్డులు వచ్చాయి.

66వ జాతీయఅవార్డుల ఎంపికలో 'ఉరి: ది సర్జికల్‌స్ట్రైక్స్' చిత్రానికి నాలుగు విభాగాల్లో (ఉత్తమ నటుడు, ఉత్తమ దర్శకుడు, బెస్ట్ సౌండ్ డిజైన్, బెస్ట్ మ్యూజిక్ డైరెక్షన్) అవార్డులు వచ్చాయి. కానీ 2019, జనవరి 11న విడుదలైన ఈ చిత్రం 2018 జాతీయ అవార్డులకు ఎలా అర్హత సాధించిందనే ప్రశ్నలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యాయి. అయితే ఇక్కడే ఓ లాజిక్ ఉంది. ఒక ఏడాదిలో జనవరి 1 నుంచి డిసెంబర్ 31వ రకు సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సిబిఎఫ్‌సీ) చేయించుకున్న సినిమాలను జాతీయ అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అలా 31, 2018న 'ఉరి' సిబిఎఫ్‌సీ వద్ద సర్టిఫికేట్ పొందింది. ఆ విధంగా 'ఉరి' చిత్రం జాతీయ అవార్డుల రేస్‌లో నిలిచి అవార్డులను సొంతం చేసుకుంది.

బుల్‌బుల్ పాడగలదు!

అస్సామీ సినిమాకు 'జాతీయ ఉత్తమ చిత్రం' అవార్డు అందని ద్రాక్ష. అది 2018 వరకే. రీమా దాస్ తన మొదటి సినిమా 'విలేజ్ రాక్‌స్టార్స్'తో ఆ డ్రీమ్‌ను డెబ్యూ (తొలి) సినిమాతోనే తీర్చేశారు. అస్సామీ రాక్‌స్టార్‌గా నిలిచారు. తొలి సినిమాయే అవార్డు అందుకునే స్థాయిలో ఉన్నప్పుడు తదుపరి సినిమా మీద అంచనాలు మామూలే. ఆ అంచనాలను రెండో సినిమాతోనూ సునాయాసంగా అందుకొని అందర్నీ మరొక్కసారి రీమా దాస్ ఆశ్చర్యపరిచారు. రీమా రెండో చిత్రం 'బుల్‌బుల్ కెన్ సింగ్' ఉత్తమ అస్సామీ చిత్రం అవార్డు గెలుచుకుంది. బుల్‌బుల్, బోణీ, సుము అనే ముగ్గురు స్నేహితుల కథ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది. తమ సమాజం కోరుకున్నట్టు ఉండలేక, తాను అనుకున్నట్టు ఉండాలనే పోరాటం చేస్తూ తన గొంతుని వినిపించాలనుకుంటుంది బుల్‌బుల్. తన గొంతుని వినిపిస్తుంది. ఇది విన్న జ్యూరీ కూడా అవార్డు ఇవ్వకుండా ఉండగలదా?

● 'బుల్ బుల్..' లో ఓ దృశ్యం

– ముసిమి శివాంజనేయులు, డేరంగుల జగన్

సాక్షి స్పోర్ట్స్
శనివారం
10-8-2019

క్వార్టర్స్‌లో బోపన్న జంట

మాంట్రియల్ ఓపెన్ ఏటీపీ మాస్టర్స్-1000 టెన్నిస్ టోర్నమెంట్‌లో అన్‌సీడెడ్ రోహన్ బోపన్న (భారత్)-డెనిస్ షపోవలోవ్ (కెనడా) జంట క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టింది. కెనడాలో జరుగుతున్న ఈ టోర్నీలో శుక్రవారం పురుషుల డబుల్స్ రెండో రౌండ్ మ్యాచ్‌లో బోపన్న-షపోవలోవ్ ద్వయం 6-3, 6-4తో కైల్ ఎడ్మండ్ (బ్రిటన్)-టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా) జోడీని ఓడించింది. 61 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో బోపన్న జంట నాలుగు ఏస్‌లు సంధించి, రెండు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. ప్రత్యర్థి సర్వీస్‌ను రెండుసార్లు బ్రేక్ చేసి తమ సర్వీస్‌లో రెండుసార్లు బ్రేక్ పాయింట్లను కాపాడుకుంది. క్వార్టర్ ఫైనల్లో బెనోయిట్ పెయిర్ (ఫ్రాన్స్)-వావ్రింకా (స్విట్జర్లాండ్) జోడీతో బోపన్న-షపోవలోవ్ ద్వయం ఆడుతుంది.

బీసీసీఐ 'ఆటలు' ఇక చెల్లవు!

మా క్రికెటర్లు మా ఇష్టం... ప్రభుత్వం మాకేమైనా నిధులిస్తోందా? మాది స్వతంత్ర సంఘం... నిబంధనలు పాటించాల్సిన అవసరం లేదు... ఏ పరీక్షలైనా మేం సొంతంగానే చేసుకుంటాం తప్ప మమ్మల్ని ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదు... గత 13 ఏళ్లుగా డోపింగ్‌కు సంబంధించిన అంశంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) వైఖరి ఇది. కానీ ఇకపై అలాంటిది కుదరదని తేలిపోయింది. సుదీర్ఘ కాలంగా బీసీసీఐని భారత ప్రభుత్వ నిబంధనల పరిధిలోకి తెచ్చేందుకు ప్రయత్నించి విఫలమైన కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఎట్టకేలకు తమ అధికారాన్ని చూపించింది. భారత క్రికెట్ బోర్డును ఇతర క్రీడా సమాఖ్యల్లాగే గుర్తిస్తూ నిర్ణయం తీసుకుంది. ఫలితంగా క్రికెటర్లు కూడా జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) నిర్వహించే పరీక్షలకు హాజరు కావాల్సిందే.

జాతీయ క్రీడా సమాఖ్యల జాబితాలోకి క్రికెట్ బోర్డు
ఇకపై క్రికెటర్లకూ 'నాడా' డోపింగ్ పరీక్షలు
కేంద్ర ప్రభుత్వ డిమాండ్‌కు తలవంచిన బీసీసీఐ
తాజా నిర్ణయంపై బోర్డు సభ్యుల ఆగ్రహం

జోహ్రి

రాధేశ్యామ్

తాజా నిర్ణయం ఏమిటి?

బీసీసీఐకి కూడా ఇకపై ఇతర క్రీడలలాగే జాతీయ క్రీడా సమాఖ్య (ఎన్ఎస్ఎఫ్)గా గుర్తింపు లభించింది. ఇన్నేళ్ల పాటు మాది స్వతంత్ర సంస్థ, మాకు ఎవరితో సంబంధం లేదు అంటూ క్రికెట్ బోర్డు చెబుతూ వచ్చింది.

ఏం జరుగుతుంది?

సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఏ) సహా ప్రభుత్వ నిబంధనలు అన్నీ బీసీసీఐకీ వర్తిస్తాయి. ఆర్థికపరంగా స్వతంత్రంగా ఉన్నా... అన్ని విషయాల్లో జవాబుదారీతనం ఉంటుంది. అయితే శుక్రవారం సమావేశంలో 'నాడా'పై మాత్రమే నిర్ణయం తీసుకున్నారు. సమాచార హక్కు విషయంలో చర్చ జరగలేదు.

'నాడా' పరిధిలోకి వస్తే ఏమిటి?

శుక్రవారం తీసుకున్న అతి కీలక నిర్ణయం ఇదే. ప్రభుత్వం గుర్తించిన సంఘం కాబట్టి డోపింగ్ విషయంలో జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) నిర్వహించే పరీక్షలకు భారత క్రికెటర్లు కూడా హాజరు కావాల్సి ఉంటుంది. సొంతంగా డోపింగ్ పరీక్షలు నిర్వహించుకునే అవకాశం లేదు. ఇప్పటివరకు భారత క్రికెటర్ల శాంపిల్స్‌ను స్వీడన్‌కు చెందిన ఐడీటీఎం సేకరించి జాతీయ డోప్ టెస్టింగ్ లాబొరేటరీ (ఎన్‌డీటీఎల్)కు పంపించేది. ఇకపై ఐడీటీఎంకు ఆ అధికారం ఉండదు. నేరుగా 'నాడా'నే పరీక్షలు నిర్వహిస్తుంది. ఎప్పుడైనా, ఎక్కడైనా క్రికెటర్లకు 'నాడా' పరీక్షలు నిర్వహించవచ్చు.

డోపింగ్ విషయంలో బోర్డు సరిగా వ్యవహరించడం లేదా?

ఇటీవల యువ క్రికెటర్ పృథ్వీ షా వ్యవహారం దీనికి సరైన ఉదాహరణ. షా డోపింగ్ టెస్టులో విఫలమయ్యాడని తెలిసినా అతడిని ఐపీఎల్ ఆడించడంతో పాటు జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) సౌకర్యాలు వాడుకునేందుకూ బీసీసీఐ అవకాశం కల్పించింది. పైగా పాత తేదీలతో అతని సస్పెన్షన్ కాలాన్ని సాధ్యమైనంత తక్కువగా చేసేందుకు ప్రయత్నించింది. బోర్డు సొంతంగా పరీక్షలు నిర్వహిస్తే ఇలాగే ఉంటుందంటూ చెప్పేందుకు ప్రభుత్వానికి చాన్స్ లభించింది. డోపింగ్ పరీక్షల తీరును ప్రశ్నిస్తూ బీసీసీఐకి ఇటీవలే ఘాటుగా లేఖ కూడా రాసింది. ఇదే అదనుగా బోర్డుపై ఒత్తిడి పెంచి తమ దారికి తెచ్చుకుంది.

ప్రభుత్వం ఒత్తిడి తెచ్చిందా?

భారత్‌లో త్వరలో దక్షిణాఫ్రికా 'ఎ', మహిళా జట్ల పర్యటనలు ఉన్నాయి. దీనికి కేంద్ర ప్రభుత్వం మార్చిలోనే అనుమతి ఇవ్వాల్సి ఉంది. కానీ దానిని నిలిపివేసి తమతో చర్చలకు వచ్చేలా ఒత్తిడి తెచ్చింది. 'నాడా'కు, దీనికి సంబంధం లేదని జోహ్రి చెప్పినా ఇది కూడా ఒక కారణం. ప్రభుత్వం చెప్పినట్లు వినకపోతే ముమ్ముందు కీలక సిరీస్‌లకు సందర్భంగా ఇది సమస్యగా మారవచ్చని ఒక రకమైన హెచ్చరిక ఇందులో కనిపించింది.

ఇప్పటి వరకు బీసీసీఐ విధానం ఏమిటి?

2002 నుంచి డోపింగ్ పరీక్షలు నిర్వహిస్తున్న అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) 2006లో ప్రపంచ డోపింగ్ నిరోధక సంస్థ (వాడా)తో ఒప్పందం చేసుకుంది. ఐసీసీ సభ్య దేశాలన్నీ దీనికి అంగీకరించగా... ఒక్క భారత్ మాత్రం ఇందులో చేరేందుకు నిరాకరించింది. మన దేశంలో ఇతర క్రీడలకు సంబంధించి 'వాడా' పరిధిలోనే 'నాడా' కూడా పని చేస్తుంది. అయితే 'వాడా' నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం అత్యుత్తమ సౌకర్యాలతో తాము సొంతంగా పరీక్షలు నిర్వహించుకునే సామర్థ్యం తమకు ఉంది కాబట్టి కొత్తగా 'నాడా'లో చేరాల్సిన అవసరం లేదని బోర్డు స్పష్టం చేసింది. 'నాడా'లో తరచుగా శాంపిల్స్ విషయంలో వివాదాలు రేగాయి కాబట్టి దానిని తాము నమ్మమని తేల్చేసింది. ఈ విషయంలో స్వతంత్రంగా ఉండటానికే మొగ్గు చూపింది.

తాజా పరిణామంపై బోర్డు స్పందన ఏమిటి?

బీసీసీఐకి అక్టోబరులో ఎన్నికలున్నాయి. ఈలోగా ఇలాంటి కీలక నిర్ణయం తీసుకోవడం పట్ల బోర్డు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బోర్డు కార్యవర్గం లేకుండా ప్రభుత్వ నిబంధనలను అంగీకరించే హక్కు పరిపాలకుల కమిటీ (సీఓఏ), సీఈఓలకు ఎలా ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. అయితే పదవిలో ఎవరు ఉన్నా చట్టాలు గౌరవించాల్సిందేనని, అది ఎవరి చేతుల్లోనూ ఉండదంటూ జోహ్రి ఈ వాదనను కొట్టిపారేశారు.

భారత క్రికెటర్ల అభ్యంతరం ఏమిటి?

'వాడా'లో ఉన్న ఒక ప్రధాన నిబంధన ఇప్పటి వరకు బీసీసీఐ 'నాడా' పరిధిలోకి రాకుండా కారణమైంది. ఆటగాళ్లు ఏడాదిలో నాలుగు సార్లు రాబోయే మూడు నెలల్లో మ్యాచ్‌లు లేని సమయంలో తాము ఎక్కడ ఉండబోతున్నామో, ఏ సమయంలో డోపింగ్ పరీక్షకు సిద్ధమవుతారో ముందే వెల్లడించాల్సి ఉంటుంది. దీనిని తమ వ్యక్తిగత గోప్యతకు భంగకరంగా మన క్రికెటర్లు భావించారు. డోపింగ్ అధికారులకు సమయం ఇచ్చి మూడు సార్లు అందుబాటులో లేకపోతే తీవ్ర చర్యలు ఉంటాయి. విండీస్ క్రికెటర్ ఆండ్రీ రసెల్ ఇదే చేసి నిషేధానికి గురయ్యాడు. అయితే భారత్ లాంటి దేశంలో క్రికెటర్ల కదలికలు అందరికీ తెలియడం మంచి కాదని... సచిన్, ధోనిలాంటి క్రికెటర్లు తమకు ఉగ్రవాదుల బెదిరింపులు కూడా వచ్చాయి కాబట్టి ఇది సాధ్యం కాదని చెప్పేశారు. దాంతో తమ స్టార్ క్రికెటర్ల మాటపై బీసీసీఐ ఈ నిబంధనను వ్యతిరేకిస్తూ వచ్చింది. ఈ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్న ఐసీసీ... ఖాళీ సమయంలో కాకుండా మ్యాచ్‌లు జరిగేటప్పుడే డోపింగ్ పరీక్షలు చేస్తామని, ఎవరో ఒకరు కాకుండా ప్రత్యేకంగా నియమించిన అధికారికే ఆటగాళ్ల సమాచారం ఇస్తామని ఒప్పించే ప్రయత్నం చేసింది. అయితే మన ఆటగాళ్ల నిర్ణయం మాత్రం మారలేదు.

సమావేశంలో ఏం జరిగింది?

శుక్రవారం జాతీయ క్రీడా కార్యదర్శి రాధేశ్యామ్ ఝులనియా, 'నాడా' డైరెక్టర్ జనరల్ నవీన్ అగర్వాల్‌లతో బీసీసీఐ సీఈఓ రాహుల్ జోహ్రి, జనరల్ మేనేజర్ సబా కరీమ్ సమావేశమయ్యారు. డోపింగ్‌లో 'నాడా' పరిధిలోకి వచ్చేందుకు తమకు ఉన్న సందేహాలను బోర్డు ప్రతినిధులు ముందుంచారు. డోపింగ్ టెస్టింగ్ కిట్‌ల నాణ్యత, పరీక్షలు జరిపేవారి సామర్థ్యం, శాంపిల్ తీసుకునే అధికారుల అర్హతవంటి అంశాలపై తమకు అభ్యంతరం ఉందంటూ జోహ్రి అన్నారు. అయితే అన్ని అంశాలపై ప్రభుత్వాధికారులు స్పష్టతనిచ్చిన తర్వాత బీసీసీఐ తరఫున జోహ్రి సంతకం చేశారు. నాణ్యత విషయంలో ఏదైనా అదనపు ఖర్చు చేయాల్సి వస్తే బీసీసీఐ దానిని భరిస్తుంది. 'ఎవరైనా చట్టాలను గౌరవించాల్సిందే. బీసీసీఐ కూడా అందుకు సిద్ధం. ప్రభుత్వ నిబంధనలను అంగీకరిస్తున్నట్లు మేం సంతకం చేశాం' అని జోహ్రి వెల్లడించారు.

'ఆగుతూ... సాగే మ్యాచ్‌లు అధ్వానం'

ప్రావిడెన్స్ (గయానా): వెస్టిండీస్‌తో తొలి వన్డే జరిగిన తీరుపై టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లికి చిర్రెత్తుకొచ్చినట్లుంది. మ్యాచ్‌లు ఆగుతూ, సాగే పరిస్థితి క్రికెట్‌లో అధ్వానం అని, ఆటగాళ్లు గాయాల పాలయ్యే ప్రమాదం ఉందని అతడు తీవ్ర స్థాయి వ్యాఖ్యలు చేశాడు. తొలి వన్డేను తొలుత 43 ఓవర్లకు తర్వాత 34 ఓవర్లకు కుదించినా మళ్లీ మళ్లీ వాన రావడంతో చివరకు రద్దు చేశారు. దీనిపై మ్యాచ్ అనంతరం కోహ్లి మాట్లాడాడు. ఇలాంటి సందర్భాలు కొన్నిసార్లు పరీక్షకు గురిచేస్తాయన్నాడు. కరీబియన్ దీవుల్లోని పిచ్‌ల స్వభావం పైనా అతడు స్పందించాడు. కొన్ని పేస్, బౌన్స్‌కు సహకరిస్తే, మరికొన్ని స్లోగా ఉంటాయని పేర్కొన్నాడు. వాటిని అంచనా వేసి అందుకుతగ్గట్లు ఆడాల్సి ఉంటుందని వివరించాడు.

తులసీ చైతన్యకు రజతం

ప్రపంచ పోలీసు క్రీడలు

సాక్షి, విజయవాడ: వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్‌లో భారత పోలీస్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆంధ్రప్రదేశ్ స్విమ్మర్ మోతుకూరి తులసీ చైతన్య రజత పతకం సాధించాడు. చైనాలోని చెంగ్డూలో జరుగుతున్న ఈ మెగా ఈవెంట్‌లో విజయవాడ పోలీసు విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న తులసీ చైతన్య 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ కేటగిరీలో రెండో స్థానాన్ని సంపాదించాడు. చైతన్య 1ని:07.96 సెకన్లలో గమ్యానికి చేరి రజతాన్ని దక్కించుకున్నాడు. లో టింగ్ ఫంగ్ (హాంకాంగ్-1ని:06.83 సెకన్లు) స్వర్ణం సాధించగా... గువో యిలిన్ (చైనా-1 ని:08.93 సెకన్లు) కాంస్యం గెల్చుకున్నాడు. ప్రపంచ పోలీసు క్రీడల్లో రజతం సాధించిన సందర్భంగా చైతన్యను ఆంధ్రప్రదేశ్ డీజీపీ గౌతమ్ సవాంగ్, విజయవాడ పోలీసు కమిషనర్ ద్వారక తిరుమలరావు, అడిషనల్ డీజీ (స్పోర్ట్స్) శ్రీధర్ అభినందించారు.

బజరంగ్ పసిడి పట్టు

తిబిలిసి గ్రాండ్‌ప్రి రెజ్లింగ్ టోర్నీలో స్వర్ణం

న్యూఢిల్లీ: భారత స్టార్ రెజ్లర్ బజరంగ్ పూనియా ఈ ఏడాది నాలుగో స్వర్ణ పతకం సాధించాడు. జార్జియాలో జరుగుతున్న తిబిలిసి గ్రాండ్‌ప్రి టోర్నమెంట్‌లో డిఫెండింగ్ చాంపియన్ బజరంగ్ తన టైటిల్‌ను నిలబెట్టుకున్నాడు. శుక్రవారం జరిగిన పురుషుల 65 కేజీల ఫ్రీస్టయిల్ విభాగం ఫైనల్లో బజరంగ్ 2-0 పాయింట్ల తేడాతో పీమన్ బిబ్యాని (ఇరాన్)పై విజయం సాధించాడు. ఈ ఏడాది డాన్ కొలోవ్-నికోలా ప్రెటోవ్ టోర్నీలో, ఆసియా చాంపియన్‌షిప్‌లో, అలీ అలియెవ్ టోర్నీలో బజరంగ్ స్వర్ణ పతకాలు సాధించాడు.

90 సెకన్లలో సుశీల్ ఓటమి...: బెలారస్‌లో జరుగుతున్న మెద్వేద్ రెజ్లింగ్ టోర్నీలో భారత మేటి రెజ్లర్ సుశీల్ కుమార్ కేవలం 90 సెకన్లలో చేతులెత్తేశాడు. పురుషుల 74 కేజీల విభాగం ఫ్రీస్టయిల్ క్వార్టర్ ఫైనల్లో బెక్‌జోద్ అబ్దురఖ్‌మోనోవ్ (ఉజ్బెకిస్తాన్) చేతిలో సుశీల్ ఓడిపోయాడు. 2018 జకార్తా ఆసియా క్రీడల్లో తొలి రౌండ్‌లో ఓడిపోయిన తర్వాత సుశీల్ పాల్గొంటున్న తొలి టోర్నీ ఇదే కావడం గమనార్హం.

సెమీస్‌లో సిక్కి రెడ్డి-అశ్విని జోడీ

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-100 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో నేలకుర్తి సిక్కి రెడ్డి-అశ్విని పొన్నప్ప (భారత్) ద్వయం సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో శుక్రవారం జరిగిన మహిళల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో టాప్ సీడ్ సిక్కి రెడ్డి-అశ్విని జంట 21-16, 21-15తో ఎనిమిదో సీడ్ జక్కంపూడి మేఘన-పూర్వీషా రామ్ (భారత్) జోడీపై విజయం సాధించింది. పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో రెండో సీడ్ సుమీత్ రెడ్డి-మను అత్రి (భారత్) జోడీ 21-19, 11-21, 17-21తో నా సుంగ్ సెయుంగ్-వాంగ్ చాన్ (దక్షిణ కొరియా) జంట చేతిలో... శ్లోక్ రామచంద్రన్-అర్జున్ (భారత్) ద్వయం 19-21, 9-21తో లీ జె హుయ్-యాంగ్ పు సువాన్ (చైనీస్ తైపీ) జంట చేతిలో ఓడిపోయాయి.

సౌరభ్ వర్మ ముందంజ...

పురుషుల సింగిల్స్‌లో భారత ఆటగాళ్లకు మిశ్రమ ఫలితాలు లభించాయి. జాతీయ చాంపియన్ సౌరభ్ వర్మ సెమీఫైనల్‌కు చేరుకోగా... ఐదో సీడ్ శుభాంకర్ డే పోరాటం ముగిసింది. క్వార్టర్ ఫైనల్స్‌లో సౌరభ్ వర్మ 21-18, 21-9తో భారత్‌కే చెందిన అజయ్ జయరామ్‌పై నెగ్గగా... శుభాంకర్ డే 11-21, 16-21తో లో కీన్ యె (సింగపూర్) చేతిలో ఓడిపోయాడు.

శుబ్‌మన్ గిల్ డబుల్ సెంచరీ



టరొబా (ట్రినిడాడ్ అండ్ టొబాగో): వెస్టిండీస్ 'ఎ'తో జరుగుతున్న అనధికారిక మూడో టెస్టులో భారత్ 'ఎ' బ్యాట్స్‌మన్ శుబ్‌మన్ గిల్ (204 నాటౌట్; 19 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ డబుల్ సెంచరీతో కదం తొక్కాడు. ఈ క్రమంలో శుబ్‌మన్ (19 ఏళ్ల 334 రోజులు) ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో పిన్న వయస్కులో డబుల్ సెంచరీ చేసిన భారత క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు. 17 ఏళ్లుగా గౌతమ్ గంభీర్ పేరిట ఉన్న ఈ రికార్డును శుబ్‌మన్ బద్దలు కొట్టాడు. 2002లో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో బోర్డు ప్రెసిడెంట్స్ తరఫున గంభీర్ (20 ఏళ్ల 124 రోజులు) 218 స్కోరు చేశాడు. డబుల్ సెంచరీ చేసే క్రమంలో తెలుగుతేజం, కెప్టెన్ హనుమ విహారి (118 నాటౌట్; 10 ఫోర్లు, 1సిక్స్)తో కలిసి శుబ్‌మన్ అబేధ్యమైన ఐదో వికెట్‌కు 315 పరుగులు జోడించాడు. దీంతో భారత్ 'ఎ' రెండో ఇన్నింగ్స్‌ను 90 ఓవర్లలో 4 వికెట్లకు 365 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. అనంతరం 373 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన విండీస్ 'ఎ' కడపటి వార్తలందేసరికి రెండో ఇన్నింగ్స్‌లో 83 ఓవర్లలో 3 వికెట్లకు 242 పరుగులు చేసింది.

చండీమల్ పునరాగమనం

న్యూజిలాండ్‌తో తొలి టెస్టుకు శ్రీలంక జట్టు ప్రకటన

కొలంబో: మాజీ సారథి దినేశ్ చండీమల్ పునరాగమనం చేశాడు. ఈ నెల 14 నుంచి న్యూజిలాండ్‌తో గాలేలో ఆరంభమయ్యే తొలి టెస్టుకు 15 మందితో కూడిన జట్టును శ్రీలంక సెలెక్షన్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. ఈ జట్టుకు దిముత్ కరుణరత్నే నాయకత్వం వహిస్తాడు. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో విఫలమయ్యాక... దక్షిణాఫ్రికా సిరీస్‌కు, ప్రపంచకప్‌కు చండీమల్‌ను ఎంపిక చేయలేదు. 29 ఏళ్ల చండీమల్ ఇప్పటివరకు 53 టెస్టులు ఆడి 3,768 పరుగులు సాధించాడు. ఇందులో 11 సెంచరీలు, 17 అర్ధ సెంచరీలు ఉన్నాయి.

శ్రీలంక టెస్టు జట్టు: దిముత్ కరుణరత్నే (కెప్టెన్), ఎంజెలో మాథ్యూస్, దినేశ్ చండీమల్, తిరిమన్నె, కుశాల్ మెండిస్, కుశాల్ పెరీరా, నిరోషన్ డిక్‌వెలా, ధనంజయ డిసిల్వా, అకిల ధనంజయ, లసిత్ ఎంబుల్‌డెనియ, లక్మల్, లాహిరు కుమార, ఒషాడ ఫెర్నాండో, సందకన్, విశ్వ ఫెర్నాండో.

వారెవ్వా వారియర్స్

- ముంబైపై బెంగాల్ గెలుపు
- యూపీ యోధపై పట్నా పైరేట్స్ విజయం
- ప్రొ కబడ్డీ లీగ్ ఏడో సీజన్

పట్నా: పేరుకు తగ్గట్టే బెంగాల్ వారియర్స్ అసలైన వారియర్‌లా పోరాడింది. ఒక్కసారి కాదు ఏకంగా రెండు సార్లు 5 పాయింట్ల అంతరాన్ని పూడ్చి విజేతగా నిలిచింది. ఒత్తిడి సమయాన ఎలా ఆడాలో మిగతా జట్లకు నేర్పింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో బెంగాల్ వారియర్స్ 32-30తో యు ముంబాను ఓడించింది. అదిరే ఆరంభం లభించినా... దానిని సద్వినియోగం చేసుకోలేని యు ముంబా సీజన్‌లో నాలుగో పరాభవాన్ని మూటగట్టుకుంది. యు ముంబా రైడర్ అర్జున్ దేశ్వాల్ సూపర్ 'టెన్'తో చెలరేగినా... వారియర్స్ సమష్టి కృషి ముందు అది ఏ మాత్రం నిలవలేదు. వారియర్స్ డిఫెండర్లయిన మణీందర్ సింగ్, బల్దేవ్ సింగ్‌లు చెరో 5 టాకిల్ పాయింట్లతో మెరిశారు.

ముంబా... విజయం ముంగిట...

మ్యాచ్ మొదటి అర్ధ భాగంలో యు ముంబా ఆడిన తీరు చూస్తే ఆ జట్టు ఖాతాలో మరో విజయం ఖాయమన్నట్లు కనిపించింది. విరామ సమయానికి ఆ జట్టు 16-11తో ఆధిక్యంలో ఉంది. అయితే రెండో అర్ధ భాగం ఆరంభమైన కాసేపటికే సూపర్ రైడ్‌తో చెలరేగిన వారియర్ రైడర్ ప్రపంజన్ కుమార్ యు ముంబా ఆధిక్యాన్ని 14-16కు తగ్గించాడు. అనంతరం మరో నాలుగు పాయింట్లు సాధించిన బెంగాల్ జట్టు 18-17తో ముందంజ వేసింది. ప్రత్యర్థి ఇచ్చిన షాక్ నుంచి తేరుకున్నట్లు కనిపించిన ముంబై జట్టు వరుసగా పాయింట్లు సాధించి 26-21తో మరోసారి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇటువంటి ఒత్తిడి సమయంలో ముంబైని తమ పట్టుతో పట్టేసిన బెంగాల్ డిఫెండర్లు ఆ జట్టును ఆలౌట్ చేసి... అనంతరం ఆధిక్యాన్ని కాపాడుకొని విజయాన్ని అందుకున్నారు.

సొంత మైదానంలో పట్నా పైరేట్స్ ఎట్టకేలకు విజయం సాధించింది. అంతకు ముందు ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఓడిన పట్నా... చివరి మ్యాచ్‌లో విజయం సాధించి ఊపిరి పీల్చుకుంది. 41-20తో యూపీ యోధపై ఘన విజయం సాధించింది. పట్నా తరఫున ప్రదీప్ నర్వాల్ 12 పాయింట్లతో రాణించాడు.

నేటి నుంచి గుజరాత్ అంచె పోటీలు అహ్మదాబాద్‌లో ఆరంభం కానున్నాయి. **నేడు జరిగే మ్యాచ్‌ల్లో తమిళ్ తలైవాస్‌తో గుజరాత్ ఫార్చున్ జెయింట్స్; పుణేరి పల్టన్‌తో దబంగ్ ఢిల్లీ తలపడతాయి.**

నైట్‌రైడర్స్ అసిస్టెంట్ కోచ్‌గా మెకల్లమ్!



న్యూఢిల్లీ: క్రికెట్ నుంచి పూర్తిగా తప్పుకున్న విధ్వంసక ఆటగాడు, న్యూజిలాండ్ మాజీ సారథి బ్రెండన్ మెకల్లమ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఫ్రాంచైజీ కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) అసిస్టెంట్ కోచ్‌గా రానున్నాడు. ఇప్పటికే దీనికి సంబంధించిన అగ్రిమెంట్లు కూడా పూర్తయ్యాయి. గతంలో కేకేఆర్‌కు ఆడిన అనుభవం ఉపయోగపడుతుందని ఆ జట్టు యాజమాన్యం విశ్వసిస్తోంది. ఐపీఎల్‌తో పాటు కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో షారుఖ్ ఖాన్ కొనుగోలు చేసిన ట్రినిబాగో నైట్‌రైడర్స్ జట్టు హెడ్ కోచ్‌గా కూడా మెకల్లమ్ బాధ్యతలు నిర్వహించనున్నాడు. 2019 ఐపీఎల్ సీజన్ అనంతరం కేకేఆర్ హెడ్ కోచ్‌గా పనిచేసిన దక్షిణాఫ్రికా వెటరన్ ఆటగాడు జాక్వస్ కలిస్‌ను, అతని డిప్యూటీ అయిన సైమన్ కటిచ్‌ను యాజమాన్యం తప్పించింది.

సాక్షి బిజినెస్
శనివారం
10-8-2019
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
255 ▲	77 ▲
37,582	11,110

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30గం॥లకు)

నాస్‌డాక్	7,991	▽ 48
డోజోన్స్	26,353	▽ 24
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,254	▽ 32
డాక్స్	11,694	▽ 152
షాంఘై	2,775	▽ 20
నికాయ్	20,685	▲ 91

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	69.75	71.39
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	84.12	87.17
€	యూరో	ఎస్‌బీఐ	77.56	80.46
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	65.34	67.83
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	47.01	49.19
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	50.2	51.96
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	18.10	19.87
AED	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	18.53	20.10
¥	చైనా యువాన్	థామస్‌కుక్	9.41	10.76

ఆర్థిక వ్యవస్థకు బూస్ట్..

ప్రభుత్వం, ఆర్‌బీఐ కసరత్తు

పన్నుల సమస్యలపై పరిశ్రమ వర్గాలతో సమావేశాలు

సీఐఐ సదస్సులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ: మందగమన సంకేతాలతో సతమతమవుతున్న ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేందుకు కేంద్రం తగు చర్యలు తీసుకుంటుందని పరిశ్రమ వర్గాలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భరోసా నిచ్చారు. ఎకానమీకి తోడ్పాటునిచ్చే చర్యలు తీసుకునే విషయంలో ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఒకే అభిప్రాయంతో ఉన్నాయని ఆమె చెప్పారు. శుక్రవారం జరిగిన పరిశ్రమల సమాఖ్య సీఐఐ జాతీయ మండలి సమావేశంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి ఈ విషయాలు చెప్పారు. 'ఎకానమీకి ఊతమిచ్చే చర్యలు తీసుకునే విషయంలో రిజర్వ్ బ్యాంక్, ప్రభుత్వం ఒకే అభిప్రాయంతో ఉన్నాయి' అని ఆమె తెలిపారు. ఆర్‌బీఐ, కేంద్ర ప్రభుత్వం మధ్య సుహృద్భావ వాతావరణమే ఉందన్నారు. పరిశ్రమ వర్గాలకు పరిస్థితులను కఠినతరం చేయాలన్న ఉద్దేశమేదీ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ఆర్థిక వ్యవస్థ పురోగతికి సూచనగా నిలిచే కీలక రంగాల వృద్ధి గణాంకాలు, ఆటో మొబైల్ తదితర రంగాల పనితీరు నానాటికి దిగజారుతుండటంతో పాటు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ రంగం (ఎన్‌బీఎఫ్‌సీ) పలు సవాళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆర్థిక రంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలిస్తున్నామని, రాబోయే వారాల్లో పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని నిర్మలా సీతారామన్ తెలిపారు. కాస్త మందగించినా భారత్ .. ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశమని ఈ సందర్భంగా సీతారామన్ చెప్పారు.

సీఐఐ సమావేశంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు

సీఎస్ఆర్‌పై భరోసా..

కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద కంపెనీలు తప్పనిసరిగా నిర్దేశిత మొత్తం కేటాయించకపోతే తీసుకునే కఠిన చర్యలను ప్రభుత్వం మరోసారి సమీక్షిస్తుందని నిర్మలా సీతారామన్ చెప్పారు. 'ఎవరిపైనా క్రిమినల్ కేసులు పెట్టాలన్న ఉద్దేశమేదీ ప్రభుత్వానికి లేదు' అని ఆమె స్పష్టం చేశారు. ఆదాయ పన్ను శాఖపరమైన వేధింపుల ఆరోపణల గురించి తెలుసుకునేందుకు వచ్చే వారం నుంచి పరిశ్రమ వర్గాలతో సమావేశం కానున్నట్లు ఆమె తెలిపారు. ఇందుకోసం దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పర్యటించనున్నట్లు ఆమె వివరించారు. ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు కూడా తీసుకోనున్నట్లు నిర్మలా సీతారామన్ వివరించారు. అప్పటికప్పుడు పన్ను అధికారులకు ఆయా అంశాలకు సంబంధించిన ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందన్నారు. పన్నులపరమైన వేధింపు ఉదంతాలను స్వయంగా తానే పరిశీలించేందుకు వీలుగా టెక్నాలజీ ఆధారిత ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఇక కార్పొరేట్ ట్యాక్స్‌ను తగ్గించాలని ప్రభుత్వానికి కూడా ఉందని, అయితే.. కార్పొరేట్లు ఇందుకోసం కొంత ఓపిక పట్టాల్సి ఉంటుందని ఆమె వివరించారు. మరోవైపు, వివిధ ప్రభుత్వ విభాగాల నుంచి కార్పొరేట్లు, సరఫరాదారులకు రావాల్సిన బకాయిల సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టినట్లు మంత్రి చెప్పారు. చిన్న, మధ్యతరహా సంస్థలకు రావాల్సిన బకాయిలు ఏకంగా రూ. 48,000 కోట్ల మేర ఉంటాయని అంచనా.

పన్ను ఊరట కల్పించండి: ఎఫ్‌పీఐల వినతి

అధిక ఆదాయవర్గాలపై అదనపు సర్‌చార్జీలు తదితర అంశాలతో ఆందోళన చెందుతున్న మార్కెట్ వర్గాలు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు శుక్రవారం నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. అదనపు సర్‌చార్జీ నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లకు (ఎఫ్‌పీఐ) మినహాయింపునివ్వాలని, డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్ ట్యాక్స్ (డీడీటీ) సమీక్షించాలని, దీర్ఘకాలిక క్యాపిటల్ గెయిన్స్ (ఎల్‌టీసీజీ)ని పూర్తిగా ఎత్తివేయడం లేదా కనీసం తగ్గించడమైనా చేయాలని కోరుతూ డిమాండ్ల చిట్టాను మంత్రికి అందజేశారు. గోల్డ్‌మన్ శాక్స్, నొమురా, బ్లాక్‌రాక్, సీఎల్‌ఎస్‌ఏ, బార్‌క్లేస్, జేపీ మోర్గాన్ తదితర సంస్థల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎఫ్‌పీఐల అభిప్రాయాలను మంత్రి సావధానంగా విన్నారని.. అయితే ఎటువంటి హామీ మాత్రం ఇవ్వలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

రూ. 2 కోట్ల పైగా ఆదాయం ఉన్న వారికి వర్తించే పన్నులతో పాటు అదనపు సర్‌చార్జీ కూడా విధించాలని బడ్జెట్‌లో చేసిన ప్రతిపాదనతో ఆందోళన చెందుతున్న ఎఫ్‌పీఐలు స్టాక్‌మార్కెట్లలో భారీగా విక్రయాలు జరపడం, మార్కెట్లు భారీగా పడటం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆర్థిక మంత్రితో ఎఫ్‌పీఐల భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. నిధుల అవసరాల కోసం ఎన్‌బీఎఫ్‌సీలు కేవలం బ్యాంకుల పైనే ఆధారపడకుండా ఇతరత్రా సాధనాలూ పరిశీలించాలని, అలాగే ఈ రంగానికి కూడా నేషనల్ హౌసింగ్ బోర్డు (ఎన్‌హెచ్‌బీ) తరహాలో ప్రత్యేక నియంత్రణ సంస్థ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఫైనాన్స్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ చైర్మన్ రామన్ అగర్వాల్ చెప్పారు.

ప్రాఫిట్ ప్లస్ డైలీ

85 ఏళ్ల వరకు కవరేజీ

హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్
'క్లిక్2 ప్రొటెక్ట్ 3డీ ప్లస్' పాలసీ

హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీదారుల అవసరాలను గుర్తిస్తూ ప్రజాదరణ పొందిన 'క్లిక్2 ప్రొటెక్ట్ 3డీ ప్లస్' ప్లాన్‌లో బీమా కవరేజీ గరిష్ట వయసును పెంచింది. ఇప్పటి వరకు గరిష్టంగా 75 ఏళ్లు వచ్చే వరకే బీమా కవరేజీ పొందే ఆప్షన్ ఇందులో ఉండగా, దీన్ని 85 సంవత్సరాలు చేసింది. తమ నిరంతర ఉత్పత్తుల పరిశోధనలో భాగంగా... మెరుగైన వైద్య సదుపాయాలు, నాణ్యమైన జీవనంతో పెరుగుతున్న ఆయుర్దాయం నేపథ్యంలో గరిష్ట వయసు వరకు (రిటైర్మెంట్ తర్వాత కూడా) పాలసీదారులకు బీమా అవసరాన్ని గుర్తించినట్టు సంస్థ ప్రకటించింది. దీనికితోడు యువతలో టర్మ్ ప్లాన్లపై అవగాహన పెరుగుతున్న దృష్ట్యా క్లిక్2 ప్రొటెక్ట్ 3డీ ప్లస్ పాలసీలో గరిష్ట కాలాన్ని 85 ఏళ్ల వరకు పెంచామని, 85లో తమ వయసును తీసివేయగా మిగిలిన కాలానికి కవరేజీ పొందొచ్చని కంపెనీ తెలిపింది. లైఫ్ ఆప్షన్, ఎక్స్‌ట్రా లైఫ్ ఆప్షన్, 3డీ లైఫ్ ఆప్షన్ అలాగే, మెచ్యూరిటీ తర్వాత ప్రీమియం తిరిగి చెల్లించే ఆప్షన్లకు ఇది వర్తిస్తుందని స్పష్టం చేసింది.

స్పైస్‌జెట్ రికార్డ్ లాభం

- క్యూ1లో 262 కోట్ల నికర లాభం
- గత క్యూ1లో రూ.38 కోట్ల నష్టాలు

న్యూఢిల్లీ: స్పైస్‌జెట్ కంపెనీ మళ్లీ లాభాల్లోకి రావడమే కాకుండా, రికార్డ్ స్థాయి త్రైమాసిక లాభాన్ని ఈ ఆర్థిక సంవత్సరం జూన్ క్వార్టర్‌లో సాధించింది. బోయింగ్ 737 మ్యాక్స్ విమాన సర్వీసులను నిలిపేసిన ప్పటికీ, ఈ కంపెనీ ఈ క్యూ1లో రూ.262 కోట్ల నికర లాభం సాధించింది. గత క్యూ1లో రూ.38 కోట్ల నికర నష్టాలు వచ్చాయని స్పైస్‌జెట్ తెలిపింది. గత క్యూ1లో రూ.2,253 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం ఈ క్యూ1లో రూ.3,145 కోట్లకు పెరిగిందని పేర్కొంది. బోయింగ్ 737 మ్యాక్స్ విమానాల నిలిపివేత.. ఈ జూన్ క్వార్టర్‌లో బాగానే ప్రభావం చూపించిందని కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ కిరణ్ కోటేశ్వర్ తెలిపారు. ఈ ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, నిర్వహణ ఆదాయం రూ.2,220 కోట్ల నుంచి రూ.3,002 కోట్లకు పెరిగిందని పేర్కొన్నారు. సగటు విమాన చార్జీ 11 శాతం పెరిగిందని పేర్కొన్నారు.

107 విమానాలతో సర్వీసులు

ఈ ఏడాది అక్టోబర్ కల్లా బోయింగ్ 737 ఎన్‌జీ విమానాలను 5-10 వరకూ కొత్తగా సర్వీసుల్లోకి తీసుకోనున్నామని కోటేశ్వర్ తెలిపారు. జూన్ చివరినాటికి మొత్తం 107 విమానాలతో సర్వీసులనందిస్తున్నామని ఆయన వివరించారు.

ఆర్థిక ఫలితాల నేపథ్యంలో బీఎస్‌ఈలో స్పైస్‌జెట్ షేర్ 1 శాతం లాభంతో రూ.138 వద్ద ముగిసింది.

దూసుకొచ్చిన 'డుకాటీ డయావెల్ 1260'

ప్రారంభ ధర రూ.17.7 లక్షలు

న్యూఢిల్లీ: ఇటాలియన్ సూపర్ బైక్స్ తయారీ దిగ్గజం డుకాటీ.. భారత మార్కెట్లోకి సరికొత్త 'డయావెల్ 1260' బైక్‌ను శుక్రవారం ప్రవేశపెట్టింది. ఈ బైక్ ధర రూ.17.7 లక్షలు కాగా, ఇదే మోడల్‌లో అధునాతన స్పోర్ట్స్ బైక్‌ను కంపెనీ విడుదలచేసింది. 'డయావెల్ 1260 ఎస్' పేరుతో అందుబాటులోకి వచ్చిన నూతన స్పోర్ట్స్ వేరియంట్ ధరను రూ.19.25 లక్షలు(ఎక్స్‌షోరూం)గా నిర్ణయించింది. ఇందులో 1262 సీసీ ఇంజిన్‌ను అమర్చించి. ఈ సందర్భంగా డుకాటీ ఇండియా ఎండీ సెర్గీ కెనోవాస్ మాట్లాడుతూ.. 'క్రూయిజర్‌ను ఇష్టపడే వాళ్లలో అధిక శాతం వినియోగదారులు డయావెల్ మోడల్‌ను ఇష్టపడతారు. నూతన 1260 బైక్‌కు మంచి ఆదరణ లభిస్తుందని భావిస్తున్నాం' అని అన్నారు.

భెల్ నష్టాలు రూ.219 కోట్లు

రూ.4,673 కోట్లకు తగ్గిన మొత్తం ఆదాయం

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ భెల్ కంపెనీకి ఈ ఆర్థిక సంవత్సరం జూన్ క్వార్టర్‌లో రూ.219 కోట్ల నికర నష్టాలు(కన్సాలిడేటెడ్) వచ్చాయి. గత క్యూ1లో రూ.40 కోట్ల నికర లాభం ఆర్జించామని భెల్ తెలిపింది. ఆదాయం తక్కువగా ఉండటంతో ఈ క్యూ1లో నష్టాలు వచ్చాయని వివరించింది. మొత్తం ఆదాయం రూ.6,116 కోట్ల నుంచి రూ.4,673 కోట్లకు తగ్గిందని పేర్కొంది. విద్యుత్తు విభాగం ఆదాయం రూ.4,636 కోట్ల నుంచి రూ.3,492 కోట్లకు, ఇండస్ట్రీ సెగ్మెంట్ ఆదాయం రూ.1,161 కోట్ల నుంచి రూ.920 కోట్లకు తగ్గాయని భెల్ పేర్కొంది.

ఆర్థిక ఫలితాల నేపథ్యంలో బీఎస్‌ఈలో భెల్ షేర్ 2 శాతం నష్టంతో రూ.57 వద్ద ముగిసింది.

డెలాయిట్, బీఎస్ఆర్ సంస్థలకు చుక్కెదురు

ముంబై: ఐఎల్‌అండ్‌ఎఫ్‌ఎస్ సంస్థకు ఆడిటింగ్ సేవలు అందించిన డెలాయిట్, బీఎస్ఆర్ అసోసియేట్స్(కేపీఎంజీ సంస్థ)కు ఎన్‌సీఎల్‌టీ షాకిచ్చింది. ఐఎల్‌ఎఫ్‌ఎస్ గ్రూపులో లోపాలపై ముందుగానే హెచ్చరించడంలో ఇవి విఫలమైన సంగతి తెలిసిందే. దీంతో ఈ సంస్థలపై ఐదేళ్లపాటు నిషేధం విధించాలంటూ కేంద్ర కార్పొరేట్ శాఖ లోగడ పిటిషన్ దాఖలు చేసింది. కాగా, తమపై నిషేధం విధించాలన్న ప్రభుత్వ అభ్యర్థనపై నిర్ణయించే విషయంలో జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) అధికార పరిధిని ప్రశ్నిస్తూ డెలాయిట్, బీఎస్ఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. కంపెనీల చట్టం కింద నెట్‌వర్క్ సంస్థలైన డెలాయిట్, బీఎస్ఆర్‌లను విచారించే న్యాయాధికారం తమకు ఉందని ఎన్‌సీఎల్‌టీ స్పష్టం చేసింది. దీంతో ఈ రెండు సంస్థలపై ఐదేళ్ల నిషేధానికి అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ కేసు జాతీయ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌ఏటీ), సుప్రీంకోర్టు ముందుకు వెళుతుందని తమకు తెలుసునంటూ ఆదేశాల జారీ సందర్భంగా ఎన్‌సీఎల్‌టీ బెంచ్ వ్యాఖ్యానించడం గమనార్హం.



మార్కెట్లోకి సుజుకీ 'జిక్సర్ 250'

ధర రూ.1,59,800

న్యూఢిల్లీ: సుజుకీ మోటార్‌సైకిల్ ఇండియా (ఎస్ఎంఐపీఎల్).. 'జిక్సర్-250' మోడల్ బైక్‌ను భారత మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. ఫోర్-స్ట్రోక్ 249సీసీ ఇంజిన్‌తో విడుదలైన ఈ బైక్ ధర రూ.1,59,800(ఢిల్లీ-ఎక్స్‌షోరూం)గా నిర్ణయించినట్లు కంపెనీ ప్రకటించింది. మెరుగైన బ్రేకింగ్ వ్యవస్థను అందించడంలో భాగంగా డ్యూయల్ ఛానల్ యాంటీ-లాక్ బ్రేక్ సిస్టమ్ (ఏబీఎస్) అమర్చినట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఎస్ఎంఐపీఎల్ హెడ్ కోచిరో హిరావ్ మాట్లాడుతూ.. 'అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సుజుకీ సంస్థ మోటార్‌సైకిళ్లను అభివృద్ధి చేస్తుందనే అంశానికి ఈ నూతన బైక్ అద్దం పడుతోంది. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నూతన బైక్‌ల విడుదలతో మా వృద్ధి వేగాన్ని కొనసాగిస్తాం' అని వ్యాఖ్యానించారు.

ఆంధ్రా బ్యాంక్, కెనరా బ్యాంక్ రుణరేట్ల తగ్గింపు

న్యూఢిల్లీ: రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) తాజా 35 బేసిస్ పాయింట్ల రెపో కోత (బ్యాంకులకు తానిచ్చే రుణాలపై ఆర్‌బీఐ వసూలు చేసే వడ్డీరేటు- ప్రస్తుతం 5.40) నేపథ్యంలో తమ రుణాలపై వడ్డీరేటు తగ్గిస్తున్న బ్యాంకుల వరుసలో తాజాగా ఆంధ్రాబ్యాంక్, కెనరా బ్యాంక్‌లు చేరాయి.

పావుశాతం వరకూ ఆంధ్రా బ్యాంక్

ఓవర్‌నైట్, నెల, మూడు నెలలు, ఆరు నెలలు, ఏడాది రేట్లను ఆంధ్రాబ్యాంక్ 25 బేసిస్ పాయింట్ల వరకూ తగ్గించింది. దీనితో బెంచ్‌మార్క్ ఎంసీఎల్ఆర్ 8.20 శాతం నుంచి 7.95 శాతానికి దిగింది.

కెనరా బ్యాంక్ 10 బేసిస్ పాయింట్లు కట్

అన్ని కాలపరిమితుల రుణ రేటు 10 బేసిస్ పాయింట్ల వరకూ తగ్గింది. ఆగస్టు 7వ తేదీ నుంచీ తగ్గిన రుణ రేటు (ఎంసీఎల్ఆర్- నిధుల సమీకరణ వ్యయ ఆధారిత-ఎంసీఎల్ఆర్) అమల్లోకి వస్తుందని తెలిపింది. గడచిన ఆరు నెలల కాలంలో బ్యాంక్ ఎంసీఎల్ఆర్ 20 బేసిస్ పాయింట్లు తగ్గింది. ఈ కాల వ్యవధిలో ఏడాది ఎంసీఎల్ఆర్ 8.70 నుంచి 8.50 శాతానికి తగ్గింది.

తయారీ, మైనింగ్ పేలవం

- జూన్ పారిశ్రామిక ఉత్పత్తిపై ఎఫెక్ట్
- వృద్ధి కేవలం 2 శాతం
- నాలుగు నెలల కనిష్ట స్థాయి

న్యూఢిల్లీ: పారిశ్రామిక ఉత్పత్తి (ఐఐపీ) వృద్ధి రేటు మెరుగుపడ్డం లేదు. జూన్‌లో కేవలం 2 శాతంగా నమోదయ్యింది. అంటే 2018 జూన్‌తో (అప్పట్లో వృద్ధి రేటు 7 శాతం) పోల్చితే 2019 జూన్‌లో కేవలం 2 శాతం వృద్ధి మాత్రమే నమోదయ్యిందన్నమాట. గడచిన నాలుగు నెలల్లో ఇంత తక్కువస్థాయి వృద్ధి రేటు ఇదే తొలిసారి. శుక్రవారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల్లో కొన్ని ముఖ్యాంశాలు చూస్తే...

- మైనింగ్, తయారీ రంగాలు పేలవ పనితనాన్ని ప్రదర్శించాయి.
- దేశంలో పారిశ్రామికరంగం వృద్ధి రేటు మందగమనంలో కొనసాగుతోంది. ఫిబ్రవరిలో కేవలం 0.2 శాతం వృద్ధి నమోదయ్యింది. మార్చిలో 2.7 శాతంగా ఉంది. ఏప్రిల్ (4.3 శాతం), మే నెలల్లో (4.6 శాతం) కొంత బాగుందనిపించినా, మళ్లీ జూన్ వచ్చేసరికి భారీగా జారిపోయింది.
- **తయారీ:** 2018 జూన్‌లో 6.9 శాతంగా ఉన్న తయారీ రంగంలో వృద్ధి రేటు 2019 జూన్‌లో కేవలం 1.2 శాతానికి పడిపోయింది. తయారీ రంగంలోని మొత్తం 23 పారిశ్రామిక గ్రూపుల్లో 8 మాత్రమే సానుకూల వృద్ధిరేటును నమోదు చేసుకున్నాయి.
- **క్యాపిటల్ గూడ్స్:** భారీ యంత్రపరికరాల ఉత్పత్తి, డిమాండ్‌లను సూచించే క్యాపిటల్ గూడ్స్ విభాగంలో వృద్ధి 9.7 శాతం నుంచి 6.5 శాతానికి పడిపోయింది.
- **మైనింగ్:** మైనింగ్‌లో వృద్ధి రేటు 6.5 శాతం నుంచి 1.6 శాతానికి పడిపోయింది.
- **విద్యుత్:** విద్యుత్ ఉత్పత్తి 8.5 శాతం నుంచి 8.2 శాతానికి తగ్గింది.
- **కన్జూమర్ డ్యూరబుల్స్:** కార్లు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల వంటి కన్జూమర్ డ్యూరబుల్స్ ఉత్పత్తిలో అసలు వృద్ధిలేకపోగా -5.5 శాతం క్షీణత నమోదయ్యింది.
- **కన్జూమర్ నాన్-డ్యూరబుల్స్:** కాస్మొటిక్స్, క్లీనింగ్ ప్రొడక్ట్స్, దుస్తులు వంటి ఫాస్ట్ మూవింగ్ కన్జూమర్ డ్యూరబుల్స్ విభాగంలో మాత్రం వృద్ధి రేటు 7.8 శాతంగా ఉంది.

జూన్ త్రైమాసికమూ మందగమనమే

ఆర్థిక సంవత్సరం తొలి మూడు నెలలు ఏప్రిల్, మే, జూన్ త్రైమాసిక కాలాన్ని చూసినా, పారిశ్రామిక వృద్ధి మందగమనంలోనే ఉంది. ఈ కాలంలో వృద్ధి రేటు కేవలం 3.6 శాతంగా నమోదయ్యింది. 2018 ఇదే కాలంలో ఈ వృద్ధి రేటు 5.1 శాతంగా ఉంది.

వాహన ఉత్పత్తికి కోతలు..

- తగ్గిన డిమాండ్‌కు అనుగుణంగా మార్పులు
- టాటా మోటార్స్, మహీంద్రా & మహీంద్రా నిర్ణయాలు

న్యూఢిల్లీ: మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ఆటోమొబైల్ కంపెనీలు తమ ఉత్పత్తిని సవరించుకుంటున్నాయి. ప్రస్తుత త్రైమాసికంలో 8 నుంచి 14 రోజుల వరకు ఉత్పత్తిని నిలిపివేస్తున్నట్టు మహీంద్రా అండ్ మహీంద్రా శుక్రవారం ప్రకటించింది. టాటా మోటార్స్ సైతం తగ్గుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తిని సవరించనున్నట్టు ధ్రువీకరించింది. 2019-20 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో (జూలై-సెప్టెంబర్) పలు ప్లాంట్లలో 8-14 రోజుల వరకు ఎటువంటి ఉత్పత్తి ఉండదంటూ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు ఎంఅండ్ఎం సమాచారం ఇచ్చింది. ''గతంలో పేర్కొన్నట్టుగానే.... వెలుపలి వాతావరణం ఇప్పటికీ సవాళ్లతో కూడుకుని ఉంది. డిమాండ్ తగ్గిపోతోంది. డిమాండ్‌కు అనుగుణంగా మా ఉత్పత్తిని మార్చుకోవడంతోపాటు, పనివేళల షిఫ్టులు, కాంట్రాక్టు సిబ్బందిని సర్దుబాటు చేసుకున్నాం''అని టాటా మోటార్స్ స్పష్టం చేసింది. గత కొన్ని నెలలుగా వాహనాల అమ్మకాలు పడిపోతూనే ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ కాలంలో ఎంఅండ్ఎం దేశీయ వాహన అమ్మకాలు 8 శాతం క్షీణించి, 1,61,604 యూనిట్లుగా ఉన్నాయి. ఎగుమతులతో కలిపి చూసినా కానీ అమ్మకాలు 8 శాతం తగ్గాయి. కస్టమర్ల నుంచి డిమాండ్ బలహీనంగా ఉండడంతో ఈ నెల అంతటా ఉత్పత్తిని నిలిపివేస్తున్నట్టు ఆటో విడిభాగాల తయారీ సంస్థ జామ్నా ఆటో గురువారమే ప్రకటించింది. వరుసగా ఆరో నెల జూలైలోనూ తాము ఉత్పత్తికి కోత విధించినట్టు మారుతీ సుజుకీ ఈ వారమే ప్రకటించింది. ఆటో విడిభాగాల దిగ్గజం బాష్ సైతం తాత్కాలికంగా తన రెండు ప్లాంట్లలో 13 రోజుల పాటు ఉత్పత్తిని నిలిపివేస్తున్నట్టు తెలిపింది.

జీఎస్‌టీని తగ్గించాలి: సియామ్

న్యూఢిల్లీ: వస్తు, సేవల పన్ను భారాన్ని తగ్గించి పరిశ్రమను ఆదుకోవాలని ఆటో ఇండస్ట్రీ ప్రభుత్వాన్ని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తోంది. ప్రస్తుతం అమల్లో ఉన్న 28 శాతం పన్ను రేటును 18 శాతానికి తగ్గించాలని ఆటోమొబైల్ తయారీ సంస్థల సమాఖ్య (సియామ్) కోరింది. అమల్లో ఉన్న రేటుకు 1-22 శాతం వరకు అదనపు సెస్ వర్తిస్తుండగా.. ఇప్పటికే పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఆటో పరిశ్రమను ఈ పన్నుల భారం మరింత కుంగదీస్తుందని వివరించింది. పన్ను తగ్గింపు డిమాండ్‌కు సమాఖ్యలోని అన్ని తయారీ సంస్థలతో పాటు ద్విచక్ర వాహనాల ప్రధాన తయారీ సంస్థ(ఓఈఎం)ల మద్దతు కూడకట్టుకుని ఏకగ్రీవ డిమాండ్ ఉన్నట్లు సియామ్ ప్రెసిడెంట్ రాజన్ వధేరా తెలియజేశారు. తాజాగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో జరిగిన భేటీలో ప్యాసింజర్, వాణిజ్య, ద్విచక్ర విభాగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు ఉన్నట్లు స్పష్టంచేశారు.

నిఫ్టీ 50

టాప్ 10 గెయినర్స్ (రూపాయిల్లో)

Symbol	LTP	(%)Change
IBULHSGFIN	510	14.77
EICHERMOT	17,600.00	4.69
TITAN	1,077.00	3.45
MARUTI	6,100.25	3.35
BAJAJFINSV	7,494.00	2.79
HDFCBANK	2,285.00	2.32
BAJFINANCE	3,406.85	2.16
VEDL	141.5	2.02
HINDUNILVR	1,838.00	1.94
KOTAKBANK	1,531.75	1.93

టాప్ 10 లూజర్స్ (రూపాయిల్లో)

Symbol	LTP	(%)Change
YESBANK	82.2	-7.85
CIPLA	485.1	-3.57
TECHM	663	-2.53
HINDALCO	177	-2.24
COALINDIA	207.3	-2.15
TATASTEEL	361.45	-1.62
ZEEL	326.45	-1.51
ITC	254.3	-1.34
TATAMOTORS	122.55	-1.21
NTPC	123.35	-1.04

మార్కెట్‌కు ప్యాకేజీ లాభాలు

- ఎఫ్‌పీఐలకు సూపర్ రిచ్ సర్‌చార్జీ ఊరట !
- ఆర్థిక వ్యవస్థను ఆదుకోవడానికి ప్యాకేజీ
- ఈ అంచనాలతో రెండో రోజూ లాభాలు
- 255 పాయింట్లు పెరిగిన 37,582కు సెన్సెక్స్
- 77 పాయింట్లు ఎగసి 11,110కు నిఫ్టీ

ఆర్థిక వ్యవస్థలో జోష్ నింపడానికి కేంద్రం చర్యలు తీసుకోనున్నదన్న అంచనాల కారణంగా శుక్రవారం స్టాక్‌మార్కెట్ లాభపడింది. ఎఫ్‌పీఐ లపై సూపర్ రిచ్ పన్నుకు సంబంధించి సర్‌చార్జీ విషయమై కూడా ఊరటనిచ్చే నిర్ణయం ఉండగ లదన్న సానుకూల అంచనాలతో సెన్సెక్స్, నిఫ్టీలు వరుసగా రెండో రోజూ లాభాల్లోనే ముగిశాయి. ఇంట్రాడేలో 480 పాయింట్ల వరకూ లాభపడిన సెన్సెక్స్ చివరకు 255 పాయింట్ల లాభంతో 37,582 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 77 పాయింట్ల లాభంతో 11,110 పాయింట్ల వద్దకు చేరింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 12 పైసలు పతనమై 70.81కు చేరినప్పటికీ, ముడి చమురు ధరలు 0.7 శాతం ఎగసినా, మన మార్కెట్ ముందుకే దూసుకుపోయింది. ఇక వారం పరంగా చూస్తే, సెన్సెక్స్ 464 పాయింట్లు, నిఫ్టీ 112 పాయింట్ల మేర పెరిగాయి. గత ఐదు వారాల్లో ఇదే తొలి లాభ వారం.

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	3,471
ఎన్ఎస్ఈ	35,170
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	8,68,188
ఎఫ్ఐఐ	204
డీఐఐ	607

రోజంతా లాభాలే.....

ఎఫ్‌పీఐలపై విధించిన సూపర్ రిచ్ సర్‌చార్జీ విషయమై పునరాలోచన చేస్తామని తనను కలిసిన విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హామీ ఇచ్చారు. మార్కెట్ ముగిసిన తర్వాత ఈ భేటీ జరిగింది. ఈ విషయమై సానుకూల నిర్ణయం ఉండగలదన్న అంచనాలతో కొనుగోళ్లు జోరుగా సాగాయి. అమ్మకాల్లేక కుదేలైన వాహన రంగాన్ని, ఇతర రంగాలను ఆదుకోవడానికి ప్రభుత్వం ప్యాకేజీని ప్రకటించే అవకాశాలున్నాయన్న వార్తలూ సానుకూల ప్రభావం చూపించాయి. లాభాల్లో ఆరంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కొనసాగింది. అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగిశాయి.

రెండు రోజుల్లో 2.86 లక్షల కోట్లు పెరిగిన సంపద

రెండు రోజుల లాభాల కారణంగా ఇన్వెస్టర్ల సంపద రూ.2.86 లక్షల కోట్లు పెరిగింది. ఇన్వెస్టర్ల సంపదగా పరిగణించే బీఎస్ఈలో లిస్టైన మొత్తం కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.2.86 లక్షల కోట్లు పెరిగి రూ.1,41,68,835 కోట్లకు పెరిగింది.

వచ్చే వారం మూడు రోజులే ట్రేడింగ్...

వచ్చే వారంలో 12 వ తేదీ బక్రీద్, 15 వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్టాక్ మార్కెట్‌కు సెలవులు. ట్రేడింగ్ 13, 14, 16వ తేదీల్లోనే జరుగుతుంది.

11 శాతం తగ్గిన ఆయిల్ ఇండియా లాభం

న్యూఢిల్లీ: ప్రభుత్వరంగ చమురు, గ్యాస్ అన్వేషణ, ఉత్పత్తి సంస్థ ఆయిల్ ఇండియా జూన్ త్రైమాసికంలో లాభం 11 శాతం తగ్గినట్టు శుక్రవారం ప్రకటించింది. చమురు ధరలు తగ్గడం, అదే సమయంలో తమ ఉత్పత్తి కూడా క్షీణించడం ఇందుకు కారణాలుగా తెలిపింది. నికర లాభం జూన్ త్రైమాసికానికి రూ.625 కోట్లుగా ఉంది. క్రితం ఏడాది ఇదే కాలంలో ఉన్న లాభం రూ.703 కోట్లతో పోలిస్తే 11 శాతం తక్కువ. ఆదాయం రూ.3,390 కోట్ల నుంచి రూ.3,373 కోట్లకు తగ్గింది. జూన్ క్వార్టర్‌లో ఈ సంస్థ ఉత్పత్తి చేసిన ప్రతీ బ్యారెల్ చమురుపై 66.33 డాలర్లను ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే కాలంలో 72 డాలర్ల మేర ధర ఉండడం గమనార్హం. చమురు ఉత్పత్తి 0.844 మిలియన్ టన్నుల నుంచి 0.813 మిలియన్ టన్నులకు తగ్గగా... సహజ వాయువు ఉత్పత్తి మాత్రం గతేడాది ఇదే కాలంలో ఉన్న 0.696 బిలియన్ క్యూబిక్ మీటర్ల నుంచి ఈ ఏడాది జూన్ త్రైమాసికంలో 0.712 బిలియన్ క్యూబిక్ మీటర్లకు పెరిగింది. సహజ వాయువు ఒక్కో బ్రిటిష్ థర్మల్ యూనిట్‌పై 3.69 డాలర్లను ఆర్జించింది.

నాట్కో ఫార్మా లాభం 21% డౌన్

న్యూఢిల్లీ: నాట్కో ఫార్మా కంపెనీ నికర లాభం(కన్సాలిడేటెడ్) ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక కాలంలో రూ.21 శాతం తగ్గింది. గత క్యూ1లో రూ.181 కోట్లుగా ఉన్న నికర లాభం ఈ క్యూ1లో రూ.143 కోట్లకు తగ్గిందని నాట్కో ఫార్మా తెలిపింది. మొత్తం ఆదాయం రూ.575 కోట్ల నుంచి రూ.513 కోట్లకు తగ్గిందిన పేర్కొంది. రూ. 2 ముఖ విలువ గల ఒక్కో షేర్‌కు రూ.1.25 మధ్యంతర డివిడెండ్‌ను ఇవ్వనున్నామని తెలిపింది.

గెయిల్ లాభం రూ.1,504 కోట్లు

న్యూఢిల్లీ: గెయిల్ ఇండియా ఈ ఆర్థిక సంవత్సరం జూన్ క్వార్టర్‌లో రూ.1,504 కోట్ల నికర లాభం సాధించింది. గత క్యూ1లో సాధించిన నికర లాభం, రూ. 1,443 కోట్లుతో పోల్చితే 4 శాతం వృద్ధి సాధించింది. షేర్ పరంగా చూస్తే, లాభం రూ.6.39 నుంచి రూ.6.66కు పెరిగిందని పేర్కొంది. పెట్రో కెమికల్స్ విభాగంలో నష్టాలు వచ్చినప్పటికీ, గ్యాస్ ట్రాన్స్‌మిషన్, మార్కెటింగ్ విభాగాలు లాభాలు సాధించాయి.

బ్రిటానియా ఆదాయం 2,768 కోట్లు

న్యూఢిల్లీ: బ్రిటానియా ఇండస్ట్రీస్ నికర లాభం తొలి త్రైమాసిక కాలంలో 4 శాతం తగ్గింది. గత క్యూ1లో రూ. 258 కోట్లుగా ఉన్న నికర లాభం ఈ క్యూ1లో రూ.249 కోట్లకు తగ్గిందని బ్రిటానియా ఇండస్ట్రీస్ తెలిపింది. ఆదాయం రూ.2,586 కోట్ల నుంచి 7 శాతం వృద్ధితో రూ.2,768 కోట్లకు పెరిగిందని బ్రిటానియా ఇండస్ట్రీస్ ఎమ్‌డీ వరుణ్ బెర్రీ తెలిపారు. ఆర్థిక ఫలితాల నేపథ్యంలో బీఎస్ఈలో బ్రిటానియా ఇండస్ట్రీస్ షేర్ 0.3 శాతం లాభంతో రూ.2,587 వద్ద ముగిసింది.

ఎమ్ఆర్ఎఫ్ లాభం 273 కోట్లు

న్యూఢిల్లీ: టైర్ల దిగ్గజం ఎమ్ఆర్ఎఫ్ కంపెనీ నికర లాభం తొలి త్రైమాసిక కాలంలో 2 శాతం పెరిగింది. గత క్యూ1లో రూ.268 కోట్లుగా ఉన్న నికర లాభం ఈ క్యూ1లో రూ.273 కోట్లకు తగ్గిందని ఎమ్ఆర్ఎఫ్ తెలిపింది. మొత్తం ఆదాయం రూ.3,955 కోట్ల నుంచి రూ.4,577 కోట్లకు పెరిగిందని పేర్కొంది. ఆర్థిక ఫలితాల నేపథ్యంలో బీఎస్ఈలో ఎమ్ఆర్ఎఫ్ షేర్ 4.2 శాతం లాభంతో రూ.57,050 వద్ద ముగిసింది.

ఎకానమీపై కార్వీ సదస్సు

హైదరాబాద్, సాక్షి బిజినెస్ బ్యూరో: తొలి బడ్జెట్ ప్రవేశపెట్టి నెలరోజులయిన సందర్భంగా ఎకానమీలో వచ్చిన మార్పులు, ఎదుర్కొంటున్న సమస్యలు.. తదితర అంశాలపై ఇన్వెస్టర్లలో అవగాహన కల్పించేందుకు కార్వీ సంస్థ ఒక ఆర్థిక సదస్సును ఏర్పాటు చేసింది. అంతర్జాతీయంగా మందగమన పవనాలు వీస్తున్నా, భారత్ మాత్రం మెరుగైన వృద్ధి నమోదు చేస్తూనే ఉందని కార్వీ స్టాక్‌బ్రోకింగ్ జనరల్ మేనేజర్ జయంత్ కుమార్ ఈ సందర్భంగా చెప్పారు.

సన్ టీవీ లాభం 7 శాతం డౌన్

న్యూఢిల్లీ: సన్ టీవీ నెట్‌వర్క్ కంపెనీ నికర లాభం ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 7 శాతం తగ్గింది. గత క్యూ1లో రూ.418 కోట్లుగా ఉన్న నికర లాభం ఈ క్యూ1లో రూ.387 కోట్లకు తగ్గిందని సన్ టీవీ నెట్‌వర్క్ తెలిపింది. కార్యకలాపాల ఆదాయం రూ.1,146 కోట్ల నుంచి రూ.1,131 కోట్లకు తగ్గిందని పేర్కొంది. ఈ ఫలితాల్లో ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్ రైజర్స్ హైదరాబాద్‌కు చెందిన 2019 సీజన్‌కు సంబంధించి పాక్షిక ఆదాయం రూ.244 కోట్లు కూడా కలసిఉన్నాయని వివరించింది. రూ. 5 ముఖ విలువ గల ఒక్కో ఈక్విటీ షేర్‌కు రూ.2.50 మధ్యంతర డివిడెండ్‌ను ఇవ్వనున్నామని తెలిపింది. ఆర్థిక ఫలితాల నేపథ్యంలో బీఎస్ఈలో సన్ టీవీ నెట్‌వర్క్ షేర్ 0.8 శాతం నష్టంతో రూ.448 వద్ద ముగిసింది.

హైదరాబాద్‌లో అయాన్ ఎక్స్‌చేంజ్ ఆర్‌అండ్‌డీ సెంటర్



రాజేష్ శర్మ

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: నీరు, పర్యావరణ నిర్వహణ సేవలందిస్తున్న అయాన్ ఎక్స్‌చేంజ్ హైదరాబాద్‌లో పరిశోధన, అభివృద్ధి కేంద్రాన్ని నెలకొల్పింది. 24,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో పటాన్‌చెరు వద్ద రూ.30 కోట్లతో దీనిని ఏర్పాటు చేశారు. కెమికల్స్, రెసిన్స్ తదితర వ్యాపారాలతోపాటు నూతన ఉత్పాదనల అభివృద్ధిలో ఈ సెంటర్ తోడ్పాటు అందిస్తుందని అయాన్ ఎక్స్‌చేంజ్ సీఎండీ రాజేష్ శర్మ శుక్రవారమిక్కడ మీడియాకు తెలిపారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైంటిఫిక్, ఇండస్ట్రియల్ రిసర్చ్ (డీఎస్ఐఆర్) నుంచి ఆర్‌అండ్‌డీ కేంద్రానికి ధ్రువీకరణ ఉంది.

ప్రాంతీయ భాషల్లో వెబ్‌సైట్లు, యాప్స్

ప్రయాణికులను ఆకర్షించేందుకు ఇండిగో వ్యూహం

కోల్‌కతా: చిన్న పట్టణాల్లోని ప్రయాణికులకు మరింత చేరువయ్యేందుకు ప్రాంతీయ భాషల్లో వెబ్‌సైట్స్, యాప్స్‌ను ప్రవేశపెట్టడంపై ప్రైవేట్ రంగ విమానయాన సంస్థ ఇండిగో కసరత్తు చేస్తోంది. హిందీ, బెంగాలీతో పాటు ఎనిమిది భారతీయ భాషల్లో వీటిని అందుబాటులోకి తేనున్నట్లు డిజిటల్ సక్సెస్ సదస్సు - 2019లో పాల్గొన్న సందర్భంగా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ (డిజిటల్) నితిన్ సేఠి చెప్పారు.'మాకు డిజిటల్ మాధ్యమం చాలా ముఖ్యం. మరింత మంది ప్రయాణికులకు చేరువయ్యేందుకు ప్రాంతీయ భాషలపై ప్రధానంగా దృష్టి పెడుతున్నాం. వచ్చే త్రైమాసికం నాటికి హిందీ వెబ్‌సైట్ ప్రారంభిస్తాం. ఆ తర్వాత యాప్ కూడా ప్రవేశపెట్టనున్నాం' అని ఆయన వివరించారు. తమ ప్రయాణికుల్లో ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల నుంచి ప్రయాణించే వారి వాటా 25-30 శాతం దాకా ఉంటుందని సేఠి తెలిపారు. వ్యాపార వృద్ధికి సంబంధించి మొట్టమొదటిసారిగా విమానంలో ప్రయాణించే వారు చాలా కీలకమని చెప్పారు. ప్రతి నెలా 65 లక్షల మంది పైగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నామని, 2019 జూన్ ఆఖరు నాటికి తమ మార్కెట్ వాటా 48.1 శాతంగా ఉందని సేఠి వివరించారు.

మరో 1,200 మంది నియామకం: సర్వీస్‌నౌ

హైదరాబాద్‌లో కొత్త డెవలప్‌మెంట్ సెంటర్

ప్రారంభోత్సవంలో కంపెనీ ప్రతినిధులతో జయేశ్ రంజన్ (మధ్యలో)

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఎంటర్‌ప్రైస్ సాఫ్ట్‌వేర్ కంపెనీ సర్వీస్‌నౌ హైదరాబాద్‌లో కొత్త డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. రెండు లక్షలకుపైగా చదరపు అడుగుల విస్తీర్ణంలో నెలకొల్పిన ఈ కేంద్రాన్ని తెలంగాణ పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్ శుక్రవారం ప్రారంభించారు. విస్తీర్ణం పరంగా సంస్థకు ఇది ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్‌అండ్‌డీ సెంటర్ కాగా, ఆసియాలో మొదటిది. ఏడాదిలో కొత్తగా 1,200 మందిని నియమించుకోనున్నట్టు కంపెనీ ఇంజనీరింగ్ వైస్ ప్రెసిడెంట్ రావు సూరపనేని ఈ సందర్భంగా వెల్లడించారు. హైదరాబాద్‌లో ఇప్పటికే 2,000 మంది పనిచేస్తున్నట్టు చెప్పారు. అంతర్జాతీయంగా ఈ సంఖ్య సుమారు 9,400 ఉంది.

బోర్డ్ మీటింగ్స్

ఎన్‌టీపీసీ, దివిస్ ల్యాబ్స్, హిందుస్తాన్ కాపర్, అతుల్ ఆటో, బాలకృష్ణ ఇండస్ట్రీస్, చంబల్ ఫెర్టి., ఫినోలెక్స్ , గాడ్‌ఫ్రే ఫిలిప్స్, టిటాఘర్ వ్యాగన్స్

ఇంటెల్‌పై విచారణకు సీసీఐ ఆదేశం

వారంటీ పాలసీలో అసమంజస నిబంధనలే కారణం

న్యూఢిల్లీ: భారత్‌లో విక్రయించే బాక్స్‌డ్ మైక్రో ప్రాసెసర్స్ (బీఎంపీ) వారంటీ పాలసీలో చిప్స్ తయారీ సంస్థ ఇంటెల్ అసమంజసమైన, వివక్షాపూరితమైన నిబంధనలు అమలు చేస్తోందన్న ఆరోపణలపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) దృష్టి సారించింది. దీనికి సంబంధించి ఇంటెల్, దాని భారత విభాగంపై విచారణకు ఆదేశించింది. సెల్ఫ్ అసెంబుల్డ్ కంప్యూటర్స్ తయారీలో సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్ (సీపీయూ)గా బీఎంపీలను ఉపయోగిస్తారు. వివరాల్లోకి వెడితే.. ఐటీ ఉత్పత్తులను దిగుమతి, విక్రయ కార్యకలాపాలు నిర్వహిస్తున్న మ్యాట్రిక్స్ ఇన్ఫో సిస్టమ్స్ అనే ఐటీ సంస్థ.. ఇంటెల్, దాని భారతీయ అనుబంధ సంస్థ ఇంటెల్ టెక్నాలజీ ఇండియాపై ఈ కేసు వేసింది. భారత్‌లో విక్రయాలకు సంబంధించి ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్‌కి ప్రత్యేక హక్కులు ఉండేలా ఇంటెల్ టెక్నాలజీ ఇండియా ఒప్పందాలు కుదుర్చుకుందని మ్యాట్రిక్స్ ఆరోపించింది. వారంటీ పొందాలంటే నిర్దిష్ట డిస్ట్రిబ్యూటర్స్ దగ్గరే కొనాలని, మిగతా వారి నుంచి కొంటే వారంటీలు వర్తించవని నిబంధనలను చేర్చడం వల్ల కొనుగోలుదారులకు చౌక ప్రత్యామ్నాయ అవకాశాలు లేకుండా పోతున్నాయని వివరించింది.

బులియన్ రూ.లలో

ముంబై

బంగారం (24 క్యారెట్లు)	38,060	▲ 150
బంగారం (22 క్యారెట్లు)	36,250	▲ 150
వెండి (కిలో)	47,500	▼ 100

చెన్నై

బంగారం (24 క్యారెట్లు)	37,470	▲ 110
బంగారం (22 క్యారెట్లు)	35,690	▲ 110
వెండి (కిలో)	47,500	▼ 100

హైదరాబాద్

బంగారం (24 క్యారెట్లు)	37,470	▲ 110
బంగారం (22 క్యారెట్లు)	35,690	▲ 110
వెండి (కిలో)	47,500	▼ 100

ప్రొద్దుటూరు

బంగారం (24 క్యారెట్లు)	37,500	▲ 200
బంగారం (22 క్యారెట్లు)	34,450	▼ 160
వెండి (కిలో)	43,500	▲ 100

విశాఖపట్నం

బంగారం (24 క్యారెట్లు)	38,250	▼ 150
బంగారం (22 క్యారెట్లు)	35,580	▼ 130
వెండి (కిలో)	43,700	0

ఏపీ బులియన్ అసోసియేషన్

బంగారం (24 క్యారెట్లు)	38,660	▲ 190
బంగారం (22 క్యారెట్లు)	35,690	▲ 110
వెండి (కిలో)	47,500	▼ 100

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	54.87 (రాత్రి 11.30కు)	$52.54 (గురువారం ముగింపు)
బ్రెంట్	58.89 (రాత్రి 11.30కు)	$57.38 (గురువారం ముగింపు)

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్/100కు రూ.లలో) 10-08-2019

విశాఖ	352-00
చిత్తూరు	368-00
వరంగల్	331-00
చెన్నై	375-00
ముంబై	381-00
విజయవాడ	339-00
నమక్కల్	370-00
గోదావరి	334-00
09-08-2019 ఫామ్ ధర...	
హైదరాబాద్	328-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	3.90
బెంగళూరు	360-00
కోల్‌కత్త	380-00
ఢిల్లీ	315-00

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రైడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PORT	376.6	373.95
ASIAN PAINT	1575.5	1565.9
AXIS BANK L	660.8	660.1
BAJAJ AUTO	2707.6	2703.75
BAJAJ FINSE	7504	7290.45
BAJAJ FINAN	3419.7	3334.7
BHARTI AIRTEL	371.15	372.15
BPCL	346.45	343.5
BRITANNIA I	2588.15	2577.6
CIPLA LTD	484.5	503.05
COAL INDIA	207.6	211.85
EICHER MOTO	17587.25	16811.65
GAIL (INDIA)	123.85	121.95
GRASIM INDU	746.5	737.45
HCL TECHNOL	1086.3	1088.25
HDFC LTD	2211.65	2182.3
HDFC BANK L	2282	2233.15
HERO MOTOCO	2622.25	2587.9
HINDALCO	176.2	181.05
HUL	1841.35	1803.1
INDIABULLS	505.25	444.35
ICICI BANK	420.15	414.4
INDUSIND BA	1413.4	1414.05
BHARTI INFR	252.05	250.25
INFOSYS LIM	789.85	788.75
INDIAN OIL	130.5	130.85
ITC LTD	254.2	257.75
JSW STEEL L	220.6	221.7
KOTAK MAHIN	1532.1	1502.75
LARSEN & T	1364.6	1360.65
MAHINDRA &M	545.55	539.55
MARUTI SUZU	6099.9	5902.25
NTPC LTD	123.9	124.65
ONGC	130.95	130.85
POWER GRID	202	202.7
RIL	1162.1	1152.35
SBI	291.35	294.35
SUN PHARMA	422	426.45
TATA MOTORS	122.05	124.05
TATA STEEL	362.35	367.4
TCS	2246.25	2258.1
TECH MAHIND	663.35	680.2
TITAN COMPA	1067	1041.1
ULTRATECH C	4281.35	4233.15
UPL LIMITED	533.45	532.85
VEDANTA LIM	141.5	138.7
WIPRO LTD	263.5	265.75
YES BANK LI	82.15	89.2
ZEE ENTERTA	328.1	331.45

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

ABB INDIA L	1396.7	1394.95
ACC LIMITED	1574.6	1549.35
AMBUJA CEME	212.95	206.3
ASHOK LEYLA	64.3	63.55
BAJAJ HOLDI	3453.7	3443.5
BANDHAN BAN	499.45	486.9
BANK OF BAR	99.85	100.05
BHEL	56.9	58.35
BIOCON LIMI	228.9	231.25
BOSCH LIMIT	14289.95	14407.3
CADILA HEAL	230.35	234.7
COLGATE PAL	1229.5	1209.8
CONTAINER C	485.6	482.35
DABUR INDIA	439.05	435.4
DLF LIMITED	175.65	171.8
AVENUE SUPE	1450.8	1429.75
GENERAL INS	193.2	198.2
GODREJ CONS	653.4	642.8
HAVELLS IND	656.95	656.3
HDFC AMC LI	2228.55	2163.3
HDFC LIFE I	526.75	522.9
HINDUSTAN P	247.1	250.4
HINDUSTAN Z	212.15	212.2
ICICI LOMBA	1153.9	1200.2
ICICI PRU L	395.5	392.45
VODAFONE ID	5.35	5.65
INTERGLOBE	1530.95	1518.15
L&T FINANCE	103.95	99.5
LUPIN LIMIT	758.7	760.95
MARICO LIMI	392.05	383
UNITED SPIR	605.1	597.55
MOTHERSON S	107.35	98.35
MRF LTD	57034.45	54699.55
NHPC LTD	22.05	22.55
THE NEW IND	119	119.25
NMDC LTD.	101.85	101.95
ORACLE FIN	3152.55	3198.7
PAGE INDUST	17682	18481.35
PIRAMAL ENT	1770.6	1727.5
PETRONET LN	238.6	239.45
P&G HYGIENE	10322.5	10295.5
PIDILITE IN	1351.75	1328.85
STEEL AUTHO	38.8	38.85
SBI LIFE IN	801.7	812.9
SHREE CEMEN	20270	20109.95
SIEMENS LTD	1166.55	1150.2
SHRIRAM TRA	1042.15	1002.55
UNITED BREW	1379.05	1365.7

A B C D

3M INDIA LI	21225.95	21099.8
5PAISA CAPI	129.4	135.25
63 MOONS TE	99.65	99.9
8K MILES SO	56.5	53.85
AARON INDUS	51.2	51
AARTI DRUGS	465.1	464.2
AARTI INDUS	1767.05	1759.95
AAVAS FINAN	1535.6	1520.35
ABBOTT INDI	9048.85	9001.35
ACCELYA SOL	768.7	759.7
ACTION CONS	69.15	68.15
ADANI ENTER	132.4	130.9
ADANI GAS L	157.65	160.8
ADANI POWER	60.55	60
ADANI TRANS	218.15	213.65
ADF FOODS L	248.95	247.55
ADHUNIK IND	81.45	82.3
ADITYA BIRL	89.3	88.05
ADITYA BIRL	206.3	206.75
ADOR WELDIN	298.55	291.65
ADVANCED EN	155.4	158.3
ADVANI HOT.	54.65	54.6
AEGIS LOGIS	198.7	192.6
AFFLE (INDI	843.05	873.65
AGARWAL IND	117.75	116.75
AGC NETWORK	83.55	81.2
AGRI-TECH (	50.85	50.05
AGRO TECH F	495	495.25
AHLADA ENGI	61	57.65
AHLUWALIA C	283.05	287.8
AIA ENGINEE	1680.05	1678.8
AJANTA PHAR	952.7	953.85
AJMERA REAL	133	129.5
AKSHARCHEM	235.05	235.55
AKZO NOBEL	1732.35	1753.05
ALBERT DAVI	367.9	393.85
ALEMBIC PHA	545.65	529.5
ALICON CAST	410.9	399.2
ALKEM LABOR	1762.5	1721.15
ALKYL AMINE	792.45	780.5
ALLCARGO LO	96.95	95.9
ALLSEC TECH	279.75	282.9
ALPHAGEO (I	198.85	195.8
AMBANI ORGA	58	69.9
AMBER ENTER	799.25	790.7
AMBIKA COTT	906.3	903.4
AMRUTAJAN H	293.65	287.6
ANJANI PORT	158.9	155.05
APAR INDUST	553.2	577.75
APCOTEX IND	209.3	208.25
APEX FROZEN	230.15	223.5
APL APOLLO	1325.2	1326.85
APOLLO HOSP	1358.8	1334.4
APOLLO MICR	89.15	89.25
APOLLO SIND	880.05	875
APOLLO TYRE	162.65	157.1
APTECH LIMI	134.3	129.35
ARMAN FIN S	369.6	368.05
ARVIND FASH	561.05	580.55
ARVIND LIMI	54.15	54.8
ARVIND SMAR	91.85	89.9
ASAHI INDIA	195.6	189.55
ASAHI SONGW	116.55	113.5
ASHIANA HOU	110.75	108.35
ASHOKA BUIL	119.8	124.45
ASIAN GRANI	229.2	219.8
ASIAN HOTEL	90.15	90.5
ASIAN HOTEL	181.35	182.5
ASIAN HOTEL	273.35	255.35
ASPINWALL &	137.05	136.5
ASTEC LIFES	363.05	360.5
ASTER DM HE	121.75	118
ASTRA MICRO	77.45	76.2
ASTRAL POLY	1223.55	1224.35
ASTRAZENECA	1873.4	1908.65
ASTRON PAPE	86.3	87.5
ATUL AUTO L	223.15	222.15
ATUL LTD	3625.75	3592.25
AU SMALL FI	689.75	669.05
AURIONPRO S	98.05	102.45
AUTOMOTIVE	822.95	769.05
AVADH SUG &	216.5	222.85
AVANTI FEED	308.45	304.8
AVG LOGISTI	72.85	70.5
AXISCADES E	60.05	61.75
BAJAJ CONSU	263.5	261.6
BAJAJ ELECT	380.35	366.05
BALAJI TELE	53.3	51.9
BALKRISHNA	772.2	741.55
BALMER LAWR	171.8	169.95
BALRAMPUR C	115.7	121.4
BANCO PRODU	98	93.5
BANK OF IND	68.05	68.85
BANNARI AM	130.55	129.35
BANNARI AMM	1309.7	1289.3
BANSWARA SY	60.9	57.8
BASF INDIA	1045.5	1006.6
BATA INDIA	1426.35	1427.5
BAYER CROPS	3238.5	3148.5
BEML LIMITE	816.1	808.6
BERGER PAIN	359.35	355.55
BETA DRUGS	81.15	80.05
BF INVESTME	242.25	236.95
BF UTILITIE	164.65	163.9
BHAGERIA IN	110.55	108.2
BHANSALI EN	60.4	58.45
BHARAT BIJL	907.05	886.55
BHARAT DYNA	295.25	292.95
BHARAT ELEC	97.65	97
BHARAT FORG	428.5	418.2
BHARAT GEAR	65.8	63.7
BHARAT RASA	4109.3	4083.3
BHARAT ROAD	80.5	77.7
BIRLA CABLE	76.3

జూడాల సమ్మె విరమణ

- మంత్రి ఈటల రాజేందర్‌తో చర్చలు సఫలం
- ఎన్ఎంసీపై కేంద్రానికి సవరణలు పంపుతానని మంత్రి హామీ
- నేటి నుంచి విధుల్లో చేరుతామని జూడాల స్పష్టీకరణ

శుక్రవారం సచివాలయంలో జూడాల నేతలతో చర్చిస్తున్న మంత్రి ఈటల రాజేందర్

సాక్షి, హైదరాబాద్: జూనియర్ డాక్టర్లు (జూడాలు) ఎట్టకేలకు సమ్మె విరమించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ ఇచ్చిన హామీ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. కేంద్రం తీసుకొచ్చిన జాతీయ మెడికల్ కమిషన్ చట్టంపై కొద్ది రోజులుగా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో జూడాలు, ఐఎంఏ ప్రతినిధులు వైద్య సేవలు నిలిపేసిన సంగతి తెలిసిందే. జూడాలు పెద్ద ఎత్తున ధర్నాలు, నిరసనలు నిర్వహించారు. ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. ఫలితంగా ఆరోగ్యశ్రీ రోగులు మొదలు అనేక మంది రోగులు వైద్యం అందక ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ శుక్రవారం సచివాలయంలో జూడాల నేతలతో చర్చలు జరిపారు. ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆరోగ్య మంత్రి హర్షవర్ధన్‌తో తాను జరిపిన చర్చల గురించి ఈటల జూడాలకు వివరించారు. దేశవ్యాప్తంగా డాక్టర్లు సమ్మె విరమించుకున్నారని చెప్పారు. తెలంగాణలోనే సమ్మె చేయడం వల్ల రోగులకు ఇబ్బంది తప్ప ఏ ప్రయోజనం లేదని స్పష్టంచేశారు. సమ్మె విరమించాలని, ఎన్ఎంసీపై ఉన్న అభ్యంతరాలను రాష్ట్ర ప్రభుత్వం తరపున మరోసారి కేంద్రం దృష్టికి తీసుకెళ్లి, సవరణలు చేసేలా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఎన్ఎంసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదించడంతో చట్టమైంది. పార్లమెంట్ సమావేశాలు కూడా ముగియడంతో సమ్మె కొనసాగించడం వల్ల లాభం లేదని భావించిన జూడాలు వెనక్కు తగ్గారు. తాము చేస్తున్న సమ్మెను విరమిస్తున్నట్లు జూడా అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ విజయేందర్ ప్రకటించారు. శనివారం నుంచి విధులకు హాజరవుతామన్నారు. సెలవు రోజులైనా ఓపీ సేవలు చేస్తామన్నారు. అయితే ఎన్ఎంసీలో డాక్టర్లకు, పేదలకు నష్ట చేసే విధంగా ఉన్న క్లాజులను తొలగించే వరకూ కేంద్రానికి వివిధ రూపాల్లో నిరసన తెలుపుతామన్నారు. త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు.

YVRAO-HYD
NEET
Long Term Batch Started
20 Students Batch - Ac
Super tips in PHY & CHEM
9100060601, 602

మంత్రి ఆవేదన..

వైద్య రంగంలో వస్తున్న పరిణామాలపై మంత్రి ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. జూడాలతో చర్చల సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఒకప్పుడు ఎంబీబీఎస్ డాక్టర్ అన్ని రకాల రోగాలకు వైద్యం చేసేవారని, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. ఎన్నో స్పెషల్ కోర్సులు చేయాల్సి వస్తోందన్నారు. దీంతో వైద్య విద్యార్థులపై ఎంతో భారం పడుతోందని పేర్కొన్నారు. అంత కష్టపడి పీజీలు చేసి బయటకు వస్తే కనీసం లక్ష రూపాయలు కూడా జీతం రావట్లేదని పేర్కొన్నారు. ఎంబీబీఎస్ పూర్తయిన విద్యార్థులు నెలకు 20 వేలకు పని చేస్తున్న దుస్థితి ఉందన్నారు. చర్చల్లో జూడా నేత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

- మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మాణ నిమిత్తం భూసేకరణ విషయంలో తొగుట గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి బాధితులను గుర్తించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.

(ఊహాచిత్రం)

తదుపరి లక్ష్యం సూర్యుడే!

- నాసాతో కలసి పరిశోధనల నిర్వహణకు ఇస్రో సన్నాహాలు
- శ్రీహరికోట నుంచి 'ఆదిత్య-ఎల్1'ను పంపేందుకు ప్రణాళికలు

సూళ్లూరుపేట: భారత, అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థలు(ఇస్రో, నాసా) సంయుక్తంగా సూర్యుడిపై పరిశోధనలకు ఆదిత్య-ఎల్1 ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. గతేడాదే దీనిపై చర్చలు జరిపిన విషయం తెలిసిందే. అమెరికా ఇటీవలే సూర్యుడిపై పరిశోధనలకు సోలార్ ప్రోబ్ అనే ప్రయోగాన్ని చేపట్టింది. దీని తర్వాత ఇస్రో-నాసా కలసి మరో ప్రయోగాన్ని చేపట్టేందుకు చర్చలు జరుపుతున్నా యి. శ్రీహరికోట రాకెట్ కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ -ఎక్స్ఎల్ రాకెట్ ద్వారా ఆదిత్య-ఎల్1 ఉపగ్రహాన్ని పంపేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీనికి భారత ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో హ్యూమన్ స్పేస్ ప్రోగ్రాం ముందుగానే ప్రయోగించే అవకాశముంటుందని గతంలోనే ఇస్రో శాస్త్రవేత్తలు చెప్పారు. ఈ ఉపగ్రహంలో యాస్‌పెక్స్, సూట్, వెల్సి, హెలియోస్, పాపా, సోలెక్స్ అనే ఆరు ఉపకరణాలు (పేలోడ్స్) అమర్చి పంపేందుకు ప్రణాళికలు రూపొం దిస్తున్నారు. ఉపగ్రహాన్ని భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లాగ్రేంజియన్ బిందువు-1 (ఎల్-1)లోకి చేరవేస్తారు. దీంతో సూర్యుడిని నిత్యం పరిశీలించొచ్చని అంచనా వేస్తున్నారు.

కరోనాలో వేడి పెరుగుదలపై పరిశోధనలు

సూర్యుడి వెలుపలి వలయాన్ని కరోనా అంటారు. సూర్యగోళానికి వేల కిలోమీటర్ల దూరం వరకు ఇది విస్తరించి ఉంది. అక్కడ దాదాపు పది లక్షల డిగ్రీల కెల్విన్ ఉష్ణోగ్రత ఉంటుంది. సూర్యుడి అంతర్భాగంలో ఆరు వేల డిగ్రీల కెల్విన్ ఉష్ణోగ్రత ఉంటుంది. కరోనాలో వేడి పెరిగిపోతుండడానికి కారణం అంతుచిక్కడం లేదు. ఈ అంశంపై ఆదిత్య-ఎల్1తో పరిశోధనలు చేస్తారు. సౌరగోళంలో సౌరగాలులు, జ్వాలలు, రేణువుల తీరుతెన్నులపై కూడా పరిశోధనలు చేయడానికి ఇస్రో-నాసాలు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయి. సౌర తుఫాన్ సమయంలో వెలువడే రేణువుల వల్ల భూమిపై సమాచార వ్యవస్థకు అవరోధాలు ఏర్పడుతున్నాయని కూడా అంచనా వేశారు. దీంతో పాటు కాంతిమండలం (ఫోటోస్ఫియర్), వర్ణ మండలం (క్రోమోస్ఫియర్)లపై అధ్యయనం చేసి సమాచారాన్ని సేకరిస్తారు. బెంగళూరులోని ఉపగ్రహాల తయారీకేంద్రంలో ఈ ఉపగ్రహాన్ని తయారుచేసేందుకు ఏర్పాట్లు చేసినట్టుగా తెలుస్తోంది. అన్నీ సమకూరితే 2020 ఆఖరులోపు ఈ ప్రయోగాన్ని నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నామని మీడియా సమావేశాల్లో పలుమార్లు ఇస్రో శాస్త్రవేత్తలు వెల్లడించారు. అయితే ఇప్పటికే ఇస్రో శాస్త్రవేత్తలు చంద్రుడిపై పరిశోధనలకు చంద్రయాన్-1, అంగారకుడిపై పరిశోధనలకు మంగళ్‌యాన్-1లను అత్యంత తక్కువ వ్యయంతో మొదటి ప్రయత్నంలోనే ప్రయోగించి విజయం సాధించారు. తాజాగా చంద్రయాన్-2 మిషన్‌ను కూడా అత్యంత తక్కువ వ్యయంతో గత నెల 22న ప్రయోగించి మొదటిదశను విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం చంద్రయాన్-2 మిషన్ చంద్రుడి వైపునకు ప్రయాణిస్తున్న విషయం తెలిసిందే. మూడు గ్రహాంతర ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించిన ఇస్రో.. నాలుగో గ్రహాంతర ప్రయోగమైన ఆదిత్య-ఎల్1ను కూడా నిర్వహించేందుకు సిద్ధమవుతోంది.

16న ఫార్మర్స్ కోటా ఫైనల్ కౌన్సెలింగ్

సాక్షి, హైదరాబాద్: బీటెక్ (అగ్రికల్చర్ ఇంజనీరింగ్), బీటెక్ (ఫుడ్ టెక్నాలజీ) కోర్సులలో మొదటి కౌన్సెలింగ్ తర్వాత మిగిలిన సీట్ల భర్తీకి ఎంపీసీ స్ట్రీం ఫార్మర్స్ కోటా ఫైనల్ కౌన్సెలింగ్ ఈ నెల 16న ఉదయం 10 గంటలకు ఎగ్జామినేషన్ సెంటర్‌లో నిర్వహిస్తామని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఎస్.సుధీర్‌కుమార్ తెలిపారు. ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపు చదివి తెలంగాణ ఎంసెట్-2019 (ఇంజనీరింగ్ స్ట్రీమ్)లో మెరిట్ సాధించి యూనివర్సిటీలో ఫార్మర్స్ కోటాకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ ఈ కౌన్సెలింగ్‌కు హాజరు కావచ్చని తెలిపారు. అభ్యర్థులు సీటు పొందిన వెంటనే రూ. 36,450 ఫీజు చెల్లించాలని, లేనిచో అడ్మిషన్ రద్దవుతుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్ www. pjtsau. edu. in సంప్రదించాలని సూచించారు.

విజేతకాంపిటీషన్స్ vijetacompetitions.net
ఎ.పి. గ్రామ/వార్డు సచివాలయం సెక్రటరీస్
జనరల్ స్టడీస్ & మెంటల్ ఎబిలిటీ
టాప్ 29 మోడల్ పేపర్స్ రూ. 149, 169
ANM/MPHA Rs. 389
Digital Assistant Rs.499, Village Surveyor, VRO Rs. 299
Sanitation Rs.399, Engineering Assistant Rs. 319
Ward Welfare & Development Rs. 319
Education & Data Rs. 329 Part-B MP Rs.99
Part-A Top 31 MP Rs.99

14 మంది ఖైదీల విడుదలకు ఉత్తర్వులు

హైదరాబాద్: మహాత్మాగాంధీ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా దండి మార్చ్ వార్షికోత్సవం పురస్కరించుకుని కేంద్ర హోం శాఖ ఆదేశాల మేరకు పలువురు ఖైదీల విడుదలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ జైళ్ల శాఖ డీజీ సందీప్ శాండిల్య తెలిపారు. ఈ ఉత్వర్వుల ప్రకారం స్పెషల్ రిమిషన్ కింద రాష్ట్ర వ్యాప్తంగా 66 శాతం శిక్షణ పూర్తి చేసుకుని విడుదలకు అర్హులైన 14 మంది ఖైదీలు విడుదల కానున్నారు. హైదరాబాద్ చంచల్‌గూడ జైలు నుంచి పి.కృష్ణ, అవినాశ్, మహ్మద్ ఆరీఫ్, జవహర్‌బాబు, చర్లపల్లి జైలు నుంచి సంపంగి వడ్డె శేఖర్, పి.వీరేశం, వరంగల్ సెంట్రల్ జైలు నుంచి దదావత్ రాజు, మేక నరేశ్, యాట రమేశ్, కునారపు రాజ్యమల్లు, కరీంనగర్ జిల్లా జైలు నుంచి తిరుపతి, నిజామాబాద్ జిల్లా జైలు నుంచి ప్రవీణ్, మహబూబ్‌నగర్ జిల్లా జైలు నుంచి కావేటి సురేశ్, గోవిందులు శనివారం ఉదయం విడుదల కానున్నారు. కాగా విడుదలైన ఖైదీలు సొంత పూచీకత్తు రూ.50 వేల బాండ్ సమర్పించడంతో పాటు అసలు శిక్షా కాలం పూర్తి అయ్యే వరకు 6 నెలలకోసారి స్థానిక పోలీసు స్టేషన్ లో హాజరుకావాలని, విడుదలైన అనంతరం ఎలాంటి నేరానికి పాల్పడినా.. విడుదలను ప్రభుత్వం రద్దు చేస్తుందని షరతులు విధించారు.

బీజేపీని ఇరుకునపెట్టే వ్యూహం ఉండాలి

ఏఐసీసీ సమావేశంలో టీపీసీసీ ప్రతినిధుల సూచనలు

సాక్షి, న్యూఢిల్లీ: కేంద్రంలో అధికార బీజేపీని ఎదుర్కొనేందుకు ముందస్తుగా వ్యూహరచనతో ఉండాలని, అధికార పార్టీ ఇరుక్కునేలా రూపొందించాలని ఏఐసీసీ సమావేశంలో టీపీసీసీ ప్రతినిధులు సూచించారు. ఆర్టికల్ 370 రద్దుపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలు సేకరించేందుకు వార్‌రూమ్‌లో జరిగిన సమావేశానికి తెలంగాణ నుంచి పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు రేవంత్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, మల్లు భట్టి విక్రమార్క, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ, నేతలు గులాంనబీ ఆజాద్, చిదంబరం తదితర ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆర్టికల్ 370 రద్దు అంశంలో పార్లమెంటులో పార్టీ వ్యవహరించిన తీరుపై ఆజాద్, చిదంబరం ఇచ్చిన వివరణకు ప్రతినిధుల్లో కొందరు సంతృప్తి చెందనట్లు సమాచారం. కాగా, సమావేశంలో ఉత్తమ్, పొన్నం, రేవంత్‌లు మాట్లాడారు. ఆర్టికల్ 370పై నెహ్రూ పాత్రను బీజేపీ తప్పుబట్టిన తీరును తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని ఉత్తమ్ పేర్కొన్నట్లు సమాచారం. కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించకుండా.. అప్పుడు ఆర్టికల్ 370 పెట్టాల్సి వచ్చిన పరిస్థితిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిసింది. పార్లమెంటు సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు లేదా ప్రజా సమస్యలను ఎజెండాగా పెట్టి ఆ పార్టీని ఇరుకున పెట్టాలని రేవంత్ సూచించినట్లు సమాచారం.

Published and Printed by K. Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., and Printed at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., Editor: V. Murali, Phone No. 08682 248277, 248311, Fax No. 08682 247911. RNI Regn No. TELTEL/2008/23792